పూర్ణిమ

(ఏడంకముల నాటకము)

గ్రంథకర్త,

కీర్తిశేషులైన పానుగంటి లక్ష్మీనరసింహారావుగారు

ప్రకాశకులు:

కురుకూరి సుబ్బారావు అండ్ సన్,

ప్రొప్రయిటర్సు: సరస్వతీ బుక్ డిపో, బెజవాడ.

రెండవ కూర్పు 500

తెనాలి లక్ష్మీ పవర్ ముద్రాక్షరశాలాన్ముద్రితము

1943

ఈ నాటకమునందు వచ్చు పాత్రలు

పురుషులు

విజయరావు	—	భట్టిరాజ్యపురాజు
దేవరాజు	—	ఇతని కొమారుడు కథానాయకుడు
సోమనాథదేవుడు	—	వరాహపుర రాజు
శ్రీకంఠదాసుడు, కుమారసింగు	—	సేనానాయకులు
చంద్రశేఖరుడు	—	పురోహితుడు.
భైరవుడు, భీముడు, శత్రుంజయుడు, కేశవుడు	—	4 గురు దొంగలు
వీరసేనుడు, భవానీదాసుడు	—	వరాహపురపు భటులు
భ్రమరసింగు, సుబ్బారెడ్డి	—	దేవరాజు భటులు

స్త్రీలు

శారద	—	విజయరావు భార్య
సర్వమంగళ	—	సోమనాధుని కుమార్తె, దేవరాజుభార్య
కాత్యాయని	—	పురోహితుని భార్య
పద్మిని	—	సర్వమంగళ దాసి.



శ్రీ రా మా.

పూర్ణిమ.

నాంది.

మ. పగలన్ హాసములన్ మహాహవముల । న్నాపాత్రులన్నిండు నీ
జగతిన్ దోఁచెను మున్మరీచికలఁ దృ । ష్ణాలోల్వృనంచేగి, పె
న్దగరాపంబునఁజిక్కి డీలుపడు న । జ్ఞశ్రేణి రక్షించుతన్
భగవద్రాఘవవారివాహము సుధీ । ప్రావృట్ప్రయోధారలన్.

(నాంద్యంతమున)

సూత్రధారుఁడు—నటీ-ఇట నటప్రసక్తియే లేయున్నది! పారిపార్శ్వకా!

పారి—(ప్రవేశించి) బావగారు నటిని మాని నన్నుఁ బిలిచినా రెందుచేతనో!

సూత్ర—బావా!

గీ. వీర్యవంతులు పురుషులు । వినిన నాడలు
జల్లుమనునట్టి బీభత్స । చండకృత్య
ములను, శోకావహపు గృత్య । ములనునిండు
నాటకంబిది, నటిఁబిల్వ । నాకుఁ దగదు.

పారి—అట్టినాటకము రచించినవా రెవ్వరు?

సూత్ర—బహుసరసనాటకరచనాపటిష్ఠులగు పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారు.

పారి—గీ. తెలిచినదిమొక లూస్మెసెను । వలకుఁ గడుపు
చెక్కలుగ నవ్వ పుట్టించు । చిత్రనాట
కములు చేసిన యతఁడు నుః । ఖభయజనక
నాటకం బెట్లు రచియించె । నాఁడో చెపుమ!

సూత్ర—ఆయనగ్రంథకలాపములోఁ బ్రధానరసము హాస్యరసమన్నమాట నిజమే కాని, ఇతరరసములు లేవా? శ్రీమద్రామాయణ నాటకములలో శాంతకరుణారసములు లేవా? ప్రచండచాణక్యములో భయానకరౌద్రములులేవా? రాధాకృష్ణ నాటకమున భక్తిరసము వెల్లివిరియుటలేదా?

పారి—ఉన్నవి. ఇప్పుడాయన కేబదినాల్గుకాదా ?

సూత్ర—ఏబదినాల్గునకు నీనాటకమునకు సంబంధమేమి ?

పారి—గీ. కాంచుటకు రెండు । కన్నులే కలిగినట్టి
పూర్వవయసునఁ గాన్పించు । పోలికఁ బ్రకృతి
కానిపింపదు నాలుగు । కనులతోడ,
వర్తనము సేయు నుత్తర । వయసునందు.

సూత్ర— జగత్తు దుఃఖభూయిష్ఠమని యుత్తరవయసులో స్పష్టమగునని నీయభిప్రాయము ? కావచ్చును. కాని, కవులకును జ్ఞానులకు నది తత్పూర్వమే గోరించును. ప్రకృతి యథార్థరూపమే అది.

పారి—కనుక నీనాటకము కష్టశిష్ట ప్రపంచనాటకముయొక్క ప్రతిబింబమా?

సూత్ర—ఆ ! అట్లే—కాని,

ఆ. పాత్రపాళి దివ్య । పాత్రంబుగల దొండు,
పాత్రచరితలందుఁ । బరమపావ,
నంబు నద్భుతంబు । నాకీసుశీల ప్ర
కాండమైన చరిత । గలను బావ!

పారి—దర్శనిశాంధకారములోని తారాదీప్తివలె నదియేది?

సూత్ర—శారదా సహగమనము.

పారి—అయ్యయ్యో ! కృతయుగపుమాటలు వినఁబడుచున్నవే ! ఆత్మహ నుమమార శరీరల యాత్మహత్య- అతిఘోరమును, దుర్భర దుఃఖోపాదకమును గా చూచువారికి సుఖప్రదమెట్లగును ?

సూత్ర—మహానుభావులు సుగుణసంపద వారికష్టముల మూలముననే వ బయలుపడును. చూడు ?

గీ. నలిగి పత్రములు, సువాస । నలను జిమ్ముఁ
బగిలి యుత్తరుపాత్రంబు । వలపు గుప్పు
శుక్తి విచ్చి మౌక్తికమును । జూపునట్లె
మృతిఁ బతివ్రతామహిమను । సతివెలార్చు.

పారి—సరేకాని, పేరుచెప్పకుండగనే పెద్దనాటక మాడుచున్నావే !

సూత్ర—నాటకనామమా ? పూర్ణిమ.

పారి—శోకవిషయసంకుల మైన నాటకమున కాహ్లాదసూచకమనే నామమిచ్చిన

సూత్ర—నాటకనామకరణములు చెప్పెదను విను.

సీ. కవిరచించినరూప । కములలో నియ్యది
యెంచిచూచినఁ బదు । నేనవయది
పదునేనుమాసముల్ । బ్రదికిరి పెండ్లిపి
మ్మటఁ బతియును సర్వ । మంగళయును,
పెండ్లికిరండని । పిల్చి వియ్యంకుని
బారిగొన్నదిన మది । పూర్ణిమాసి,
నారీశిరోమణి । శారద సమాగమ
నంబును బున్నము । నాఁడు జరిగెఁ,
గీ. పూర్ణిమన శత్రురక్తత । ర్పణమునయ్యె
దేశికుండు కాత్యాయని । దేవరాజు
సర్వమంగళ తత్పిత । సర్వసైన్య
మును గతించిన దినమును । బూర్ణిమాసి.

సారి—ఆహా ! ఏమిచిత్రమనుకరణములు !

(తెరలో)

ఆహా ! ఏమి చిత్రమరణములు! భవానీదాసుఁడా ! నీ ద్వారమునొద్ద నందరును జేరినారా ?

సూత్ర—అదిగో! మనవారందఱు నాటకప్రదర్శనోన్ముఖులై నట్టున్నారు. ఇఁక ము పోదము రా.

(ఇద్దఱు నిష్క్రమింతురు)

కూచి నరసింహము.

శ్రీ

పూర్ణిమ.

ప్రథమాంకము.

ప్రదేశము—వరాహపురము.

ప్రవేశము—ఇద్దఱు భటులు—వీరసేనుఁడు, భవానీదాసుఁడు వేఱొక ద్వారమునఁ గత్తులతోఁ గాపుగాయుచుందురు.

వీర—భవానీదాసుఁడా! ఏమి చిత్ర మరణములు! నీ ద్వారమునొద్ద సందడులను గడతేరా?

భవా—నేను దప్ప నీద్వారము నొద్దనో ?

వీర—(లోనికిఁ జూచుట నభినయించి) ఓ—గొడవలతో నఱకుచున్నారు. కుంతములతోఁ బొడుచుచున్నారు. నోళ్లలోఁ దుపాకులు పేల్చి చంపుచున్నారు. చంపఁబడిన వారందఱ చచ్చినట్లున్నారు. ఇదివఱకున్న కలకలము కొంత శాంతించినట్లు కనఁబడుచున్నది. కాని యెవ్వఁడో యొకఁడు కళేబరములక్రింద నిదివఱకు దాగియున్నవాఁడు కాఁబోలు నిప్పుడు పైకిలేచినాఁడు !
ఏద్వారమున వచ్చునో భద్రముగ నుండుము.

భవా—ఏద్వారముననున్నది? పృష్ఠ్యద్వారముననే వచ్చును. రాని.

(నేపథ్యమున)

గీ. విజయరాయఁడు మనరాజు । వీరకాఁడు
సంఘమరణంపుఁ బెండిలి । సంబరమున
నస్త్రపువసంతములఁ జల్లు । లాడుకొనుచు
మిడుకుచున్నాఁడు చంపుఁడీ । మొదలకుండ.

వీర—భవానీదాసా ! మనరాజుగారి భటుఁడెవఁడో హెచ్చరించుచున్నాఁడు. ఇతఁడే యీ శ్రాద్ధపుఁ బెండ్లికొడుకు తండ్రి. పెండ్లికొడుకును జంపుటకంటె వియ్యంకునిఁ జంపుటలో నెక్కువ ఘనత యున్నది సుమా.

భవా—ఎందుచేత ?

వీర—తిరుగ నిట్టి నిర్భాగ్యపుఁ బెండ్లికొడుకులఁ గనకుండఁ జేసినవాఁడు లోకోపకారి కాఁడా!

(నేపథ్యమున)

నాయనా ! దేవరాజా ! ఎచ్చటనున్నావు ?

భవా—(విచారముతో) తండ్రీ ! ఇక్కడ. ఇక్కడ.

వీర—ఓరి నీగొంతుకోయ్యా. దానియేడుపు నిట్టె తెచ్చుచుంటివి. నీవు రాజుగారి నటకసమాజములో బూడిదఁబూసికొనఁదగిన వాఁడవురా!

(నేపథ్యమున) ఎక్కడ? ఎక్కడ? ఇదిగో వచ్చుచున్నాను.

(విజయరావు రక్తవస్త్రధరుఁడై ప్రవేశించును.)

భవా—చంపు. చంపు. (విజయరావు మీదఁబడి నఱుకఁ బోవును.)

విజయ—(భవానిదాసుని చేతిలోని కత్తిని తీసికొని) చంపుమని నాకు హెచ్చరింపనేల? అభ్యంతరమేమి! ఇదిగో—(కత్తివిసరును)

భవా—హా! చచ్చితిని. (నేలవ్రాలును)

వీర—(తనద్వారము నువదలివచ్చి) భట్టిపుల రాజవధమునకు వీరసేనుఁడు ద్రష్టుఁడు. కాచికో (విజయరావును నఱుకఁబోవును.)

(దేవరాజు వీరసేను ద్వారమునఁ బ్రవేశించును.)

దేవ—భట్టిపుల రాజవధమా? అందులకు నీవు ద్రష్టుఁడవా? తిరుగు పశువా! తిరుగు. (అని నఱుకును.)

వీర—హా! చచ్చితిని. (నేలవ్రాలును.)

విజ—నాయనా! దేవరాజా! నీవేనా? బ్రతికియుంటివా? తండ్రీ! నా ప్రాణములు పోకముం దొక్కసారి నన్ను నిగిఁ గౌఁగిలించుకొనుము.

దేవ—(కౌఁగిలించుకొని) తండ్రీ! మనయందలి చిరకాలక్రోధముచే నీవరాహపురరా జెట్లుచేసెనో! తనకూఁతును నాకిచ్చి పెండ్లిచేసెదనని మనల నందఱ నిటకుఁ బిలిపించి, హా! ఎంతపనిచేసినాఁడు! మూఢులమై చిక్కి చచ్చితిమికదా! మనతో వచ్చిన యెనిమిది వందలజనము మృతినొందినట్లున్నది. మనమిద్దఱ మిప్పటికి జీవించియున్నాము.

విజ—నాయనా! నేనుగూడ మృతినొందినట్లే యెంచుము.

దేవ—(తొందరతో) తండ్రీ! ఎందువలన?

విజ—గుండెలలోఁ బల్లెపుఁబోటు తగిలినది. ఇఁక నొకటి రెండు గడియల కంటె నెక్కువకాలము జీవింపను. కాని, నాయనా! నీమాటయేమి?

దేవ—నేనుగూడ నీసన్నిధానమునఁ బ్రాణములు విడుతును.

విజ—నాయనా! అందువలనఁ బ్రయోజనమేమి?

దేవ—పితృవిశ్లేషదుఃఖము లేకుండుట గొప్ప ప్రయోజనము కాదా!

విజ—నాయనా! మనమిచ్చట విశేషించి మాటలాడుట కవకాశము లేదు. నే నింక బ్రతుకను. నీవు మరణసాహసికుఁడవై యుండఁ దగదు.

గీ. తనయుమృతిఁ జూడకుండఁగఁ । దరలిపోవు
తండ్రికింటెను భాగ్యవం । తుఁడు లేఁడు
నాకు నీవొక్కఁడవె వంశ । నాశనంబు
నాకొఱకు నీవు చేసికో । న్యాయమగునె?

దేవ—అట్లయిన నన్నేమి చేయుమంటివి?

విజ—ఇదియే సమయము. శీఘ్రమున నెటకైనఁ బాఱిపోయి ప్రాణములు గాచికొనుము.

దేవ—ఉత్తమ క్షత్రియోచితమైన వృత్తిని మీరవలంబించి, సామాన్య బ్రాహ్మణోచితమైన పనిని నన్నుఁ జేయుమందురా?

విజ—ఆవశ్యకమైనప్పుడు చేయనే చేయవలెను. దానివలనఁ దప్పులేదు.

గీ. గాలి దిగఁగూలనున్నట్టి । యాలయమును
వెలుపునను వీడిపోవఁగా । తరతకాదు
దానిలోపలనే నిల్చి । దగ్ధమగుట
పరమనిశ్చలధైర్యవి । స్ఫురణకాదు.

గీ. కాళ్లు బొండలోపలదూర్చి । గంతులిడుట
జుట్టొకనిచేతిలోఁ బెట్టి । మొట్టిపడుట
శూరచిహ్నముగా దెట్టి । దారినైన
వెలిఁబడుటయే మహాధైర్య । కలన తండ్రి!

గీ. వాలు తరవారి విరిగెను । బడితెమైనఁ
గరమునను లేదు, వైరివ । ర్గమును నీవు
కొంతికి చంపంగఁదలఁచితో । బతికిచంపఁ
దలచితివో మంత్రములఁ జంపఁ । దలఁచినావొ!

గీ. మేఘములు గాఢగర్జతో । మీఁదఁబడఁగ
సూర్యుఁడంతటివాఁడు మ । సుంగువడఁడె
యుదనుదప్పిన సాగరుఁ । డంతవాఁడు
కొక్కరనకుండ వెనుకకుఁ । జొక్కబోఁడె!

గీ. వ్యర్థబాధనుఁ దలయొగ్గి । పడెడివాఁడు
కాతరుఁడె, కాని పోటుమ । గండు గాఁడు
చచ్చుటయె ధైర్యనిశ్చయ । సంజ్ఞమైన
గోతఁగూలిన పడతియే । గొప్పగాదె!

గీ. సమయవిజ్ఞతయే ధైర్య । సారమునకు
సారమైయుండు, నింతని । శ్చయముసుమ్ము
చాయకత్తిని మెదటిపై । సానబట్టు
వాఁడు వీరాధివీరుఁడై । ప్రబలువాఁడు.

దేవ—తండ్రీ! మీరు సెలవిచ్చిన యంశములన్నియు బోధములైనవి.

విజ—బోధమైనప్పు డిఁక మాటలాడక పొమ్ము. హా!

గీ. పూలపాటులు బల్లెంపుఁ । బోటులయ్యె!
గాఢపరిరంభములు కత్తి । కసికులయ్యెఁ
బరిణయపుశాలయయ్యెను । మరణశయ్య
మంగళపుటారతులు కాటి । మంటలగును.

నాయనా! మన కిప్పుడు దినములు బాగుగనున్నవికావు. మంచిదినములు వచ్చు దనుకఁ, బ్రచ్ఛన్నుఁడవై వేఁచియుండవలయును. అట్లుండుట పిఱికితనముకాదు. అట్లు సేయుట సర్వజీవ సామాన్యము.

గీ. ఆకురాలున మోడైన । యవనిజంబు
సమయమును వేఁచి యుండదే । వచ్చినట్టు
లదనుకై పొంచి మడఁగియు । నడఁగియుండి
పెద్దపులి గంతువేయదే । యెద్దుపైకి?

గీ. కాలిక్రిందను బడియుండు । గడ్డిమొదలు,
ధగధగని మింట వెలిఁగెడు । తారవఱకుఁ
బద్మభవసృష్టివాస్తవ్య । వస్తువితతి
మంచిసమయముకై నిరీ । క్షించుఁగాదె.

నాయనా! మొగ మట్లు చిట్లింపకు. పొమ్ము. వేగఁ బొమ్ము. తండ్రి! చెప్పిన మాట విను.

గీ. తండ్రిమాటలు సుతునకుఁ । దప్పకుండ
వినఁదగినవంచుఁ బండితు । లనుచునుండఁ
దండ్రి యవసాన వాక్యాళి । తనయునకు న
వశ్యకర్తవ్యమని చెప్ప । వలెనె వత్స!

విజ—నీయందలి యనురాగమి చేతనే నిన్నుఁ బొమ్మని చెప్పుచుండుటలేదు. నీవు బ్రతికియున్న యెడల, నీదుర్మార్గునిపై—నీచండాలునిపై — నీ పరాహంపుర రాజాధము నిపై — బగఁదీర్చుకొనఁ గలుగుదువనియెంచి, నిన్నుఁ బొమ్మంటిని. తెలిసినదా?

గీ. గయను, నీవిచ్చుతర్పణ । కమలధార
నాకు ముట్టదంచును నీవు । నమ్మవలయు
నితనిహృద్రక్తతర్పణ । మిచ్చినపుడె
సుతుఁడ వీవని నాయాత్మ । కుతుకమందు.

దేవ—ఈకటికవానిపైఁ బగఁదీర్చుకొనుటకే నేను బ్రతికియుండుట కొప్పుకొంటిని. ఆపగఁ దీర్చుకొనికాని, నాప్రాణముల విడువను. వీరాగ్రేసరులగు.. తండ్రిగారి పాదములతోడు భవాని పాదపద్మములతోడు.

(నేపథ్యమున) భవానీదాసుఁడా!

విజ—ఆఁ! ఎందులకు ?

(నేపథ్యమున) విజయరావు కడతేరినాఁడా ?

విజ—కడతేఱుటకు సిద్ధముగా నున్నాఁడు.

(నేపథ్యమున మఱియొక కంఠరవముతో)

సీ. పచ్చని పట్టుదోవతి । కచ్చబిగియింపు
పైకోఁత మగటాల । పటకవాఁడు
ఉసిరికపండ్లంత । పసిమి మేల్బూసల
తవణింపు కం । ఠాణివాఁడు
మామిడాకునఁ జుట్టి । మణిబంధమునఁగట్టు
తహిమింద పసపుతో । తంబువాఁడు
తాండ్రపెత్తంత పె । ద్దదియైనబలుపచ్చ
సిర్ఫేషుక్రింద బా । సికమువాఁడు

గీ. పీన్గుపెంటలసిబ్బంది । పెండ్లికొడుకు
దేవరాజేఁడి ? ఏఁడి ? యూ । దేవరాజు
వెదకుఁడీ కంచుదివిటీల । వెలుఁగుతోడ
తోడనే బలిపెట్టుఁడీ । దుర్గగుడికి.

విజ—అతఁడు వరాహపు సేనాధిపతిపతె నున్నాఁడు. నీవిచ్చట నుండఁదగదు. నీ పెండ్లికొడుకు దుస్తుల నాకిమ్ము. మగణ్దేవతా పరీరంభ సంరంభముననుండునాకా వేసము తగియుండును. ఇమ్ము.

(దేవరాజుదుస్తుల తాను తొడిగికొనెను.)

నీవు భవానీదాసుని వస్త్రములు తొడుగుకొని కత్తి చేతఁబట్టుకొని వెలుపలికిఁబొమ్ము. నిన్నట్టివేసమున నీపూర్ణచంద్రకాంతుఁడైన నెవ్వరడ్డు పెట్టరు.

దేవ—(భవానీదాసుని వస్త్రములఁ దొడిగికొని) తండ్రీ! నేనింకఁ బోవలసినదేనా?

విజ—నాయనా ! (నమస్కరించును.)

గీ. దర్భశయ్యనుఁ బెండ్లిము । స్తాబు నాకు
ప్రభుసుతుండవు భటుని డ । వాలి నీకుఁ

కూర్చిన విధాతచర్యకై । కుందనేల ?
ఈ ప్రపంచంపు ధోరణి । యింతె తఱచు.

గీ. వీరవరుకంఠమునఁదర । వారికోఁత
భీరుగళమున సితపుష్ప । విజయమాల
శేముషీమంతుపెట్టెలోఁ । జెదలపుట్ట
వాలుతలవాని నొసలను బ । త్రాఁకట్ట.

గీ. పరమదాతకు నుభయ । పార్శ్వముల దిట్టు
లెపుడయిన నిచ్చిన నినుతుల్ । కృపణునకును
భక్తునింటను శ్రాద్ధాల । బహుళతయును
నాస్తికునియింట నిత్య । కల్యానకలన.

గీ. సత్యశీలాఢ్యునకుఁ జెఱ । సాలప్రోపు
అనృతవాదికిఁ దూఁపటు । య్యాలకైపు
మెత్తనగువానికంటికిఁ । జిత్తవాన
మతికసాయిమీసాలకు । మల్లెనూనె.

గీ. ప్రేమను విషంబు విషములోఁ । ప్రేమభరము
కలిమిలో లేమి లేమిలోఁ । గలిమి బలిమి
ఉన్నదియొ లేదు లేనిదే । యున్నదిట్లు
లోడితెపునఁ దోస్సులెన్నియో, । నుడువఁదరమె.

దీనికేమి నాయనా! ఒక్కమాట.

గీ. తండ్రియున్నప్పుడే కన్న । తల్లి తండ్రి
కంటె గౌరవపూజ్యతా । కలితయనఁగఁ
దండ్రిమరణించు తరువాతఁ । దల్లినెంత
భక్తిఁబూజింపవలయునో । పలుకనేల ?

నాయనా! ఇఁక నీవు పొమ్ము.

దేవ—తండ్రీ! నన్నొకసారిఁ గౌఁగిలించుకొనరా?

విజ—ఇఁక వెఱ్ఱిపడకుము. ముద్దులువలదు. కౌఁగిలింతలువలదు. నమస్కృతులు వలదు.

విజ—గీ. అరిని గ్రుద్దిన గ్రుద్దు నా । కగును ముద్దు
కత్తిలో శత్రుకోఁత నా । కౌఁగిలింత

యహితు నెత్తిపై త్రొక్కు నా । కగును త్రొక్కు
కొడుక! మా యాత్మ కివె ప్రీతిఁ । గూర్చునయ్య.

(నేపథ్యమున) ఆదిగో తుడువుల రాయుఁడు పెండ్లికొడుకు. పాడు. పాడు.

విజ—నాయనా! నన్నుఁ జూచి నీవనుకొనుచున్నాఁడు. నీవింకఁ బో.

(దేవరాజును త్రోసివేయును. దేవరాజు నిష్క్రమించును.)

పాడుపాడుమన్నవాఁడేకాని పొమ్మనువాఁడెవ్వఁడగపడఁడేమి ? ఓ రాజాధమాధమా ! ఎంతపని చేసితివిరా ! నీ కూఁతుకై తెచ్చిన యుక్కిమగఁడు నీవను నీ రాజ్యమునకును నిజమైన మగఁడైయుండును. కాచికో.

సీ. మగతనంబున, రణమున । మాకొ్కనంగ
నంగదార్ఢ్యము చాలక, । యాఁడుబిడ్డ
మిసమిసగు క్రొత్తప్రాయంపు । మెఱుఁగుటంగ
కముల పొంగునుజూపి యా । కర్షణంబు
చేసితివి, తార్పుకాఁడ ! ఛీ! ఛీ! దురాత్మ !
బుగ్గమీసలపోడిమి । బుగ్గిచేసి
నగరుమగువల మానంబు । దగులఁబెట్టి
రాచపాడిసానుల గాగ । రానుగప్పి
బ్రతికియుంటివి, చెవఁటి! నీ । బ్రదుకుమండ
కత్తిధారఁ దురాన్నైన । గదుపలేక
కాంతపేరున మముఁ జంప । గల్గినావు
మాకుఁ బ్రాణము మతి నీకు । మాన మంత
తొలఁగిపోయెను బ్రదుకేల? । తులువ! పంద
సాలెపురుగైన నీకన్న । మేలుకాదె
అపజయముగొప్ప, మాయాజ । యంబుకంటె
జయముకంటెను న్యాయమా । చావె ఘనము
ఇంతలోఁ దీఱెనని యెంతు । వేమొ చక్ర
వృద్ధిలోఁ బగదీఱెను । వేళవచ్చుఁ
గాలికిం ద్రిదన యాగ్నేయ । గోళ మిట్టె
పగులనున్నది కాచికో । పాపి! నీచ !

హా! ఎట్లు ప్రేలుచున్నాను. పగదీర్చుకొనుటఁగూర్చి ఎట్టిరజ్జులు పలుకుచున్నాను! సగము చచ్చిననాకది యెట్లు సిద్ధించును!

గీ. కృష్ణుని యనుగ్రహము పుంస్త్వ । హీనువలపు
మొఱకుసోమరిచదువు కా । తరునియాజ్ఞ
జరఠునాశయు కంపవ । త్కుని గతియు
శక్తిహీనుని పగయు ని । ష్ఫలములగును.

అయిననేమి? నాపుత్రునిలో నేను జీవించియుందును గాన నేనుఁ బగఁదీర్చుకొనినట్లే కావచ్చును.

గీ. అస్మదీయనాటకఁ దుది । యంకమైన
దవనిపతినైన భరతవా । క్యంబు లేదు.
నాదునారసపుత్రుని । నాటకమున
కిదియె మొదటిదానంకమై । యొసఁగుఁగాదె.

సేనాధిపతినైనఁ జంపి ప్రాణముల విడుతును నాకింక విచారమేల? నాకొడుకే బ్రాహ్మణులయింటనైనఁ దలదాచుకొని బ్రతుకఁగలఁడు. (నిష్క్రమించును.)

ఇది ప్రథమాంకము.

శ్రీ

పూర్ణిమ.

ద్వితీయాంకము.

ప్రదేశము—వరాహపురమునఁ బురోహితుని యిల్లు.
ప్రవేశము—చంద్రశేఖరుఁడు, కాత్యాయని.

కాత్యా—ఆకార్యకరణ మెందుచేత?

చంద్ర—ఎందుచేతనో చెప్పలేదా? అతఁ డెవఁడో తెలిసినదా?

కాత్యా—తరువాతఁ దెలియకేమి?

చంద్ర—ఎవరని తెలిసినది? స్పష్టముగాఁ జెప్పు.

కాత్యా—విజయరాజుకొడుకు—దేవరాజు—రాత్రి జరిగిన గొంతుకోఁత పెండ్లిలోని పెండ్లికొడుకు.

చంద్ర—అందుచే మనశత్రువు. ఇన్నియుఁ దెలిసియుండి యాతని మనయింటిలో నింక నేల యుంచితివి? వాని నిటుపిలువుము.

కాత్యా—నాథా! నన్ను క్షమింపుఁడు. ఇన్నియుఁ దెలియుటచేతనే యాతని నింక నుంచితిని. వాని నిప్పుడు పిలువ వలదు. మన మాలోచించుకొందము.

చంద్ర—ఆఁ! ఆఁ! తెలియుటచేతనే యింక నుంచితివా!

౨ కాత్యా—ఔను నాథా! మనకొక్క కొడుకైన లేఁడుగదా.

చంద్ర—నే నడుగునదేమి? నీవు చెప్పునదేమి?

కాత్యా—నాథా! మొఱడులమై, మొండులమై, గతిమాలినబ్రదుకు కీశూన్యగృహమున బ్రదుకుచుంటిమిగదా, ఏమి వినియోగము! రాజపౌరోహిత్యమున మీకు గౌరవమున్ననేమి, రసవాదశాస్త్రసిద్ధిని ధనమున్ననేమి, యీగౌరవము నీధనమును లేని సామాన్యులకున్న సౌఖ్యములో, సంతుష్టిలో మనకు సహస్రాంశమైన నున్నదా?

చంద్ర—లేదు. లేకపోవుట యీనాఁటిది కాదు. అతని నింక నింటనుంచియేల పుట్టిముంచితివని నేననఁగ, పుట్టనికొడుకునుగూర్చి నీవు చెప్పనేల?

కాత్యా—అమ్మా యని యాతఁడు నాకాళులపైఁ బడినాఁడు. అమ్మా యనిన పిలుపు నాచెవినిఁ బడఁగనే నాయెడ లుప్పొంగిపోయినవి. నాయనా! ఏమికావలయునని యడిగితిని. దాహము—దాహము. అని యాతఁడనినాఁడు. ఇచ్చిన తీర్థమును ద్రావి ఆపన్నుని రక్షింపుమని యాతఁడు ప్రార్థించినాఁడు. నీప్రాణమునకు నాప్రాణమునడ్డు జేసెదనని మంగళసూత్రముతో బాసచేసితిని.

చంద్ర—తా నెవఁడో మొదట నీతోఁ జెప్పకుండ మోసముచే బాసచేయించుకొనినాఁడా!

కాత్యా—అతఁడు చెప్పుట కవకాశమేది? పరుగెత్తుకొనుచు, రోజుకొనుచు వచ్చినాఁడు. నేనడుగుటకు మాత్ర మవకాశమేది? అమ్మా! రక్షింపుమనఁగ నాగుండె కరఁగి పోయినది. ఒడలు నీరు విడచినవి.

చంద్ర—నడిరాత్రికదా, గదిలోనున్న నీకాళ్ళపై నాతఁ డెట్లుపడినాఁడు?

కాత్యా—నాకప్పటికింక నిద్రపట్టనేలేదు. కడుపునొప్పచే బాధపడుచుండుటచే గదా కోటలోనికి రాలేకపోయితిని. ఏదో పెద్ద గోలవినఁబడినది. కొంపలు కాలుచున్నవేమో యని యులికిపడి లేచి వీధితలుపు తెఱచితిని. వెలుతురు లేదు. కాని పెద్ద యాక్రందనము వినబడుచుండెను. అది కోటవైపున నుండి వచ్చుచుండెను. నిశ్చేష్టురాలనై కొంతసేపు నిలువఁబడితిని. ఇంతలో నెవ్వరో పరుగెత్తుకొని వచ్చుచున్నట్టు లలికిడి యయ్యెను. మీరు కోటనుండి యంత తొందరతో నేల వచ్చుచున్నారో యని గుమ్మము ముందునకు వచ్చి నిలువఁడితిని. అంతట దివ్యమంగళవిగ్రహముతో నొక బాలుఁడు అమ్మా! యని—

చంద్ర—అయ్యయ్యో! ఎంతతప్పుపనిఁ జేసితివి?

కాత్యా—అతిథిపోషణము తప్పని సెలవిచ్చుట న్యాయమా?

చంద్ర—అతిథి! అతఁడు మన కతిథియా! ఆతిథియా?

కాత్యా—తపస్సంపన్నులగు మీకు శత్రువు లెవ్వరున్నారు? అతఁడు మనకేమి యపకార మొనర్చినాఁడు?

చంద్ర—మనకపకారమొనర్చినవాఁడే కాని, మనకు శత్రుఁడు కాఁడా?

సీ. ధర్మసుతుసొత్తు మాయజూ । దమున శకుని,
గెల్చెనేకాని నాకొంపఁ । గూల్చినాఁడె?
రామచంద్రుని తమ్ముని । రావణుండు,
కొట్టెనేకాని సీతమ్మఁ । గొట్టినాఁడె?
గుజినిమామూదుసాహేబు । ఘూర్జరాజ్య
దేశసోమనాథేశ్వర । దేవలింగ
భంగమొనరించెఁగాని నా । పాకలో వి
భూతిపండును భేదింపఁ । బూనినాఁడె?
మనమహారాజవరులకు । మతమునకును
బాధయొనరించు మనుజుఁడే । వైరిమనకు,
మేలొనర్చెడు నాతఁడే । మిత్రవరుఁడు
ప్రాక్తనాచారమిదియె యి । ప్పటిది యదియె
ధరణిపతి సేవకులకు స్వా । తంత్ర్యమిల్ల
వారి బాహ్యాంతరింద్రియ । వారమెల్ల

ధరణిపతిగోనసంచిలో । దాఁగియుండు
తత్త్వగతి వర్ణకాలభే । దములు లేక
ప్రభునియానతి నైనచో । భటులనోటఁ
గుక్కలును గంగడోలును । గోమ్ములుండు,
రాసభపుటొంట్రదపెట్టు క । ర్ణాటగీతి
దుష్టగంధపుఁజెంచు క । స్తూరిమృగము
శశశిశువు చండశార్దూల । శాబకంబు
శుంఠలకు శుంఠసరిక్కా । సుగుణశాలి
ప్రభుఁడు సర్వథా మనముండి । ప్రతిఫలించు
నతనిమిత్రులె మనమిత్రు । లరులె యరులు.

కాత్యా—నాథా ! ఇంతయేనా ? మన మవస్థలమేనా ?

చంద్ర—ఇంకను సందేహమా.! ఇది మహావీర్యవంతమైన రాజపుత్రాస్థానమను కొంటివా, మఱియొకటి యనుకొంటివా? ఈమహారాజుల క్రౌర్యమెంత ! కోపమెంత ! వారు ప్రజల యవిధేయతను సహింతురా ? కాసంత వ్యతిరేకపుమాటనైన సహింతురా !

గీ. భూపవరునింటఁబుట్టిన । మూషికంబు,
బ్రాహ్మణులు పెంచుపిల్లిని । బట్టిచంపు
ననఁగ సేవక బ్రాహ్మణు । లైనమనము
రాజుతో వైరమునుబూని । బ్రతుకఁగలమె ?
రాజసేవను గలకష్ట । రాజమెంతో
ఎఱుఁగ కిట్టులు చేసితి । వింతదనుక
నేల ! ఖానుకోడికి నత్తి । జాలుమిగులఁ
బలుచననిపల్క మనజుట్టు । పిలుకమొగురు
ఇంతలోనుండు భటకోటి । యంతబ్రతుకు
మంత్రిమొదలు నిషాగొట్టు । మాలవఱకు
పృథ్వీపతికంటుకొలుకుల । నెఱ్ఱగిఁతె
భటులకంఠంబులను దర । వారికోఁత.

ఇట్టి స్థితిలో మనము మహాశత్రువైన దేవరాజును—కత్తివ్రేటున కందనున్న దేవరాజును—నీయింటిలో దాఁచినావు. ఇంతకంటె సాహసిక కృత్యమున్నదా? ఈసంగతిఁ గర్ణాకర్ణికగ విని రాజు మనయింటికి యుద్ధభటుల నంపఁడా? మన కొంపను నేలమట్ట

మును చేయింపఁడా? మనలను ముక్కులక్రిందఁగోసి మనరక్తముతో గోటిశక్తిశేషాభిషేకము చేయింపడా?

కాత్యా—మహారాజునకుఁ బురోహితునిఁ జంపు పాపమొక్కటే లోపముగా నున్నది.

చంద్ర—కాత్యాయనా! రాజులకుఁ బాపమేమి?

కాత్యా—ఔను. అన్ని పాపములు నెత్తిని వైచుకొనుటకుఁ బురోహితుఁ డున్నాఁడుకాదా! రాజునకుఁ బాపములేదు. పురోహితునకు గతిలేదు. మీకుఁ బురోహితులని పెద్దపేరో తక్కువపేరో యున్నది కదా! మీరు రాజుగారి కేహితమునైన ముందుగాఁ జెప్పి యాతఁడు చేయఁదలఁచిన పాపమునుండి యాతనిఁ దొలఁగింపఁ గలిగితిరా?

చంద్ర—పూర్వరాజుల వైఖరులు, పూర్వపురోహితుల వైఖరు లిప్పుడెక్కడివి? పురోహితుని నెత్తిపైఁబెట్టుకొనుట కిదేమి శ్రీరామయుగమా, యుధిష్ఠిర పరిపాలనమా! ఇప్పటి రాజుల పద్ధతులు వేఱు. రక్తపిపాసుల సేవకుల కిదికాలము. అందుచే మామొగ మును జూచువా రెవరు? ఇప్పుడు నేను ప్రబంధము వ్రాయఁగలనా? పదముఁ బాడఁ గలనా?

గీ. గురునికంటెను గవికంటె । గురుతరంపు
ఘనతఁగల పురోహితుని దుర్గతిని వినుము
కోడిగ్రుడ్డుల గుల్లలు । వాడి ముక్కు-
మూలకాకులు, తెలసీస । బ్రాలుజల్ల
బిళ్ళకచ్చను ఖాన్ కుక్క । పీఁకుచుండ
లూధియానా చడావుల । జోడు చేతఁ
బట్టుకొనియుండు లంపటా । వానిపృష్ఠ
మాశ్రయించుచు గడగడ । లాడుచుండి.

కాత్యా—నాథా! ఇకఁ జెప్పకుము. ఇదియా మీరు రాజుగారి యొద్దనున్న గౌరవము! చాలు చాలు!

చంద్ర—తద్దినాల పెండ్లిండ్ల దగ్గియ్యశాస్త్రుల కింతకంటె గౌరవ మెటనుండి వచ్చును?

కాత్యా—ఆఁ, ఆఁ, మహారాజుతద్దినాల పెండ్లయే జరిగించినాఁడు. తెండు కటిక వాఁడు_ఇట్లుచేయుట మహాధైర్యవిజృంభణ మనుకొనినాఁడు కాఁబోలు. మహాబుద్ధివిభవ మనుకొనినాఁడు కాఁబోలు. ఇంతద్రోహము తన్నుఁ దియగఁబడి కొట్టినవేళ యైనదా! పందిళ్ళు వేయించి తోరణములు కట్టించి పసపులు గొట్టించి ముగ్గులుంపించి యలంకరించిన పెండ్లియింటికి పీనుఁగుపెంటలవల్ల కాఁడు చేసినాఁడు. పిరిపాపము బ్రద్దలుగాను కూఁతుపేరిట నింత గొంతుకోతల గోలజేసినాఁడు. ఆమూఁతున కిది యశుభప్రదమేమో

యనియైన నాలోచించినాడా! పెండ్లివారి రక్తమున దడిసిన కళ్యాణగృహము కడిగిన శుద్ధియగునుగాని యింతవలనఁ దనవంశమునకుఁ గలిగిన మచ్చ ప్రళయమువఱకు నిల్చి యుండదా! ఇంతే దిక్కుమాలిన మోసమెందులకు? యుద్ధమునకుఁ బిలువరాదా? న్యాయముగా హోరాహోరినిఁ బోరి కదనసీమను వారి మస్తకలు గోసినయెడల ప్రస్తుత రాజులశిరములూఁగునే! పూర్వరాజుల యాత్మ లుప్పొంగునే; చేతగాని పెద్దమ్మ. చెనఁటి.

చంద్ర—తప్పు. తప్పు. పోషించు ప్రభువును దూషింపఁ గూడదు. ఇంతకు నాతఁడు మనకేయపకృతినిఁ గావింపలేదు. తన శత్రువులను దాను జంపుకొన్నయెడల నీకుఁ గోపమెందులకు? శత్రువులను జంపుటయే రాజులకుఁ బ్రధానముగాని యెట్లు జంపిన సరే!

గీ. ధర్మయుద్ధంబులందైన । మర్మకలన
యున్నదచ్చటచ్చటఁబూర్వ । యుగములందు
మబ్బులందు రావణి నిద్ర । మబ్బులందు
ద్రోణి, పాండవాగ్రజుబొంకు । రాముకొంకు.

గీ. మర్మమునకుఁ గల్లు । మహితరక్షణశక్తి
వర్మమునకు నెట్లు । పరిఢవిల్లుఁ
జిత్తమునకుఁ గల్లు । మొత్తనౌ వాడిమి
చాయకత్తి కెట్లు । సంభవించు?
బాణపరిపాటికందఁదు । పాకిగుండు.
పాటుకందును ధీధాటి । ప్రబలతరము
ధామ్మను ఫిరంగిగుండ్ల మం । టలను లేదు
మొదటిచలువనే యున్నది । కదనజయము.

గీ. కల్లయతులలాతాములఁ గత్తిదాఁచి
కపటవైద్యుల సీసాల । గరళముంచి
దొంగగుబ్బల ప్రక్క । పిస్తోలుగూర్చి
కొలఁకులందు విషపూచి పు । వ్వులను జేర్చి
వంటశాలలో నాసు । పత్రులందు
మఖములందు దేవాలయ । మండపములఁ
గాటియుంపఁ గన్నెలికపు । గదులయందు
రణజయముఁ గాంతు రిప్పటి । రాజసుతులు

బాహుబలపరీక్షావృత్తి । ఖండనంబు
బాల్లి వేసంపుదాంగదో । బుద్ధి కాదు
గోఁతులము దొంగయాబుల । గొడవగాక.
ప్రాకృతికశాస్త్రవైదుష్షి । పటిమ కాదు
నాగరకత హెచ్చె । నరులధర్మము చచ్చె !
మాయమాయె దేవ । మహిమలాయె
ఆత్మగురుతతగ్గ । నపరచింతలు మ్రగ్గ
ఆశనిండె చిత్త । మాత్రిమండె
అట్టిదిట్టిదియమ్యో నీ । యవసరమున
నింతకంటె నాగరికత । హెచ్చునెడల
నెవరియుంటనువారుండి । యేదోయొక్క
గాలి నుష్వా! జగసుంతఁ । గాల్తురేమొ !

మాయయనునది యిప్పుడు జగతి సామాన్యముగా నుండుటచేత నీవు మన రాజును నిందించుటతప్పు. జగదాస్తిక్యమునకు మాయయే కారణము కాదా! శత్రువుల చర్మము లాలిపింపుమందునా! లేక శత్రువులొనర్చు చేష్టలకు శాంతివహింపుమందునా!

గీ. వలపునకుఁ గట్టుపడుసాని । పడుచుఁబోలె
పారమార్థికుఁడగు న్యాయ । వాదిసరణి
అరులయెడ శాంతభావంబు । నెఱపు రాజు
చేలిచమురు భాగవతపుఁ । జిందులాఁడు.

కావున, రాజేంద్రుల కట్టులైనను శత్రుమారణ మవశ్య కర్తవ్యము.

కాత్యా — కావచ్చును. కాని యతిథిరక్షణము బ్రాహ్మణుల కంతకంటె నవశ్య కర్తవ్యము కాదా!

చంద్ర — ఏమి ! అబ్బ ! ఎంత చిక్కుఁ దెచ్చి పెట్టితివి. నీ కీస్వాతంత్ర్యమేల ?

కాత్యా — అతిథిపూజాస్వాతంత్ర్యము నా కీనాఁటిదా ! నాకొక్కతెకే యట్టి స్వతంత్రతయున్నదా! గృహిణులందఱట్లాచరించుచుండుట లేదా ?

చంద్ర — గృహిణులందఱు నీవలె నే శత్రురాజపుత్రుల కాతిథ్యమిచ్చుచున్నారా? అతిథి పాత్రుఁడగునో కాదో చూచుకొననక్కఱలేదా?

కాత్యా — అతిథి కాకలియే యర్హత. అతఁడు శత్రురాజపుత్రుఁడని నాకు ముందుగా నెట్లు తెలియును?

చంద్ర — పోనీ! తెలిసిన తరువాతనైనఁ బశ్చాత్తాపము నొంది యాతనిఁ బొమ్మని చెప్పలేకపోయితివా!

కాత్యా—నాథా! పశ్చాత్తాపపడుటకు నేనేమి పాప మొనర్చితిని?

చంద్ర—పాపముకాదా! మనము రాజసేవకులమై యుండియు నిట్లు చేయ వచ్చునా?

కాత్యా—రాజసేవ నీకుఁగాని నాకేమి? నేను మీసేవకురాలను. మీయాజ్ఞాను సార మాచరింతును. ఇప్పుడు పొమ్మని చెప్పనా?

చంద్ర—పొమ్మని చెప్పనాయని నన్నడుగ నేల? నీ కేల తెలియదు?

కాత్యా—నాథా! నాకుఁ దలిసినయెడల నే నేల యాతనిఁ జేర్చియుందును? పొమ్మని సెలవిచ్చినయెడల నట్లు చెప్పెదను.

చంద్ర—పొమ్మని చెప్పు.

కాత్యా—మీసెలవైనదని చెప్పనా?

చంద్ర—అదిగో! నాసెలవనుట యెందులకు? అతనిఁ జేర్చుటకు నేను సెల విచ్చితినా! ఇప్పుడు పొమ్మనుటకుమాత్రము నాసెలవేల కావలెను? నీవు స్వతంత్రించి తెచ్చితివి. స్వతంత్రించియే పొమ్మనుము.

కాత్యా—పుణ్య మొనర్చుటకుఁ బురుషునియాజ్ఞ యక్కఱలేదుకాని; పాప మొనర్చునప్పుడే భర్తసెలవు.

చంద్ర—పాపమైన నగుఁగాక. అతని వెడలగొట్టవలసినదే. అతని నింటఁ బెట్టుకొనుట యొకటి, చూరికి నిప్పు పెట్టుకొనుట యొకటియునా? ఆత్మవినాశక మైన యీయత్నము మనకేల? ఈసంగతిఁ దెలిసినయెడల రాజు మనల నుప్పుపాతఱ వేయింపఁడా!

కాత్యా—మనకు లేనిపోని సందేహమేకాని, మనయింట నెవ్వరున్నారో రాజున కెట్లు తెలియును?

చంద్ర—అట్లెప్పుడును దలఁప వలదు.

గీ. గాలిచొరనట్టి చోటులు । గలవుకాని
అతని చెవినిఁ జేరని రహ । స్యములు గలవె!
అత్తకోడండ్ర దెప్పులు । నాలుమగల
గుసగుసలు నాఁడుబిడ్డల । కొసకొసలును
బాలిపంపుల భ్రాతల । పట్టుదలలు
తోడికోడండ్ర । వెడవెడ కోడిగములు
మొదలుగా నన్నిసంసార । ములను గల్గు
ఛిద్రతతియెట్టి యాతని । చెవినిఁ జేరు
పరయుతు క్షేత్రమేదియో । యెఱుఁగకున్న
నేభటుని సాని యేదియో । యెఱిగియుండు

తనదు వ్యవహారదోషముల్ । గనక యున్నఁ
బరుల వ్యభిచారదోషంబు । లెఱిఁగియుండు
దాసి గదిలోన గాయకుఁ । దన్నననుచు
గుకువుగా రింటిలోఁ గల్లు । కుండయనుచుఁ
జెవికొఱుకువారుఁ దార్పుడు । సేయువారు
కొండెకూఁతలవారును । గోడెకాండ్రు
బానిసలు రాజుమెప్పుకై । పలుకుచుండ్రు
కలికి పలుకుల కులుకుల । కవితకంటె
నధికమదమున వినుచుండు । నవనిపతులు
వైరుల రహస్యములు తెలుప । వలయు చారు
లట్లుసేయుట కసమర్థు । లౌటవలన
నిట్టికొండెంబులనె మూటఁ । గట్టి యతని
యెదుటఁ బెట్టఁగ వినకుండ । నేమి సేయు.

ఇట్టి మాటలఁ జెప్పువారిని గద్దించిన యెడల శత్రురహస్యములు చెప్పవలసి వచ్చినప్పుడు కూడ వారు దరిచేరరేమోయని రాజు సందేహపడును. కావున దేవరాజిక్కడ దాఁగెనను సంశయము రాజున కెట్లు తెలియునని నీవనుకొనఁదగదు. ఎట్టులైనఁ దెలియును. గోడలు చెప్పును. గాలి చెప్పును. లేనివే యున్నట్లు రాజు చెవినిఁ బడుచుండఁగా, నున్నవి యాతని చెవిఁ జేరకుండునా? గోటిపోటు, కత్తివ్రేటుగా నాతని చెవిని బడుచుండునే చీమచిటుకు, సీమటపాకి దెబ్బగా నాతనికి వినఁబడునే! అట్టిస్థితిలో నీవు చేసిన యీ ప్రబలపాపము—

కాత్యా—నాకిన్ని తెలియవు. పుణ్యమో, పాపమో; తెలిసియో, తెలియకయో చేసితిని. నీవు దయయుండునెడల దేవరాజును రక్షింపవేఁడుచున్నాను.

చంద్ర—అయ్యయ్యో! అన్నవస్త్రము లిచ్చి యాదరించు మహారాజునెడలఁ గృతఘ్నుండనై యుందునా! అది మహాపాపము కాదా!

కాత్యా—అతిథినిఁ జంపుట మహాపుణ్యమైన యెడల నటులే కానిండు.

చంద్ర—ఆతనిని మనము చంపుటయేమి? వదలివేయుదము.

కాత్యా—అతఁడీ గుమ్మము దాఁటుసరికి వెళ్లిపక్కను గొట్టినట్లందఱు తలకొక రాయి ఱువ్వి యాతనిని జంపకుండనుందురా! ఆతని రక్తముతో మన ముంగిలియే కాదు. మనమందఱిగతియుఁగూడ నపవిత్రమగుట కేమైన సందేహమా! మనకు శత్రువైనను నాతఁడు మహారాజపుత్రుఁడుకదా! రక్షింపుమని మన శరణుఁ జొచ్చినవాఁడు కదా! మనచే నభయప్రదానమొందినవాఁడు కదా! అట్టివానిని రక్షించుభారము వింధ్య

పర్వతమువలె మననెత్తిని బడియుండఁగా పెంటమప్పునవలెఁ జీపురుతో నాతనిని వీధి లోని కూడ్చివేయుమనుట న్యాయమా !

చంద్ర—అతఁడు మన కేమి రాజా! అతనిఁగూర్చి మనముఁ జింతయేల ?

కాత్యా—అతఁడు మనరాజని చెప్పలేదు. అతఁ డతిథి. అతిథి మహావిష్ణువనికదా మీవంటి పెద్దలు చెప్పుదురు.

చంద్ర—రాజుగూడ నట్టివాఁడే, అయినను నా కాతఁ డతిథికాఁడు.

కాత్యా—అహా ! నాథా ! ఎంతమాటాడినారు ! నా కతిథియు మీకతిథి కాకపోవుటయునా ? ఎన్నడులేని యిప్పుడు నీవు నేను భేదము చేయుచున్నారే? ఎంత వింతగ మాటలాడుచున్నారు ! నేను మీ సహధర్మచారిణినే ! అర్థశరీరిణినే ! నేను మీలోని దానినే ! నాదియనున దొకటియున్నదా ! అంతయు మీదే ! సంసారానురాగమేకాక శాస్త్రసత్యముకూడ నంగీకరింపని నీవు నేను భేదమును విసర్జింపుఁడు. లేనిపిల్లలకొరకే యేడ్చుచుండఁగా నిట్లునన్నుఁ బరాభవించుట మీకుఁ దగునా ?

చంద్ర—నేను నిన్నెట్లు పరాభవించితిని ! అతఁడు నీ యతిథియని యంటిని. అంతమాత్రమునకే యింత యుపన్యాసమేల ?

కాత్యా—సరే! అతఁడు నాయతిథియే. మీరాతనిని రక్షింప నక్కఱలేదు. అతనిని మీరింటినుండి గెంటివేయవచ్చును. వీథిలోని రక్షకభటులచేతఁ జంపింపవచ్చును. మీయతిథి కాకపోవుటచేత మీరింతయుఁ జేయింపవచ్చును. మీకది ఘనకార్యమే కావచ్చును. కాని నేను మీ యిల్లాలినిగదా! నిత్యాగ్నిహోత్రములందు మీ ప్రక్కను గూరుచుండి సాహాయ్య మొనర్చుదాననుగదా! మీ యుచ్ఛిష్టమును భుజించుచున్న దాననుగదా ! మీరే దైవమనియెంచి పూజించుచున్నానుగదా! అట్టినామాట, మీరు కాసంతయైనఁ జూడనక్కఱలేదా ?

చంద్ర—నీమాట యేమున్నది?

కాత్యా— అతనిని నేను రక్షింతునని మంగళసూత్రముతో బాసచేసితిని. నామర్యాదను మీరు కాపాడనక్కఱలేదా? నాసత్యమును రక్షింపనక్కఱలేదా ? రసకుంభముచే మీరుచేసిన బంగారమంతయు నానెత్తిని బెట్టుమనలేదే. ఆ శాస్త్ర రహస్యమేదో చెప్పుమని మిమ్ము దేవురింపలేదే. ఆపన్నుఁడై, నాశరణము వేఁడిన రాజ బాలకునకుఁ దలదాఁచుకొనుటకు రవ్వంత నీడనిమ్మంటిని. ఇంతేకాదా! అమ్మా యని పిలిచినందుల కాతనినిఁ గన్నకొడుకుగా భావించి యొక్క పూటయైనఁ గడుపార నన్నము పెట్టుకొన నిమ్మంటిని. ఇంతేకాదా ? ఇంతేకాదా!

చంద్ర—ఇంతేకాదా, ఇంతేకాదా యని నంగనాచివలె మాటలాడుచున్నావు.

గీ. అరికినిచ్చిననీడ ర । వ్వంత యైన
వంశమున నెల్లరకును శా । శ్వతపు పీడ
వైరికొసఁగిన యన్నము । పట్టెడైన,
స్థిరవినాశనమగు వంశ్య । నరుల కెల్ల.

కాత్యా— అట్లైన నాతని నింటనుండి యిప్పుడే వెడలఁగొట్టవలయునని మీయభిప్రాయము కాదా?

చంద్ర—అదిగో! తిరుగ నామాటయే యేల పలికెదవు?

కాత్యా—మీరామాటయైన ననఁగూడదు కాని, నేనాపనినిఁ జేయవలయును గాఁబోలు. అభయమిచ్చిన మీరే యామాటఁ గంఠోక్తిగాఁ బలుకుటకు సందేహించుచుండఁగా నభయమిచ్చిన నోటితో నావలికిఁ బొమ్మని నేనుఁ జెప్పవలయునుగాఁబోలు! పోకపోయినయెడల మెడబట్టి గెంటవలయునుగాఁబోలు. నాశాశ్వతదుర్గతిని మీరు గణింపకుండినను నాకుఁ జింతలేదు. నాయాత్మను దహింపఁజేసినను మీరే! హరింపజేసినను మీరే! మీకు సర్వదా దాసురాలను. సరే! మీరు సెలవిచ్చినట్లాతని నావలికి వెళ్ళఁగొట్టితిననుకొనుఁడు. తరువాత ?

చంద్ర—ఇంకఁ దరువాత నెక్కడ?

కాత్యా—ఇక్కడితరువాతమాటయే యడుగుచున్నాను (పైకిఁజూపి) అక్కడి తరువాత యేదో వేదములే చెప్పుచుండుటచే నందఱకుఁ దెలియునుగాదా?

చంద్ర—ఊఁప్. ఇక్కడితరువాత నింకేమున్నది? అతఁడు పోవును. మనము నిర్బాధకముగా నుందుము.

కాత్యా—సరే! మనము శాశ్వతముగా జీవింపవచ్చును. కాని యాతఁడు—

చంద్ర—కాత్యాయని! అతిథినిఁ జంపించి యాతని యాయుస్సును నేను బోసికొనవలయునని యిట్లు చెప్పుచుండుటలేదు. అతిథిపూజా మహాత్మ్యము నీయంతె నాకును దెలియును. అతిథినోటియన్నముఁ బడఁగొట్టి నాకడుపు నిండించుకొనఁదలఁచుకొనలేదు. అతిథిరక్తముఁ ద్రావునంతటి నరాశనుఁడను గాను. అబుద్ధిపూర్వకముగనైన నతిథికిచ్చు ధాన్యపుముల్లంతబాధ ధవళగిరియంత పాపమని యెఱుఁగుదును.

కాత్యా—(చేతులు జోడించుకొని) చాలు నాథా! చాలు! ఇఁకఁ గావలసిన దేమి? కృతార్థురాలనైతిని.

చంద్ర—ఉండు. ఉండు. ఇంకను జెప్పవలసియున్నది. కాని రాజకృతఘ్నతా పాపము దానికంటె మహా ఘోరమని భావించుచున్నాను. భయపడుచున్నాను. పరితాప పడుచున్నాను.

గీ. ఉర్విపాపంబులన్నియు । నొక్కచిప్పఁ
గుప్పగాఁబోసి వేఱొక్క । చిప్పలోప
లను గృతఘ్నతఁబెట్టి తూ । చినను ముంటి
మొన కృతఘ్నత ప్రక్కనే । మొగ్గగాదె
తలనడిమిపోటు పూఁపాటు । దానిముందు
దావకీలప్రాలేయము । దానిముందు

త్రాచుఁగరళంబు సంజీవి । దానిముందు
దారుణక్రూరగతి దయ ॥ దానిముందు

కాత్యా—నాథా! మీయభిప్రాయమునకు వ్యతిరేకముగా మనవిచేసికోవలసి వచ్చినందులకుఁ జింతించుచున్నాను. క్షమింపుఁడు. కృతఘ్నతయని ప్రత్యేకముగా నొక్కపాపములేదు. అన్ని నక్కగొడుగులు, మొండిచేతులు, పెంటనుండి మొలచినట్లు లన్నిపాపములు కృతఘ్నతనుండియే బయలుదేరినవి.

కాత్యా—భూమినుండి మొలవని చెట్టైననుండవచ్చును గాని కృతఘ్నతనుండి యుద్భవింపని పాపములేదు. చెట్టుబలాబలములు క్రింది పెంట బలాబలములఁబట్టి యుండునట్లు పాపముల హెచ్చుతగ్గులు కృతఘ్నతావిషయములగు వస్తువుల హెచ్చుతగ్గులఁబట్టియు దగ్గరదూరములఁబట్టియు నుండును. జీవతత్త్వమంతయు నొక్కటియేయగుటచేఁ గాలి మడమలోఁ జీమను జంపుటయుఁ గత్తిపాదుపుతో మనుష్యునిజంపుటయుఁ గృతఘ్నతనుండి పుట్టినపాపములే కాని చీమకంటె నరుఁ డుత్కృష్టజీవమగుటచేతను, జీమకును నరులకును గలదూరము హెచ్చగుటచేతను, నరహత్య యధికపాపమని యెందుచున్నారు. అట్లే గురుద్రోహ మంతకంటె నధికమైనది. రాజద్రోహము నట్టిదే. కాని, యతిథిద్రోహము, వేదద్రోహము; దైవద్రోహము, రాజద్రోహమునఁ గొంత పౌరుషమైన నున్నది. కాని యింటచేరిన యతిథిని ద్రోహముచేయుటలో నున్న యధమాధమత్వము—

చంద్ర—చెవులు గంగుఱుమనునట్లు పలుకుచున్నావు. పండితునిబిడ్డ వగుటచేఁ దలతిక్కయుపన్యాసము లారంభించితివి. ఈతఁడతిథియని యంటివి. ఏలకాదనవలయునని నేనూరకుంటిని. ఈతఁడు [illegible] కాని యతిథికాఁడు. ఈతఁడెవ్వఁడైనను నీతనికిఁ జేసిన యనాదరణము కృతఘ్నత యెట్లగును? ఈతఁడు వెనుక మనకేమిమేలు చేసినాఁడు? అది మఱచుట కృతఘ్నతయగును. రాజునెడల మనముచేయు దోషమట్టిదా! నిజమైన కృతఘ్నత అది.

కాత్యా—అదియా మీ యభిప్రాయము? దేవరాజును శిక్షించినయెడల మీకుఁ గృతఘ్నతాదోషము లేనేలేదని నేను నిరాఘాటముగాఁ జెప్పఁగలను.

చంద్ర—ఆఁ! లేకపోవుట గూడనా?

కాత్యా—లేదు. మీరు పురోహితులుకాని సేనాధిపతులుకారు. మీపని గంటముతో కాని కత్తితోఁగాదు. మీకుఁబంచాంగ సంబంధముకాని శస్త్రాంగసంబంధము లేదు. మీది యాగమంత్రముకాని యాహవతంత్రముకాదు. మీవృత్తి పవిత్రముకాని యపవిత్రముకాదు. మీరు రాజునకు నంతశ్శత్రుఖండన మొనర్పఁదగువారుకాని బాహ్యశత్రుఖండన మొనర్చువారుకారు. రాజేంద్రునకు మీరు మోక్షలక్ష్మిని గూర్చువారు కాని; విజయలక్ష్మిని గూర్చువారుకారు. అట్టిచో మీరెక్కడ, యుద్ధవీరులెక్కడ? మీపనియేది? వారిపనియేది? వక్రించిన గ్రహములకు శాంతిఁజేయుట మీపనికాని పారిపోయిన శత్రువును జంపించుట మీ పనియా? మీరు చేయఁగూడనిపనిని చేయనుండిన యెడల మీకు దోషమేమున్నది? మీకుఁ గృతఘ్నత యెక్కడిది? సేనాధిపతి చేయ

వలసిన పనిని జేయలేకపోతినని మీరు విచారమొందులకు! మీపని సేనాధిపతియెప్పుడైనఁ జేయుయత్నించునా! గడచిన సంవత్సరమున వర్షక్షామము కలిగినప్పుడు సహస్రఘటాభిషేకము మహాదేవమూర్తికిఁ జేయకపోవుటచే నేను రాజుగారియెడలను కృతఘ్నుడనైతినని సేనాధిపతి క్షోభించినట్లు మీరు వినియుంటిరా? ఎవరివిధివారిది; మీరు సద్బ్రాహ్మణులు—బ్రహ్మనిష్ఠాపరులు—సత్యమూర్తులు—అతిథిసంతర్పణము మీవిధి. ఆయతిథి మహారాజునకు విరోధియైన సరే, మనకు విరోధియైనసరే, లోకమునకు విరోధియైనసరే వైదికకృత్యమునకు వైరమునకు నేమిసంబంధము?

చంద్ర—నీధోరణి శబ్దాలంకారప్రధానయగు కవితవలె చెవికిమాత్రమే నచ్చుచున్నదికాని చిత్తమునకు నచ్చుటలేదు. దర్భలుబట్టు పురోహితులైనను రాజభటులే; ఖడ్గములనుబట్టు యోధులైనను రాజభటులే. భటత్వ మందఱకు సామాన్యమే! అందఱును రాజునెడలఁ గృతజ్ఞతఁ జూపవలసినవారే! ఔను! కాదామరి — కొట్టిపెట్టిన వానిని కోకటఁ బొడువవచ్చునా! కాని, ఈసంగతియు నాలోచింపుమే. మనము బ్రాహ్మణులము—అతిథిసంతర్పణము ముఖ్యముకాదని నేనుచెప్పను. అందులో పాపము—మహారాజు—మనల నమ్మివచ్చినవాఁడు—మహాపదలో మునిగియున్నవాఁడు—సగముప్రాణములో చేతవ్రాలిన చిలుకను బిల్లివాతఁ బెట్టుట తప్పని యెఱుఁగనా! హరహరా! రాజున కీతఁడు శత్రువేల యయ్యెను? శత్రువే కాకుండినయెడలఁ దలపైఁ బెట్టుకొందుమే! కన్నుల కద్దుకొందుమే! అయ్యయ్యో! శత్రువైపోయినాఁడు ఎంతసంధిఁ దెచ్చిపెట్టితివే నీవు—హా—నీవు—హా—నీవు—హా—

కాత్యా—(చేతులు జోడించుకొని) ప్రాణప్రియా! నావలన నేమినేరము కలిగెను? క్షమింపుఁడు దాసురాలను.

చంద్ర—నీ వలన నేరము కలుగలేదు. నావలననే నేరము కలుగనైయున్నది. నిన్ను నేను క్షమించుట కాదు. అందులకు భగవంతుఁడు నన్ను క్షమింపవలెను.

కాత్యా—మీవంటి సద్బ్రాహ్మణునకు నేరమేమి మహాత్మా!

చంద్ర—నే నీ యతిథిని వదలుకొంటిని. అతని నిప్పుడే పొమ్మని చెప్పుము.

కాత్యా—అభ్యంతరమేమి! కాని, ఒక్క యతిథిని వదలుకొనుటతోడనే మన బ్రదుకు కడతేరునా! మీకిఁక బ్రాహ్మణత్వ మక్కఱలేదుకావున దానిని వదలుకొనవలెను. ఇఁక యజ్ఞోపవీతముతోఁ బనిలేదు కావున దానిని వదలుకొనవలెను. దయాధర్మశౌచములను వదలుకొనవలెను.

చంద్ర—ఆఁ! ఆఁ! ఏమనుచున్నావు?

కాత్యా—ఉత్తమగతులన్నియు నీవు వదలుకొనఁదగినవే కావా!

చంద్ర—వదలుకొని నేను నరకమునకుఁ బోయినప్పుడు "నీవు రాజునెడల కృతఘ్నత నేల చూపితి"వని యమధర్మరాజు నన్నడుగ ననురాగవతియైన భార్య చెప్పిన మాట దాటలేక నేను రాజద్రోహ మొనర్చితినని చెప్పవలసినదా మతి?

కాత్యా—ప్రాణప్రియా! మాటవమాట యంటినని నన్ను నిందింపకుఁడు. "నీవు నీయతిథిని రక్షింతునని మంగళసూత్రముతోఁ బ్రమాణము చేసితివే! ఏల రక్షింప

లేకపోయితి"వని యీధర్మరాజే నన్నడుగ నాభర్త నాసత్యమును గాపాడలేకపోయి నాఁడని చెప్పవలసిన దేనా?

చంద్ర—పోనీ! ముం దెప్పుడో చెప్పవలసినమాట లిప్పుడేల! ఇప్పుడు చెప్పవల సిన మాటలు కొన్ని యున్నవి కాన దేవరాజు నిటరమ్మని చెప్పుము.

(కాత్యాయని నిష్క్రమించి దేవరాజుతోఁ బ్రవేశించును)

(దేవరాజు బ్రాహ్మణవేషమున నుండును.)

కాత్యా—వత్సా! దేవరాజా! మీ నాయనగారికి నమస్కరింపుము.

చంద్ర—నాకు నమస్కారము వలదు. నమస్కరించినయెడల నే నాశీర్వదింప వలసివచ్చును. మారాజునకుఁ బ్రబలశత్రుఁడవైన నీకు విజయోస్తు! అని నే నాశీర్వదింతునా? వలదు. చేతులు జోడింపవలదు.

దేవ—బ్రాహ్మణులకు నమస్కరించుట మాకాచారము కావున నేను నమస్కరింపవలయును గాని మీ యాశీర్వాదప్రతిఫలమును గోరికాదు. గురుమహాత్మా! నమస్కారము. నానుదిటిగీత యెట్లున్న నట్లగును. మీయాశీర్వాదమును నే నపేక్షింపను.

చంద్ర—ఆహా! ఏమి! వినయములో గర్వము. గర్వములో వినయము. వైరాగ్యములో వాంఛ. వాంఛలో వైరాగ్యము కాని క్షత్రియత్వములోన బ్రాహ్మణత్వము కూడ నేమి?

దేవ—ఇది మాయమ్మగారు ప్రసాదించిన స్వరూపము.

కాత్యా—ఎందులకైన మంచిదని కొండెసిగయూడ్చి జారుసిగఁ బెట్టించితిని. మెడలోని బంగారు మెఱుఁగుఁ బూసల కంఠమాల తీయించి రుద్రాక్షలపేరు వైచితిని. దానిపై యజ్ఞోపవీతమునకుఁ దోడుగ మీరు తర్పణకాలమందు ధరించు పట్టు యజ్ఞోపవీతమువంటి యొక క్రొత్తదానిని వైచితిని. క్షత్రియ సంబంధమగు వెనుకలిగి నడికట్టు తీయించి యంగవస్త్రము కట్టిప్పించితిని. ఫాలమున రక్తచందనమును గడిగించి విభూతిని ధరింపఁజేసితిని. మీయుంగరముగూడ—

చంద్ర—కాత్యాయనీ! క్షత్రియునకు బ్రాహ్మణత్వమిప్పించితివా? సెబాస్! వసిష్ఠునికంటెఁ బ్రబలతరవ్యక్తివివలె నున్నావు. మహాఘోరతప మనేకశతహాయనములు గాధినందనుఁడొనర్చినగాని వసిష్ఠుఁడాతని కిప్పింపఁజాలని యసాధారణ బ్రాహ్మణ్యము నీతని కవలీలగా నిప్పించినావు!

చంద్ర—పట్టుజన్నిదపు పేరుఁగులో, జారుజుట్టు మెఱుఁగులో, బిళ్ళకచ్చ బిగుఁగులో, బ్రాహ్మణత్వము శుద్ధక్షాత్రము మీఁది కవతరింపఁ జేసితివి.

దేవ—మహాత్మా! అధిక్షేపణమేల? బ్రాహ్మణస్వరూపమే యవతరించినది కాని బ్రాహ్మణత్వ మవతరింపలేదు. అవతరింపదు. క్షత్రియునకు బ్రాహ్మణత్వ మంత శీఘ్రముగా సిద్ధింపదని నే నెఱుఁగుదును. అంతయేల? జన్మ బ్రాహ్మణులకే తఱచుగా బ్రాహ్మణత్వసిద్ధి లేదుకదా? ఇఁక మాలెక్కయేల? బ్రాహ్మణస్వరూపమునకు బ్రాహ్మణత్వమునకు మాయముత్తెమునకు మంచిముత్తెమునకున్న యంతరముకంటె నెక్కువ యంతర మున్నదని యెఱుఁగుదును.

సీ. హృదిని సాత్త్వికగుణ మది । స్థింపకున్న
బొట్టుపై వెల్లనగు నూలు । పోగు లేల!
మదిపులఁగొంతు నురిఁబెట్ట । జాలకున్న
నఖిల విధమైన రుద్రాక్ష । సరము లేల
బూదికంటకు నే నధ । ముఁడ నటంచు,
బుద్ధిలేకున్న నకటకట । త్రిపుండ్రమేల
తొయ్యలులపైఁ జిత్తంబు । దుముకునపుడు
పృష్ఠమున శిఖకచ్చ । బిగింపు లేల!
ద్వేషరాగసంయుక్తుఁడు । ద్విజుఁడు కాఁడు,
వానిఁ జంపినయాతఁడే । బ్రాహ్మణుండు
ప్రాణిహింసావిలోలుఁ డ । బ్రాహ్మణుండు
పరులు తానను కొను వాఁడె । బ్రాహ్మణుండు.

చంద్ర—(తనలో) ఆహా! హృదయశూలములగు మాటల నాఁడినాఁడే? 'ద్వేషరాగసంయుక్తుఁడు ద్విజుఁడు కాఁడు' నేను ద్వేషరాగ సంయుక్తుఁడను. 'ప్రాణిహింసావిలోలుఁ డబ్రాహ్మణుండు' నేను ప్రాణిహింసావిలోలుఁడను. మీఁదుమిక్కిలి అతిథిప్రాణిహింసావిలోలుఁడను. 'పరులు తాననుకొనువాఁడే బ్రాహ్మణుండు' పరాహం విభేదన మొనర్చినవాఁడను నేను. (ప్రకాశముగ) కాని దేవరాజా! నీకీమంచి మాట లెవరు చెప్పిరి.

కాత్యా—నాయనా! ఇప్పుడు మాత్రము నీవు పెద్దవాఁడవా!

దేవ—అమ్మా! పెద్దవాఁడనే. చిన్నవాఁడనై యుండఁగ మాగురువుగారు బోధించిరి.

సీ. తల్లియనఁ బుట్టుఁ ద । రుణత వర్ధిల్లు
పెద్దచుట్టులైనఁ । బిల్లలగును
దల్లిచుట్టు కాలధర్మ । మొందిన వెనుకఁ
బిల్లచుట్టులైనఁ । బెద్దచెల్లు
తండ్రి జీవించియున్నంత । దనుకఁ దెల్లఁ
బడిన మీసాలసుతుఁడైన । బాలకుండు
తప్పటడుగులు వేసెడు । తనయుఁడైనఁ
బెద్దవానిగఁ జేయును । బితగతించి.

చంద్ర—నిజమే కాని దేవరాజా! మాకుఁ దప్పమాట రావలసిన దుర్యోగ

ముండి నీతప్పటడుగు మాయింటిలోఁ బడినది. మా కింక నిక్కడి రాజుచేనైన శిక్ష తప్పదు; అక్కడి రాజుచేనైనఁ దప్పదు. కాని మాదుర్గతికై నీవు విచారింపఁగూడదు. నీవు మాకు శత్రుఁడవు. నీతండ్రి మృతికై నేనావంతయైనఁ జింతనొందఁ దగదు. అది నాకు రాజకృతఘ్నతయగును. దేవరాజా! మా కెట్టి సంధిఁ దెచ్చితివి? ఈగ్రామమున నెన్నియిండ్లు లేవు. మాయింటే నీకుఁ గనఁబడెనా? బ్రాహ్మణులము. పురోహితులము. రాజ విశ్వాసపాత్రులము. ఇప్పటివఱకు సత్యవంతులము. ఒకనికంట బడకుండ నొకనినోటఁ బడకుండ జీవయాత్రఁ జేయుచున్నాము. నీమూలమున వినయవతియైన యిల్లాలితోఁ గలహించితినే? ఇఁక మాయిల్లు వృద్ధినొందునా? ఏమి దేవరాజా! నీవు—

దేవ—మహాత్మా! నావలన మీకుఁ గష్టమక్కఱలేదు. మాయమ్మగా రాదరించుటచే నింతవఱకుంటిని. నే నిప్పుడే పోయెదను.

చంద్ర—నీవు బుద్ధిపూర్వకముగ మా కీయపకృతిఁ జేసితివని నే నంటినా! నావలన మీకుఁ గష్టమక్కఱలేదంటివి. వచ్చినకష్ట మేదో రానేవచ్చినది. దీనిని నీవు నివారింపఁ గలవా! బ్రహ్మదేవుఁడు నివారింపఁ గలఁడా!

దేవ—స్వామీ! మీకు వచ్చిన తొందఱ యిప్పటి కేదియు లేదు. నన్ను క్షమింపుడు నేను మీకు శ్రమ మిచ్చితిని. అమ్మా పోవుదును. మీరు నన్ను బుత్రునికంటె నెక్కువగాఁ గాపాడినారు.

చంద్ర—ఆమె పుత్రునివలె నిన్నుఁ గాపాడినదా? శత్రువువలె నేను వెడలఁగొట్టుదునని నీయభిప్రాయమా! నేను వెడలఁగొట్టఁదగినవాఁడనే యని నీవనుకొంటివా? కాకులకు బల్యన్నమిచ్చినవాఁడను-కుక్కలకు బలిపెట్టినవాఁడను-మహారాజ పుత్రుఁడవైన నీకాతిథ్య మీయకుందునా! నీవు మారాజునకు శత్రుఁడవే? నీ ప్రాణములు దీసికొనుట కాతఁడు సిద్ధపడియుండ నేను నిన్నుఁ గాపాడవలసినదా? అది కృతఘ్నత కాదా? నేనే సేవకుఁడనై నీవే నారాజవైన యెడల నీవు నన్నుఁ గూర్చి యెట్లనుకొందువు? సేవకవృత్తి రాజక్షేమముకొఱకే కదా? పరరాజుల నింటఁ బెట్టుకొన్న పురోహితులకు—

దేవ—మీరు నన్నింటఁ బెట్టుకొనవలదు, ఇదివఱకుఁ జేసిన యాదరణమునకే నేను కృతజ్ఞుఁడనై యున్నాను. స్వామీ! దయయుంచుఁడు. అమ్మా! సెలవు.

చంద్ర—ఉండు దేవరాజా! ఉండు. వెళ్ళవలదని నేను జెప్పువాఁడనుగాను. ముఖ్యముగా వెళ్ళవచ్చును. కాని నీవు వీధిలోనికి బోవగనే యెవ్వరైన రాజభటులు నిరాయుధుఁడవైన నిన్నుఁ బట్టి వధించినయెడల నట్టిపాపము నాదై యుండదా? బ్రతుక యోగమున్నవారు బ్రతుకుదురు; చావనున్నవారు చత్తురు. అందులకు విచారించువాఁడనుగాను సుమా! అందులో నీకొఱకు నేనుగూర్తిగా విచారింపఁదగదు. కాని నీవధమువలన నాకుఁ బాపమేల రావలయును! నీవు వీధిలోనికిఁ బోవుటచేతనే గదా వారు నిన్నుఁ జంపుదురు? నీ కష్ట్యపాత్యము తీయవలసిన నేను—హా. అతిథివైన నీరక్తముతో హర హరా!

దేవ—ఈ బ్రాహ్మణ వేషమున నన్నెవ్వ రానవాలు పట్టలేరు. అదిగాక

నాయొద్ద భటులున్నది. నా కెంతమాత్రమును భయములేదు. సెలవిండు.

కాత్యా—ప్రాణనాథా! మనకిది యెట్లున్న నట్లగును. ఉండుమని బిడ్డతోఁ జెప్పుఁడు.

చంద్ర—ఆఁ! ఆఁ! ఎంతమాట? ఉండుమని చెప్పనా! అతనికి నేను తోడుపడి మాయచే మనరాజును వధింపుమని ప్రోత్సహింపనా! అతని సింహాసనముపై నితని గూర్చుండఁ బెట్టింపనా! ఇఁక ముందీతనికిఁ బౌరోహిత్యముగూడ నారంభింపనా?

దేవ—మహాత్మా! భవిష్యత్తున నేది యెట్లగునో యెవ్వరికిని దెలియదు. కాని యిప్పటికి క్షమించి నాకు సెలవీయవలయును. నేను బోవుచున్నాను.

చంద్ర—దేవరాజా! ఆగుము. పొమ్మనకుండనే పోవుట తగునా?

దేవ—ఉండుమని చెప్పకపోవుట పొమ్మనుటవంటిది కాదా? స్వామీ! అదిగాక పొమ్మని కంఠోక్తిగాఁ గరినోక్తిగాఁ జెప్పవలయుండవలసినపని యేమున్నది?

చంద్ర—అతిథివి కాదా! వచ్చువఱకే నీయిష్టము కాని, పోవుట నీయిష్టమను కొంటివా? అదిగాక కంఠోక్తిగాఁ గరినోక్తిగాఁ జెప్పవలయుండవలసినపని యేమున్నదంటివి. నీస్థితినిఁబట్టి నాస్థితినిఁబట్టి యట్లు కంఠోక్తిగాఁ జెప్పవలసినపని యున్నదందువా లేదా! నీవే పురోహితుఁడనుకో—నేనే దేవరాజును. అట్లయినందువా లేదా? ఆలోచించుకొని చెప్పుము. అట్లుగాక చూచుట కాదు. తీరికగా నాలోచించుకొనుము.

దేవ—మహాత్మా! పొమ్మని చెప్పవలసినదే. తప్పకుండఁ బొమ్మని చెప్పవలసినదే! కావున నేను బోవుచున్నాను. అమ్మా! దయయుంచుము (పోఁ బోవును.)

చంద్ర—(అడ్డువచ్చి) అర్ధరాత్ర మింటికి వచ్చిన యతిథిని—ప్రాణము లఱచేతిలోఁ బెట్టికొని పాఱిపోయివచ్చిన యతిథిని—ఆదరింతునని యాసపెట్టి యింత సేపు నాభార్య పుత్రవాత్సల్యముతో నాదరించిన యతిథిని—బట్టపగలు దాహార్తిగమైన నీయకుండ నడివీధిని శత్రుమధ్యమునఁబడునట్లు మెడబట్టి గెంటిన రౌరవాదినరకములు నామెడకుఁ జుట్టఁబెట్టి నీవు తుఱ్ఱున బరుగెత్తెదవా! నామాటయేమియో చెప్పి మఱిపొమ్ము. నీవు మాయింటఁ బ్రవేశించినందులకు మాకత్తగతు లాడుటయే ఫలమా?

దేవ—దోషమేమున్న నదియంతయు నాది. మీరు నన్నుఁ బొమ్మనలేదు. అది నిరాకరణదోషము మీ కేదియు లేదు. నాయంతట నేనుఁ బోవుచున్నాను. తెలిసినదా స్వామీ!

చంద్ర—నాకు నచ్చలేదు. లేదు. నీయంతట నీవు పోవువాఁడ విదివఱకే పోలేక పోతివా; ఇంత సేపేలయుంటివి? ఇన్ని వేసము లేల వేసితివి? నన్నుఁ జూచుట కేల వచ్చితివి? నాదర్శన మేమి చంద్రశేఖరదర్శనమా?

(నేపథ్యమున) చంద్రశేఖరస్వామీ! చంద్రశేఖరస్వామీ!

కాత్యా—ఎవరువారు?

(నేపథ్యమున) సేనాధిపతి భటులతో దగ్గనారకై వచ్చియున్నాఁడు.

కాత్యా—సరే! తలుపుఁదీసెద నుండుఁడు.

చంద్ర—నాయనా! దేవరాజా! నిన్నుఁ జంపుటకై వచ్చియున్నారు. జడువకుము

నా ప్రాణములు నీకిచ్చెదను. నేనింతటితో రాజద్రోహిని. రాజద్రోహిని. ఇఁక నెన్ని యసత్యము లాడవలయునో, యెన్ని పాపములు చేయవలసియుండునో; యీ రహస్యము మాత్రము దాఁగదు. రాజు నన్ను సాధించును. ఈయిల్లు నేలఁ గలుపఁబెట్టించును. రాజు చేతిలో నాకుఁ జావు నిశ్చయము. పరాభవమునకు లక్ష్యపెట్టక, ప్రాణాపాయమునకు జంకక పాపమునకు వెనుదీయక, నిన్నుఁ జేపట్టితిని. నీకభయమిచ్చితిని. నీవు శత్రుఁడవే యగుదువు. కాని యభ్యాగతుఁడవైతివి. శరణార్థివైతివి. నా భార్యశపథము నేను జెల్లింపక తప్పదు. రాజవైన నీవలనఁ బ్రతిఫల మేమైన నపేక్షించి నేనిట్లు చేసితినని యనుకొంటివేమో? నాకట్టి యాస లేదు. నేను రసవాదసిద్ధుఁడను. నాకు సమృద్ధిగ బంగారమున్నది. నీ విక్కడ నుండి పోయిన పిదప రాజు మిమ్మేమి చేసిననుసరే; ఏమైన చెప్పఁబోవుచున్నావు. ఏమియు ప్రతివాక్యమాడకుము. అపరము—ఇఁక నేను దలుపుఁ దీసెదను. (తెరవంకఁ జూచి) కాత్యాయని! ఎందుకైన మంచిది. నీవు దేవరాజును వెంటఁబెట్టుకొని లోనికిఁ బొమ్ము. ఊఁ. కాదు. నేనే లోనికిఁ బోవుదును. మీరే యిచ్చట నుండుఁడు. చూడు కాత్యాయని ఇటురా (చెవిలో నేదియో చెప్పుట నభినయించును)

కాత్యా—చిత్తము.

చంద్ర—దేవరాజా! నీ పూరకే చూచుచుండవలయును గాని యేమియు మాటలాడఁగూడదు సుమా.

దేవ—చిత్తము.

చంద్ర—(నిష్క్రమించును.)

కాత్యా—(తలుపుతీయుట నభినయించి) శ్రీకంఠదాసా లోనికి రమ్ము.

(శ్రీకంఠదాసుఁడు ప్రవేశించును.)

శ్రీకం—భటులారా! మీరు గుమ్మములోనే యుండుఁడు. అమ్మా! స్వామిగారేమి చేయుచున్నారు?

కాత్యా—మాధ్యాహ్నికకృత్యములు నిర్వహించుకొనుచుఁ బూజాశాలలో నున్నారు.

శ్రీకం—అప్పుడే రెండుయామములు దాఁటినదికదా! అది యెప్పటికిఁ బూర్తి యగును?

కాత్యా—ఇప్పుడే పూర్తియగును.

శ్రీకం—ప్రతిదిన మీసరికి భోజన మొనర్చుచుండెడువారు కాఁబోలును. ఈదిన మింత యాలస్య మేల చేసితిరి?

కాత్యా—నాయనా! బుద్ధిహీనుల కార్యారంభములవలె బ్రాహ్మణుల భోజనములెప్పుడు వేళదాఁటిన తరువాతనే కదా! అందులోఁ బురోహితునింటి భోజనములు చెప్పనేల? అందుపై నీదినమున నీచిన్నవాని తండ్రి మృతతిథికూడను.

శ్రీకం—అటులైన స్వామిగా రింతటఁ బైకి రారు కాఁబోలు. ఆచిన్నవాఁ డెవరమ్మా.

కాత్యా—అతఁడు మా పినతండ్రిగారి పుత్రుఁడు. పనియున్నయెడల స్వామిగారు

పైకిరాకుందురా? వచ్చి తిరుగ స్నానముచేసి యర్చన నారంభింతురు. లోనికిఁ బోయి యాయన నిటకు రమ్మని చెప్పనా?

శ్రీకం—అవున్నా! అటులే కానిండు. (కాత్యాయని నిష్క్రమించును)

శ్రీకం—(తనలో) ఆహా! ఏమిది? ఏమిది? ఇదేవంగు. ఇదే పొడుగు. దాదాపుగా నిదేలావు. ఏమి యీతఁడతఁడే యయియుండునా?

గీ. దీర్ఘనేత్రాంతముల తామ్ర । తేజమేమి!
ఫాలభాగంబున విభూతి । పట్టెయేమి!
వడివిరుగుకండవలకల । వక్షమేమి!
సవ్యభుజపీఠమునఁ బట్టు । జందెమేమి!
సింహశాబకసమమధ్య । సీమయేమి!
తలకు నడుమను వ్రేల్మిడి । పిలకయేమి?
ప్రకృష్ట మోకాళ్ళ నంటెడు । బాహులేమి!
దర్భముడి యనామికమున । దనరుటేమి!

(ఉంగరమున బాగుగా నిదానించుచున్నాఁడు.)

గోముఖములోపల ఫిరంగి । గుండుపడియె!
వ్యాఘ్రపోతము హరుని దే । వళముదూరె!
బాపురే బాపనయ్యల । బావయేడ!
క్షాత్రనిష్ఠశరూపవి । గ్రహమునేడ!

అయినను దొందరపడక నిదానింపవలసియున్నది.

దేవ—(తనలో) ఆహా! ఎంతమంచిసమయము సిద్ధించినది! సేనాధిపతి యొక్కఁడు మా యెదుటఁ బడినాఁడు. ఇప్పుడితనిని నవలీలగఁ జంపక యూరకుండఁదగునా? తగదు. చంపవలసినదే! కాని తండ్రిగారు తొందరపడక తగిన సమయముకై వేచియుండి శత్రుసంహారము చేయుమని సెలవిచ్చిరికాదా! ఇప్పుడు నేను దొందరపడి యీ సేనాపతిని జంపినంతమాత్రమున వినియోగమేమున్నది? గుమ్మములోని భటులే వచ్చి నన్ను జంపుదురు.

గీ. ఇతని హృద్రక్తతర్పణ । మిచ్చినపుడె
సుతుఁడవీవని నాయాత్మ । కుతుకమందు.

అని తండ్రిగారు సెలవిచ్చినారు కాదా! అపని యెట్లు జరుగఁగలదు! అదిగాక రాజశిక్షకైన జంకక యసత్యపాపమును గడింపక నన్నుఁ గాపాడిన యీబ్రాహ్మణ దంపతుల కుపద్రవము నా మూలమున గలుగును. మాటలాడనని కూడఁ జంద్రశేఖరస్వామితో నంటిని. మాటలాడకయుండ శత్రుసంహార మొనగ్రవచ్చునుగాని యందువలన ననేకబాధలున్నవి. కావున దొందర యెంతమాత్రముకూడదని తోఁచుచున్నది.

గీ. బ్రాహ్మణోత్తము గృహముల । పజ్జఁ జేరు
భూమివరునకు క్షాత్రవి । స్ఫూర్తిఁ దగ్గు
నందుపై బ్రాహ్మణుని వేష । మవధరించు
క్షత్రవరునకు వేతేది । శాంతికరంబు.

శ్రీకం—(తనలో) చంద్రశేఖరస్వామి సుగుణసంపన్నుఁడు. రాజవిశ్వాసఘని. ఇతఁడు దేవరాజ్ఞయైనగొడల నాతఁడీతనిని జేరనిచ్చియుండునా? ఎంతమాట! నాయూహము తప్పు. ఒకనిని బోలినవాఁడు వేఱొక్కఁడుండుట యింత విపులసృష్టిలో నాశ్చర్యమేమి? బ్రహ్మక్షాత్రతేజోవిశేషమును గూర్చి కూడ యంత చింత యక్కఱ లేదనుకొందును.

గీ. అన్యశాతత్వధారధ । శ్యప్రశస్తి
బ్రాహ్మణులకంటె కోహిలాల్ । ప్రబలతరులు
క్షత్రవీరులకంటె నాఫ్ । ఘనులు ఘనులు
వేఁడి చలువల భేదఁగుర్తై । చూడనేల?
మనస్సులో నింద్రధను స్సున్న । మానవునకు
నొడలి వర్ణంబు నల్లగా । నున్న నేమి?
మదిని మసిబొగ్గు గనియున్న । మానవునకు
ఫాలమున భానుఁడుదయింప । ఫలముగలదె?

(చంద్రశేఖరస్వామి ప్రవేశించును.)

శ్రీకం—(ప్రకాశముగా) స్వామిగారూ! నమస్కారము.

చంద్ర—శ్రీకంఠగారా! విజయోస్తు! ఆలస్యమైనందులకు క్షమింపవలెను. కాని నాతో నికెస్పను కలిగిన తొందరపని యేదియో చెప్పకవుగాక.

శ్రీకం—మీ యొక్కరికొఱకే కాదు. గ్రామమునందలి యందఱు గృహస్థులకొఱకు బనియుండియే తిరుగుచున్నాను.

చంద్ర—ఆదేమి ?

శ్రీకం—రాత్రి జరిగిన కళ్యాణపు గొంతుకోఁత యంతయు మీకుఁ దెలిసిన యంశమే. పెండ్లికొడుకు కెచ్చటికో పాఱిపోయినాఁడు. అతఁడు దూరమునకుఁ బాఱిపోవుట కింక నవకాశము లేదనియు, గ్రామములో నెవరియింటిలోనైన దాఁగియుండెనేమో, ప్రతి గృహమును స్వయముగాఁ జూడుమనియును నాకు మహారాజుగారాజ్ఞాపించిరి. అందుచే నిట్లుషఃకాలమునుండియుఁ దిరుగుచున్నాను. రాజాజ్ఞ ననుసరించి మీ యింటికిఁగూడ వచ్చితిని.

చంద్ర—(నవ్వుచు) తుదకు మాయిల్లుకూడ చూడక తప్పినది కాదా?

శ్రీకం—తప్పినదికాదు. తుదికే-తట్టతుదికే-ఇచ్చుటకు మర్యాద ననుసరించి

వచ్చితిని. ఇది సందేహాస్పదమైన గృహము కాకుండుటచే ముఖముఁజూపి పోవలయునని వచ్చితిని గాని, సందేహము మీయింటిలోనే కలిగినది. క్షమింపవలయును.

చంద్ర—క్షమించుటకు నిచ్చట వసుమతీపతి, యచ్చటఁ బార్వతీపతి తప్ప మఱియెవ్వరు సమర్థులు? శ్రీకంఠదాసా! మేము రాజాజ్ఞకు విధేయులము. మీయిష్టము వచ్చినట్లు గృహమంతయు శోధించుకొనుము. రమ్ము. లోనికిరమ్ము. గదులు, వసారలు దొడ్డియంతయుఁ జూచి వత్తము రమ్ము.

శ్రీకం—లోనికేల? లోనికేల?

చంద్ర—నీకు సందేహ మక్కఱలేదు. మేము నీతోనుండఁగ శోధించుట కష్టము లేదన్నయెడల వెలుపలికిఁ బోదుము. బావా! శంకరశాస్త్రి! మీయక్కను రమ్మని చెప్పుము. మనము వెలుపల నిలుతము.

శ్రీకం—ఆమె రా నేల? మీరు వెలుపలకుఁ బోనక్కఱలేదు. అయ్యా! ఈయనను గూర్చియే నాకు సందేహముగా నున్నది.

చంద్ర—ఇతనిఁ గూర్చి సందేహమేమి?

శ్రీకం—ఇతఁడు దేవరాజేమో యని సంశయ పడుచున్నాను.

చంద్ర—సెబాస్. బావా! అదృష్టవంతుఁడవు! భటులు లేరు. రాజ్యములేదు. పైసయైనఁ జేతలేదు. అట్టి నీవు మహారాజసుతుఁడగు దేవరాజవైతివి. గొప్పవారనియని పించుకొనఁదలఁచి మొదట్లో తలఁగొట్టుకొని చచ్చుచుందురు. అట్టిబాధ యేదియు లేకుండ యెంత పేరు నెత్తిఁ గట్టుకొంటివి? మహాభాగ్యవంతుఁడవు. మా మహారాజుగారి చేతిలో నుత్తరక్షణమున నీ యుత్తరలోకము సిద్ధించును. సరే. శ్రీకంఠదాసా! వీనినిఁ గొనిపొమ్ము. మాకు బావలకు లోపములేదు. ఇంక నాల్గురున్నారు. ఒక్కఁడు విడుదల యైన నగుటయే.

శ్రీకం—స్వామీ! నేను బరిహాసోక్తిగాఁ బలికితి ననుకొనుచున్నారు కాఁబోలు. ఈతఁడు దేవరాజని నాకు సందేహముగా నున్నది. అట్టి సంశయములను మీరు నివృత్తి చేసినఁ గాని యీతనిని మహారాజున కగపఱచి యీతని శిరమును ఖండింపవలసివచ్చును.

చంద్ర—ఏమి శ్రీకంఠదాసా! అట్లు మాటలాడుచున్నావు? నా యోగ్యతను గూర్చి సంశయము నేఁటికి సంభవించినదా? నా కృతజ్ఞతను గూర్చి సందేహము నేఁటి కంకురించినదా? సంశయనివృత్తి యిప్పుడు నీ కెట్లు గావలయునా? కాని మొదల మాబావను జంపి బ్రహ్మహత్యను గట్టుకొనఁ దలఁచితివా! తండ్రి శ్రాద్ధమునకై మా యిల్లు చేరిన యుత్తమాతిథిని జంపుట యెందులకు! నేను లేనా! నన్నే చంపి నా శిరమును దీసికొనరాదా? చిరకాల సేవాఫల లాభము నాకు నీవుఁగూడ గలుగును.

శ్రీకం—స్వామిగారు! శాంతినొందుఁడు! మీ కృతజ్ఞతను గూర్చి సందేహము లేదు. ఇతని రూపమును గూర్చియే సందేహమున్నది.

చంద్ర—శ్రీకంఠదాసా! అంతవింతగ మాటలాడుచున్నావు. నేను ద్రాఁగఁ బోదునని నీకు నమ్మకము లేదుగాని నాచేతిలోనిది కల్లుకుండయేమో యని సందేహమా!

శ్రీకం—స్వామీ! నా కిన్ని తెలియవు. పుణ్యమో పాపమో కాని యీతనిపై

నాకు సందేహము కలిగినది. ఈతఁడు మీ బావకాఁడేమో యని నా సందేహము. బావ యని ఋజువు పఱచుకొనుఁడు. నే నావలికిఁ బోవుదును.

చంద్ర—ఇతఁడు నా బావ కాఁడని మొదట నీకు సందేహమేల కలుగవలెను ? నీ యిష్టానుసారము నీకు సందేహములు కలుగుటా ! అవి తీర్చువరకు మాకు గృహబాధయు, బంధుబాధయునా ! బాగుగానే యున్నది.

శ్రీకం—అయ్యా ! రాజాజ్ఞపై నడుచుచున్నాను.

చంద్ర—రాజుగారు నిన్ను నడుచుమనినారు కాని, యసందర్భముగా నీవు పొందిన సందేహములను మమ్ము దీర్చుమనినారా ! తీర్పకున్న యెడలఁ బురోహితబ్రాహ్మణుని బావతోఁగూడ శిరచ్ఛేదము జేయుమనినారా ! బ్రాహ్మణుఁడు కానివాఁడు, నా శాఖవాఁడు కానివాఁడు నాకు బంధువుఁడు కానివాఁడు నా యింటి కేలవచ్చును? అతఁడు బావయని నేను జెప్పుచున్నాను. నీవు నమ్మవలసినదే గాని సందేహింపవలసిన పని లేదే ! ఈతఁడు బావయని నేను ధృవపఱచుకొనన క్కఱలేదు. బ్రాహ్మణత్వ మొప్పుకొనుచున్నది. బంధుత్వ మొప్పుకొనుచున్నది. ప్రస్తుత పరిస్థితి యొప్పుకొనుచున్నది. ఈతఁడు నా బావ కాఁడని ఋజువు చేసికొను భారము నీది.

శ్రీకం—అపరరాత్రమున దేవరాజు పాఱిపోయినాఁడు. ఎక్కడ వెదకినను గానఁబడఁడు. ఇతఁడు దేవరాజువలె నున్నాఁడు. అందుచే నేను సందేహపడుచున్నాను.

చంద్ర—అపరరాత్రి చంద్రుఁ డస్తమించినాఁడు. ఎక్కడ వెదకినను గానఁబడఁడు. ఇతఁడు చంద్రునివలె నున్నాఁడు. కావున నితఁడు చంద్రుఁడు. ఇది సరిగా నున్నదా !

శ్రీకం—అయ్యా ! మీ బావ యెప్పు డిక్కడకు వచ్చినాఁడు ?

చంద్ర—ఎప్పుడు వచ్చినాఁడని చెప్పిన నీకు నమ్మకము ? అపరరాత్రియే—దేవరాజు పాఱిపోయినప్పుడే వచ్చినాఁడనుకొందము. దేవరాజు పోకకు మా బావ రాకకు నేమి సంబంధము? అమ్మవారి జాతరకు నాఁడుబిడ్డ సమర్తకేమి సంబంధము ?

శ్రీకం—కాని దేవరాజునకు మీ బావకుఁ బోలికచే సంబంధమున్నది కాదా ?

చంద్ర—పోలఁగూడదని యెక్కడనైన శాసనమున్నదా యేమి? ఏనుఁగునకుఁ బందికి నెక్కడ సింహమునకుఁ బిలికి పిల్లికి నున్నదేది ? పోలికయే లేనివస్తువుల నీవు ప్రపంచమందుఁ జూపఁగలవా యేమి ? సృష్టిలోఁ బోలికయే సర్వసామాన్యము. భేదమే యరుదు కాదా! భగవంతుఁడు చేసిన యీ పనికి మా బావను జంపఁదలఁచుకొంటివా! సేనాధిపతీ! నీ చర్యకు నర్థమేమియు నగపడుటలేదు. నీ సందేహమును బట్టి దేవరాజును నీవు బాగుగా నెఱుఁగనట్లు కనఁబడుచున్నది. నీకంటె నాతనిని నేనే బాగుగా నెఱుఁగుదునేమో! ఇతనికి దేవరాజు లక్షణములు లేవు. ప్రభుత్వ లక్షణములే యున్న యెడల మా బావకుఁ బౌరోహిత్యవృత్తిఁ గా నేమలను ? ప్రాచీనావీతిమంత్ర మెందులకు ? ఇతఁడు మా బావయని యింతకంటె నెక్కువగా నేనేమి చెప్పఁగలను? ఇదిగో అక్కగారి నడుగు.

శ్రీకం—ఆమె నడిగినాను. సోదరుఁడనియే యామె చెప్పినది.

చంద్ర—ఇఁక నేమి! అంతకంటె నామె మాత్రమాతని మొఖమువీఁద శంకర శాస్త్రి కాత్యాయని సోదరుఁడన్న పేరు కనఁబఱుపఁ గలదా? నీవు విశ్వసింపవలసినదే గాని యింతకంటె నిర్ధారణ యేమిచేయఁ గలవు ?

శ్రీకం—నాకు సంతుష్టికరమైన నిర్ధారణమార్గమున్నది. అట్లు మీరాచరింతురా?

చంద్ర—కాని, శ్రీకంఠదాసా! ఏదోయొకటి నిర్ధారణ చేసికొని కాని నీవు వెళ్ళఁదలచుకొనలేదా యేమి?

శ్రీకం—ఇతఁడు దేవరాజని సందేహము నాకున్నది. ఈతనిఁ దీసికొనిపోయి రాజానెదుటఁ బెట్టఁగానే యుద్ధ సమయమున విశేష పరిశీలన మక్కఱలేకుండుటచే నితని వధింపుమని ప్రభుఁడాజ్ఞాపించును. ఇతఁడు బ్రాహ్మణుఁడే యగునెడల బ్రాహ్మణ వధ పాపము నాకు సంభవించును. పోని, మీ మాటను నమ్మి యాతని నిచ్చటనే యుంచి నేను బోవుదుననుకొనుఁడు. మీయింటిలో దేవరాజు దాఁగియున్నాఁడని కర్ణాకర్ణికగ రాజు వినినయెడల నాతఁడు ముందు నాతలఁ గొట్టును. బ్రహ్మహత్య కొప్పుకొందునా! ఆత్మహత్య కొప్పుకొందునా! ఏదోయొక హత్యకొప్పుకొనుటకైన ముందు నామనస్సునకు జాలినంత నిదర్శ[illegible]యున్నది? అందుకొ[illegible] నే నొకమార్గము చెప్పుదును. మీ కిష్టమైనయెడల నట్లాచరింపుడు. కాదేని నా యిష్టము వచ్చినట్లు నే నొనర్తును.

చంద్ర—ఆ మార్గ మేదో చెప్పుము.

శ్రీకం—ఈతనితో మీరుకలిసి భోజనము చేసినయెడల నేను మాఱుమాటాడకుండఁ బోవుదును.

చంద్ర—(నవ్వుచు) శ్రీకంఠదాసా! గొప్ప యాలోచన చేసినావు. దొంగ బావకొఱకు నిజమైన బ్రాహ్మణత్వము భగ్నపఱచుకొననుగదా యని నీ వూహించితివి. బాగుగనే యున్నది. కాని యింతకంటె మంచి యూహమును నేను జెప్పనా!

శ్రీకం—మంచిదైనయెడల సెలవిండు.

చంద్ర—నాభార్యపంక్తి నాతఁడు భుజియించును. సరియేనా!

శ్రీకం—మీరైన సరియే, నామెయైన సరియే.

చంద్ర—అదియు నిదియు నొక్కటియేకాదు. ఆమెతో భుజియించుటయు నాతో భుజించుటకంటె సర్వవిధముల నెక్కువగు.

గీ. వంశదాఁటులలో మగ । వారు ఘనులు
వంశమర్యాద యెన్నఁడు । వదల దబల
ఇంటి పరిశుద్ధి యెల్లప్పు । డింతివలన
నిలఁబడునుగాని మగవాని । వలనఁగాదు
ఆఁడుదాని యాచార మా । హాత్మ్యమునను

పురుషుఁడానికూళ్ళను వింత । పోకడలును
బైటనేకాని యింటిలో । పనికిరావు
కాన నిప్పటికిని జాతి । ఘనతదక్క
కట్టుఁబడఁద్రెంపి చెలరేఁగి । కాంతనడువ
దేశమున్స్థితిసంజ్ఞగాఁ । దెలియవలయు
నిట్టి దుర్దశ మనకు లే । దింతవఱకు
భావిగతి యేదో యెవ్వరు । పలుకఁగలరు
ఎంతచెడినను మనస్త్రీలె । యిలను గలుగు
నబలలందు త్తమోత్తమ । లనుట తగును
దేశశుభగత మగవాని । తెలివిబట్టి
నిలువ దబలయోగ్యతబట్టి । నిలుచుగాదె.

శ్రీకం—స్వామీ! స్త్రీస్వాతంత్ర్యమును గూర్చి యిప్పు డిన్నిమాటలేల?

చంద్ర—నీవిమ్మొగి వినుచున్నావు కావునఁ జెప్పితిని. ముందుమాటలు నాకు మాత్ర మేల? ఇప్పటి పనియేదియో ఆదియే చూతము. ఆహా! మీ యక్క నిటకుఁ దీసి కొని రమ్ము.

శ్రీకం—ఆయన లోనికిఁ బోనేల? వారు పిలిచినయెడల నామె వత్తురు.

చంద్ర—(నవ్వుచు) సేనాని! ఇంతలో నాతఁ డెక్కడికైనఁ బాఱిపోవు ననియా? కాత్యాయనీ!

(కాత్యాయని ప్రవేశించును.)

కాత్యా—స్వామీ! యేమి సెలవు?

చంద్ర—వంటయైనదికాదా?

కాత్యా—ఆఁ!

చంద్ర—సరే; నీవు నీ తమ్మునితోఁ గూడుకొండి యిప్పుడు భోజనము చేయవలయును. కాని, శ్రీకంఠదాసా! నీవు మా యెదుట భుజించువారు కాదుగదా! మీకు నమ్మిక యేలాగున?

శ్రీకం—మేము మీ పంక్తిలోఁ గూరుచుండఁ గూడదు కాని, భిన్నపంక్తిలోఁ గూరుచుండవచ్చును గాదా! అట్టిచో నిలువఁబడి మానుటకుఁ దప్పేమి?

చంద్ర—ఇది క్షత్రియాచారము కాని మఱియొకటి కాదు. ఈ విషయమున మాకంటె దాక్షిణాత్యబ్రాహ్మణులు కొందఱు నియమవంతులు. పోనిమ్ము! కాత్యాయనీ! నీవును నీ సోదరుఁడును గలిసి యిచ్చట భుజింతురుగాని పదార్థముల నిటఁ దెమ్ము.

కాత్యా—స్వామీ! మేమేల ముందుగా భోజనము చేయవలయును? ఈ దినమున మా పినతండ్రిగారి మృతతిథి కాదా!

చంద్ర—ఓహో! మఱచితిని. పెద్దచిక్కు వచ్చినదే! శ్రీకంఠదాసా! ఏమి చేయుదము?

శ్రీకం—రోగిష్ఠియైతినవలయునన్న మాట యెక్కడలేదు. శంకరశాస్త్రి చేతిలో నిచ్చిన విషము నాకై రవంత త్రాగినం జాలును.

చంద్ర—ఆ ప్రయత్నమేమి? కాత్యాయనీ! నీవు లోనికిఁబోయి యుదకపాత్రమిటు తెమ్ము.

కాత్యా—(పోవును)

చంద్ర—సేనానీ! అనావశ్యకమగు పనిని మాచేఁ జేయించుచున్నావు కదా!

కాత్యా—(ప్రవేశించి) స్వామీ! ఇదిగో జలకలశము.

చంద్ర—శంకరశాస్త్రీ! ఈ విషకలశమును బట్టుకొని మా యొక్క చేతిలోఁ గొంచెము కొంచెముగాఁ బోయుము—ఊఁ! (దేవరాజు పోయును)

చంద్ర—కాత్యాయనీ! పుచ్చుకో. శివాయస్వాహా (దేవరాజు మఱల పోయును)

చంద్ర—నారాయణాస్వాహా! (కాత్యాయని పుచ్చుకొనును.)

(దేవరాజు మరల పోయును.)

చంద్ర—మాధవాయస్వాహా! (కాత్యాయని పుచ్చుకొనును)

చంద్ర—శ్రీకంఠదాసా! ఇంక సరేనా?

శ్రీకం—స్వామీ! సంతోషమే! శ్రమము మన్నింపవలెను. నమస్కారము. పోవుచున్నాను.

చంద్ర—సరే;

శ్రీకం—(నిష్క్రమించును.)

కాత్యా—అబ్బ—అబ్బ—ఇప్పటికైనది.

చంద్ర—ఆ! అయినది. రాజుతో సంబంధము తెగుటయైనది. కృతఘ్నతావృత్తి కారంభమైనది. అసత్యప్రలాపమున కంకురార్పణమైనది. ప్రశాంత జీవనమునకుఁ బరశురామప్రీతియైనది. కష్టాంత నాటకమునకుఁ బ్రథమాంకమైనది. ఇప్పటికెంతయైనను నింకఁగావలసిన దింతకంటెఁ బెద్దాంశము మెక్కువగనున్నది.

దేవ—అయ్యా! మందభాగ్యుడనైన నావలన మీకింత తొందర కలిగినందులకుఁ గడుఁ జింతిల్లుచున్నాను.

చంద్ర—దేవరాజా! విచారింపకుము. నీవు మాయింటికి రావలయునని రాలేదే? నిన్ను రమ్మని మేముపిలువలేదే? అందుచే నీతప్పేమున్నది! మాతప్పేమున్నది? ఎవ్వరును విచారింపవలసిన పనిలేదు. కాని యిప్పుడీమాటలతోఁ గాలము వృథాపోనీయఁగూడదు. నీ విక్కడనుండి శీఘ్రముగా నింకఁ బోవలసియున్నది. నిన్నుఁ గాపాడుటకు నేనసత్యమాడితిని. రాజాగ్రహమునకు, రాజశిక్షకు సిద్ధపడితిని. నీవెట్లైన శీఘ్రముగాఁ బోయి ప్రాణమును గాపాడుకొనుము. నీ ప్రాణసంరక్షణమైన తరు

వారి రాజావలన మాకుఁ బ్రాణాపాయమైననసరే; ప్రొద్దు క్రుంకవచ్చుచున్నది. మీయమ్మ పెట్టిన దేదో దయయుంచి భుజించి యామెయొద్ద సెలవుతీసుకొనిపొమ్ము. నేనింక స్నానమునకై పోవలయును. నీవు వెడలునప్పు డొక్కసారి నన్నుఁజూచి మతిపొమ్ము.

దేవ——స్వామీ! ఆమాట చెప్పవలయునా! కాని తిరుగ నెప్పుడెచ్చట మనము కలిసికొందుము?

చంద్ర——తిరుగ నేల కలిసికొనవలయును?

దేవ——మృతిలోపునఁ దిరుగ మనము కలిసికొనుట సంభవింపనే సంభవింపదా ?

చంద్ర——ఈ లోపున గలిసికొనుటలెంత ? విడిపోవుటలెంత ? గాలిలోని రేణువులకంటె మనము ఘనులముకాము. నాయనా ! నేను పోవుదును. (నిష్క్రమించును.)

దేవ——అమ్మా ! మీ కటాక్షమువలన బ్రతికితిని. అయినను బ్రతికియుండిన సంతోషములేదు. నేను దండ్రిలేనివాఁడను. మీరును నాయనగారును నాయొద్దనుండి నా సేవ నంగీకరించి——

కాత్యా——దేవరాజా ! ఈమాటలేల ? పోనిమ్ము. ఆఁకలిఁ గొనియుంటివి. భుజింతువుగాని రమ్ము.

దేవ——(తనలో) శీఘ్రముగ నడవిదారిఁబట్టి తుదకెట్లయిన నారాష్ట్రమును జేరవలయును. అక్కడ రాష్ట్రగతి యెట్లున్నదో ! మాతల్లిగారి నచ్చట విడిచివచ్చితిని. ఆమె యెట్లున్నదో ! ఎంతదుఃఖపడవచ్చునో!

(ఇద్దఱు నిష్క్రమింతురు)

ఇది ద్వితీయాంకము.

శ్రీ

ప్రా ఠ్యా ము

తృతీయాంకము,

ప్రదేశము—మహారణ్యము – కొండగుహ.

ప్రవేశము—పురుషరూపమున నున్న శారద, భీముఁడు, శత్రుంజయుఁడు, భైరవుఁడు, కేశవుండను నలుగురు దొంగలు, నడుమను గాళికేశ్వరివిగ్రహము.

భీము—బాబూ! మీరొప్పుకొనక తప్పదు.

భైర—భీమన్నా! ఒప్పుకోకపోవునెడల యీబుఱ్ఱ – యీపీఁక – యీతలపండు వెంకటవెంక. తొక్కుడుతొక్కు, లాగివేయనియెడల నాపేరు భైరవన్నగారు కాదని ఒట్టుపెట్టుకో.

శత్రు—కాకపండ్లు తినీగినవనుకో. ఎ. ఎ. (నొక్కులి) అంతే. ఎ. ఎ. చెడఁద్రాఁగి, దొంగ, దొరల వారలేమంచు దండాలుపెట్టు దొరగారికి. దొరగారనగా నెంతవారనుకున్నావు. కాళికమ్మగారి నుంచుకొనుటకుఁ దగినవాఁడు.

కేశ—ఛీ. తుంటమీఁద లెంపలు వేసికో. కాళిమ్మ అనఁగా మనతల్లిరా లంజెగాడుక! ఎక్కువస్కి వచ్చునట్లు చెడఁద్రాగి తగుదునమ్మ యని తగువుకిద్దవచ్చినావా.

శత్రు—ఎ. ఎ (ముష్టిచే కేశవునిఁ బెదరించును)

శార—మిత్రులారా! మీరు నాయందుఁగల దయను సంతసించితిని. కాని నేను మీకుఁ బ్రభువుగా నుండుట కంగీకరింపను.

భీము—అదేందుచేతనో? అదే నాతో మనవి చేసికోవలెనన్న మాట.

భైర—అసంబేమిటో, అసందర్భమేమిటో, అవాకబేమిటో, అకర్యాస్పేమిటో, అరాకదేమిటో, అఁ. అఁ.

శత్రు—హాఁ. ఉండరా. పెద్దవు బయులు దేలినావు. ఎ. ఎ. కొమ్ము లేమఁగులు వంటి ఖమాయిషుదార్లుగా నా మోకాలంతలేవు. ఛూ. శూరుఁడైనవాఁడు త్రాఁగి నప్పుడుతప్ప మరెప్పుడు నోరు తెవనేకూడదు. పెట్టు దండాలుపెట్టు దొరగారికి. ఎ.ఎ.

కేశ—ఓఁ భీమన్నా! నీవు, ఓరి భైరవన్నా నీవు, ఓరి శత్రుంజయా! నీవు, ఓరి కేశవన్నా! నేను, ఈఅయిదుగురము, యీపగిమంది చేయవలసినదేమనఁగా మనదొర పులినోటిలోఁబడిపోయినాఁడు గనుకా—మొదుకినఁబడిన బాటసారిని కొత్తదొరగాఁ జేసికోవలెనని అనుకొన్నాము గనుకా—భీమన్నా! సరిగాఁజెప్పినానా? అరి-అగిగో-అది-పాటలోఁబట్టపోయినప్పుడు కొత్తపాట్ట వచ్చినట్లు వెన్నపూసవంటిమాటచెప్పినానా? కాదన్నవానిని జూలితీసికొని హా. హా. హా. (గట్టిగా నవ్వును)

శార—సోదరులారా! ఊరకుండుఁడు. నేను మీకుఁ బ్రభుత్వమొనర్చు స్థితిలో లేను. గొప్ప యాపదలో నున్నాను.

శత్రు—కల్లు దొరకలేదు కాబోలు. ఏ. ఏ.

శార—ఆగి యేదో మీరు తెలుపనక్కరలేదు. నాకు సెలవిచ్చినయెడల నేను ముందునకు బోవుదును. మీలో నొకరిని బ్రభునిగా జేసికొనుడు.

భీమ—ఆ. వప్పజెప్పినది కాదన్నమాట.

కేశ—బోరా! నీచేతిసోదుగా నమ్మబెట్టు. నీపాదాలతోడు. ఎంతకీవిగా—ఎంతకాలుగా—ఆపాళముగ గంపసిడి గ్రిప్పినట్లు—ఆదే! హె. హె. హె. (నవ్వును)

శత్రు—బోరా! కడుపువిండినప్పుడే అధికారము. ఏ. ఏ. అయిమపాయలకే ఏ. ఏ. గ్రుడ్లు తేలవేసి తొత్తుకొనుకా! ఘూ. ఘూ. నాకాలిక్రింద బలామూరు. పెట్టు దండాలు గొరగాళ్ల.

హైర—నాకదేవుళ్లో గల్లునుక్కుతెంచెగ నిద్రాతిమీద కూర్చుండుమను ఎవనినైననగే తమాషా. హైరావన్న తడాఖా హె. హె. హె. నేను నవ్వినాననగా నేడ్చినాననన్నమాట.

శార—(తనలో) వీరు నన్ను వదలునట్లు లేరు. (ప్రకాశముగా) మిత్రులారా! మీలో మీకు సఖ్య మిప్పుడు కుదురునట్లు లేదు. మీ రింక త్రాగి వదరుదునట్లు మీతో కొన్ని హితవాక్యములు చెప్ప.—

శత్రు—ఆయాంతవాక్యాలలో యేమైనా కల్లున్నదా? అది ముందు చెప్పు.

భీమ—బోరకోటికమూరావురా. ఉక్కిరిబిక్కిరి కొట్టెదరా. బోరా! ఏమిషే యేలాగునో అలాగునంగాని. ఆక్రోవచ్చినంతవరిని జపా.

శార—నాయనలారా! మీ రింక త్రాగుట మానివేయవలయును.

హైర—మానివేయుటకు మానేసిమి. త్రాగివచ్చి కాళ్లకున్న మా పిమ్మటిగొట్టి చెప్పు. మీకంటే ముందు త్రాగినయెడల నేను—హైరవన్న—నాటుట్టునేను నొడుయుడిచెనని వచ్చిన తరువాతగాని మానను.

శత్రు—ఓరి పిచ్చిపెద్దమ్మా! నీకెందుకీ పెద్దమ్మ ముక్కుచివ్వను ఇక్కొక్కలాడి లేదు సలముంటే గా ఘూ. ఘూ. దద్దన్నులు. ఏ. ఏ. తేశాని కప్రస్తు.

శార—మీరు త్రాగుట మానవలెను. మీరు ప్రభువుగానుండుట కంగీకరింపను.

కేశ—బోరా! నీవుకూడ త్రాగరాకుండుయ్యా? నిన్ను వదన్నయెడల మాంతి మీసము గొరిగమ్ముకుపెట్టి గొరిగించి—ఆహా!

భీమ—గొప్పవారికి కల్లు పనికిరాదురా. నాకిక సరాబ్.

శత్రు—కడుపుకల్లులు కడుపునిండునట్టుగాని నాకు నచ్చలేదురా. ఏ. ఏ. ఈతకల్లు—ఒక్కగ్లాసుకాగిన యింతకల్లున్నదే చాలు నాకు మరి కావలదు—ఏ. ఏ. అన్నము దిన్నట్టిరా చలువనుచలువ సంపూర్ణముగా పూర్వనాసన కొట్టదురా. ప్రాణము లేచిరానుండురా.

హైర—ఒక్కొక్కకోటి కొక్కరుచి. ఒక్కొక్కకంటికొక్క మాపు. ఒక్కొక్క బుద్ధికొక కవిత్వము.

భీమ—ఓరీ ఒక్కటిచెప్పు నాలుగొట్టినయెడల గాలికన్నుమిన్ను కానకగావించినంత

ప్రమాణము. ఈబాబు మనఘనుఁడు. ఆయనకాళ్ళమీఁద ఊఁచూపెదఁడు; భైరవన్నా! ఏదీ! నీవుకట్టినపదముపాడు. శత్రుంజయా! నీవేడుపారంభించు. కేశవన్నా! నీవు నవ్వు. నేను నోరు తెఱచుకొని యుందును.

శత్రు—(ఎక్కిలితో ఏడ్చును)

కేశ—(నవ్వును)

అందఱు—(శారదకాళ్ళపైఁబడి) రక్షించు. రక్షించు.

శార—మీరు నాకాళ్ళపైఁ బడవలదు. (లోపల) ఈదినమున మిగులబడలి యుంటిని. ముందునకుఁ బ్రయాణమై పోవఁజాలను. అందువలన నిచ్చట నేయుందును. అదిగాక వీరునన్ను వదలరు. రేపటివఱకు బ్రతికియున్నయెడల నప్పటికర్తవ్యమేదో చూచుకొనవచ్చును. (ప్రకాశముగా) మిత్రులారా! నేను మీకు ప్రభువుగా నిచ్చట నుండుట కంగీకరించితిని. నేనుఁజెప్పినట్లు మీరు వినకతప్పదు.

అందఱు—ఓ. ఓ. సెబాస్. సెబాస్. (చప్పట్లు)

శార—కాని నాయిష్టమువచ్చినప్పుడు నేను పోవుదును.

భీమ—దానికేమితేవోర! ఇక్కడికీలుగుకల్లు రుచిమరగిన తరువాతమాత్రము జీవాలతో నిగుహంగాటి పోఁగలవఁటయ్యా.

శార—నేను గొంచెమలసియున్నాను. ఆచెట్టుక్రింద శయనింతును. మీరిప్పుడేమి జేయుదురు.

కేశ—పందిమాంసమో, పిట్టమాంసమో కల్లులో నంజుకొనుటకుఁ దీసికొని వత్తుము. (శారద నిష్క్రమించును)

భీమ—ఈనాఁటిన మనకు మంచి లాభము కలుగవలెనని కాళికమ్మను పదము పాడవలెను. భైరవన్నకవీ! ఏదీ నీవుకట్టినకైతము గట్టిగ నేవ్వరా.

అందఱు—(పాడుదురు)

పదము - నాదనామక్రియ - ఆది.

కరుణించుకాళమ్మతల్లి, మాకుగడుపులునిండఁగ గల్లిమ్ముతల్లీ ॥కరుణి॥
చల్లగరక్షించుతల్లీ, రాతిరిచద్దన్నముకంటెను చలువైనతల్లీ ॥కరుణిం॥
పగవారిఁజంపుముతల్లీ, మంచికోడికత్తికంటె పదనైనతల్లీ॥కరుణిం॥
బాటసారులతలఁగొట్టి, పైసాహరియించువిద్దెలో పాండిత్యమిమ్ము॥కరు॥
కవులలోపల భైరవన్న, కవిఁగట్టననాము తాడికల్లువంటికవిత॥కరుణిం॥
కాళికమ్మతల్లీకీజయా. కల్లుకుండకూ జయా.

భీమ—అమ్మవారు ప్రత్యక్షదేవతరా. మీసిగలు దరుగా; పాట నోటివెంట పైటపడుసరికి బాటసారి కంటబడినాఁడురా; వహవ్వా! ఆడిగో! అటు.

భైర—ఏఁడీ? ఏఁడీ?

భీమ—అదిగో గ్రుడ్డిపెద్దమ్మ—కడిమిచెట్టుక్రింద నిలువఁబడి యటునిటు చూచుచున్నాఁడు.

శేఖ—సరి—సరి—ఇకఁ జప్పుడు వలదు. నే నిక్కడ నుందును. మీరు తలకొక దిక్కునకుఁ బొండు. ఓరి శత్రుంజయా! నీవు కైపు వదలినదా లేదా? కైపున్నంతసేపు నేతికి బింకముండదుసుమా—వానిని గట్టిగఁ బట్టుకొనవలెను.

శత్రు—అద్దే—ఇప్పటి కల్లుకొల్లఁ మునుపటి కైపుసాగను లేదురా—ఒక్కసారి బుస్సుమని దిగజారి పోవును—అదికాక కైపనునది సాఁగుబడిలో నున్నది.

భైర—అదిగాక పైస చేతిలోఁ బడుసరికి పిచ్చిరయ్యె యెగిరిపోవునుగదా—కైపు లెక్కరయ్యె; కర్మము చాలక యొక్కలెంపకాయ వాఁడు గొట్టుసరి కన్నికైపు లుడాయించును.

శత్రుం—గూ—కైతము చెప్పవాఁడెప్పుడు పిటికి పెద్దమ్మయని యొట్టుపెట్టుకొనుచును ముగ్గురమున్నాముకదా—ఒక్కఁడు లెంపకాయకొట్టు లేమి.

శేఖ—అతఁడిట్లు వచ్చుచున్నాఁడు-మీరు పొండు. (ముగ్గురు నిష్క్రమింతురు)

(దేవరాజు బ్రాహ్మణవేషముసఁ బ్రవేశించును.)

దేవ—మహారణ్యమున నెన్నిపగళ్ళు తిరిగితినో, యెన్నిరాత్రులు తిరిగితినో లెక్క లేకుండెనున్నది. ఇచ్చట సస్యభాగము మిగులఁ బలుచనగా నున్నది—నేలపై గడ్డియైన దట్టముగాలేదు—సెకదా—అచ్చటచ్చట మాడియున్నది. అడవి జంతువులు కూడ బహు విరళముగా నున్నట్లున్నవి. అహాహా!

గీ. నవ్యసుందర వృక్షముల్ । నఱికివైచి
బహువిచిత్రంపు జీవముల్ । భంగపఱచి
తనదుసౌఖ్యంబునకుఁ గొన్ని । తావులందు
చాలపేరైన లేకుండఁ । జంపె నరుఁడు
పచ్చికలమిసమిసఁబట్టి । పసులజాడ
వృక్షసాంద్రత్వమును బట్టి । పక్షిజాడ
మేలు నెలవులస్థితిఁబట్టి । మెకపుజాడ
పాదుదలఁబట్టి నరుజాడఁ । జూడఁదగును.
అగ్నిగాలినచోటైన । నంకురించు
కత్తివేటైనఁ జిగురించు । గాని నరుఁడు
కాలిడినచోటు స్థిరముగాఁ । గాలిపోవు
సృష్టిసౌందర్యమారక । శ్రేష్ఠుఁడతఁడు.

[illegible] యటులైనగా స్వజాతిహత్యలో సహజపండితాగ్రగణ్యుఁడు. పాములకు లేనికోపము, కోడిపుంజులకు లేని క్రోధము, శార్దూలములకు లేని క్రౌర్యము,

నడుములకులేని పట్టువల వానికున్నని. అదిగాక యన్నిజంతువులను మించిన మాయ యున్నది. హా—కల్యాణమున కాహ్వానములేమి? కౌతికపకములేమి. హాతండ్రీ! శౌర్యరాశీ! నీవుపరలోకమున కేగితివి. నన్ను నీ వెంటరానిచ్చితివి కావు. తల్లిగా రెట్లున్నారో తెలియదు. హాహా! ఎంతదుర్గతిపట్టినది!

కేశ—(ఎదుటఁ గత్తి భుజముమీఁదనుండుకొని నిలువఁబడును)

దేవ—ఓయయ్యా! నీవెవఁడవు? మాటలాడవేమి? నీ వెవఁడవు? ఎందులకు నాయొద్దకువచ్చినావు?

కేశ—నే నెవఁడనైన నీకేమి? నీతో సంబంధమునకు రాలేదు. మాకుఁ గావలసినది కాను—నీయొద్ద నేమున్నదో బుద్ధికలిగి యిటుపెట్టు—లేనియెడల నిదిగో కత్తి—గాడిదెనైనఁ జంపుటకుఁ జాలియున్నది.

దేవ—నాయనా! అడుగకుండ నే నొకనికిఁ గాసీయవలసినవాఁడను. అడిగిన తరువాతనైన నీయఁదగినది కాదా! అందులో నీయకుండినయెడల తలఁ బగులఁగొట్టెదనని బెదరించిన తరువాతనైన నెవరు లక్ష్యముచేసినను చేయకున్నను నీయవలసినదేకదా—కాని నీకీయఁదగినది నాయొద్ద నేమియు లేదు. వ్యర్థాశుఁడవై నీవు మరలిపోవలసివచ్చును గదా యని విచారించుచున్నాను. లేదనుట యలవాటులేని నానోటను లేదనుమాటను దిరుగననిపింపకపొమ్ము.

కేశ—నీప్రాణములుచ్చుకొనకుండ నేను బోవువాఁడనుగాను. లేనిపోని వెట్టిచదువులు చదువక—తెగసాగక—యున్నదేదో యీవలఁ బెట్టు. ఇదిగో గద—నీవంటివారితలల నెన్నో పొడిచేసినది. పిడుగుపాటునకైన వెనుకపాటున్నదికాని దీనికిఁ దిరుగలేదు—ఒక్క వ్రేటు పదునారు తునుకలు. హా. హా. (కత్తిత్రిప్పును)

దేవ—(నవ్వుచు) నావంటివారి తలలనెన్నో పొడిచేసినదంటివి. అసత్యము—నీవంటివానితలను నేనుగొట్టియుండలేదు. నావంటివాని తలను నీవుగొట్టియుండవు. లేనిపోనిమాటలాడక నీదారిని నీవుపొమ్ము.

కేశ—నెత్తిమీఁదగుడ్డ అక్కడఁబెట్టు—తొడుగుకొన్న అంగరఖు అక్కడఁబెట్టు—అదిగో—అదిగో—లేదు చేతి కీయవు లరచెదవా—దొంగ మాటలాడెదవా—వ్రేలిని బంగారపుచుట్టున్నదే పీసియిచ్చెదవా చంపనా? (కత్తియెత్తును.)

దేవ—ఈయుంగరము నాదికాదు. నేనీయఁదగినది నాయొద్ద నేదియు లేదంటిని. నే నసత్యమాడలేను.

కేశ—(దేవరాజు చేయిపట్టుకొని యుంగరము లాగికొనఁబోవును)

దేవ—పో. పో. దూరముగఁబో—బ్రతికియుండుట కిష్టము లేదా యేమి?

కేశ—నాకుగాదు—నీకు ఇకఁజావు. (కత్తియెత్తి నెత్తినిఁగొట్టును)

దేవ—(తప్పించుకొని, కత్తిలాగుకొని) నీ వొక్కఁడవు నన్నుఁ గొట్టఁజాలవు. నీ కత్తి నీకిచ్చెదను. ఇష్టమైన బుద్ధికలిగి పొమ్ము.

కేశ—(ఈలవేయును)

దేవ—నీవారిని బిలుచుచున్నావా?

కేశ—పిలువకమానుదునా—నిన్ను ముక్కలక్రింద గోయింపకూరకుందునా—కట్టెలాగుకొంటివా—హుఁ—హుఁ (అని మీదికివచ్చును.)

(భీమన్న, భైరవన్న ప్రవేశింతురు.)

కేశ—ఓరీ! నీవు జుట్టుపట్టుకొని గుంజు—నీవు గుండెలలో గ్రుద్దుము. చూచెదరేమి?

భీమ—(అపవారించి) కేశవన్నా! రాకపయుమైన నెదురెత్తుగావచ్చినదాయేమి? కొంచెము పకడుగా నున్నట్లున్న దేమి?

భైర—(అపవారించి) అసలు నాకువిశదమైనదికాదు-చాపనవాని కీనిలబాటేమి? ఈ మొరాయింపేమి? ఈ బింకమేమి? నాకు సందేహముగా నున్నది. కత్తిగాని చిన్న తుపాకిగాని చొక్కాచాటున లేదుగద—కొంచెము నిదానింతము.

కేశ—(అప) ఛీ-పితికిపందా-నీకట్టు నాకిమ్ము-(భైరవన్న కట్టుదీసికొనును)

దేవ—అదిగో నన్ను కొట్టుటకు గాంబోలు కట్టువిప్పికొనుచున్నావు. నామాట విని కొట్టకుము-నీవు కొట్టినయెడల దిరుగ నిన్ను కొట్టవలసి వచ్చును. అది నాకిష్టము గాదు-దురభ్యాసమునకో, కడుపు కక్కుర్తిచేతనో మీరీవృత్తినవలంబించినారు. న్యాయమైన జీవన మున్నయెడల మీరిట్టి హేయమైన పనిని జేయరు.

భైర—తమ్ముడా! నీవు మాటలాడుట నేను మాటలాడెదను—అయ్యా! దొంగవృత్తి నీచమనుచున్నావు. దొరవృత్తి ఘనము గాంబోలు. మేమొక్కనిసొత్తే హరింతుము గాని దొరలు—బాబులు—నిక్షేపరాయులు—ప్రజలందఱు ధనమొక్కమాటే హరింతురు. మేమొక్కనికొంపఁ గాల్చుసరికి దొరలు దేశాలు బూడిదజేయుదురు—మేమొక్కనిగొంతుక నొక్కుసరికి జాతుల జాతుల గొంతుకలన్నియు దొరలు నొక్కుదురు. దొరల దొంగతనాలముందు మాదొంగతనాలెంత! న్యాయమైన జీవనమఁట!—దొంగతనమే న్యాయము—ప్రపంచమువు బొంగరము దొంగతనపు జాలిమూలముగాఁ దిరుగుచున్నది. హే-హ్హే-హ్హే. (అప) కేశవన్నా! సరిగాఁ జెప్పినానా-తూలేమిలేదుగద-కైపు దిగినతరువాతమాత్రము బుఱ్ఱగుంజునకు నాకవిత్వమునకు భేదము బ్రహ్మదేవుఁడు తీయలేఁడు.

కేశ—(అప) బుఱ్ఱలుపగులుటకుసిద్ధముగానుండిమెత్తుకొనుచుండఁగా బుఱ్ఱగుంజు కవిత్వమని యేడ్చెదవేమిరా, నీకవిత్వము కాలిపోను (ప్రకాశముగా) అయ్యా! మమ్ము తప్పించుకొనిపోవుట నీతరముకాదు. నిన్ను బుట్టించిన బ్రహ్మదేవుని తరముకాదు—తెగసాగక యీయుంగరమిక్కడపెట్టు—పెట్టు పెట్టుమనకుంటే—పెట్టుమనగాను.

(మీఁదికి వచ్చును)

దేవ—అక్కడనే యాగు. ఈయుంగరము మాగురువుగారిది. నాప్రాణములు దీసికొనకుండ దీనిని మీరు దీసికొనలేరు.

భైర—అంతకంటె నేమియు సొత్తులేకుండ నేల ప్రయాణమైతివని పొడుపొడు. వట్టిచేతు లాడించుకొని వచ్చినయెడల మావంటివారి మర్యాద లెట్లుజరుగుననుకొంటివి? మా కేమి మళ్ళా, మాన్యాలా? పదిమంది బాటసారుల సంచిదులుపైనఁగాని యొక్క

పూట సాపాటులేదుకదా? మేమేమి పస్తుండుమనుకొంటివా? భాగ్యవంతులవలె మా కేమి తినలేని రోగాలనుకొన్నావా?

కేశ—ఆయుంగర మిచ్చెదవా లేదా? ఇదిగో వేయుచున్నాను. (కత్తి త్రిప్పును)

భీమ—చూచెదవేమి, కానీ!

కేశ—(దేవరాజు నెత్తిపైఁ గొట్టును.)

దేవ—(తనకత్తిచే నాదెబ్బ నాపుకొనును.) మఱియొకసారి చెప్పుచున్నాను. మీరు బుద్ధిగలిగి పొండు. మీకు ధనమిచ్చి సంతోషపెట్టలేకపోయితినని విచారించుచున్న నన్ను మిమ్ము హింసించునట్లుకూడఁ జేసికొనకుఁడు.

భీమ—నీ విచ్చుట, మేము పుచ్చుకొనుటా? మేమేమి బాపనముండా కొడుకుల మనుకొన్నావా? జబర్దస్తీని పుచ్చుకొందుము. తమ్ముఁడా! రా!

కేశ—భైర—(కలిసి దేవరాజుపైఁ బడుదురు.)

దేవ—(వారినిద్దఱను చెరియొక గ్రుద్దుగ్రుద్ది, నేలఁబడఁగొట్టును.)

భీమ—కేశ—హా! హా! (నేలవ్రాలుదురు.)

భైర—(తనలో) అయ్యో! దున్నపోతులవంటి ముండకొడుకులు నేలఁబడినారు. నేనొక్కఁడ నేమిచేయఁగలను. ఆయొక్కళ్ళతొత్తుకొడుకు కక్కుఁడుఁ గనఁబడఁడే!

దేవ—అబ్బీ! నీ కేమియు భయములేదు. వారు చచ్చిపోలేదు. మీకు హాని చేయుటకు వచ్చినవాఁడను గాను. మీ వలన హానిఁ బొందువాఁడను గాను. నే నడిగిన యంశములు మాత్రము సరిగా నీవు చెప్పకుండినయెడల నీప్రాణములు దక్కవు. నీవింతకు ముందు దొంగతనమని దొరతనమని మంచి యుపన్యాస మిచ్చితివి. నీవు బుద్ధిమంతుఁడవు. ఇచ్చటికి భట్టికులమువారిరాజ్య మెంతదూరమున నున్నది?

భైర—దాదాపుగాఁ బదియామడల దూరమున్నది. నీ వక్కడకుఁ బోవలయునా యేమి?

దేవ—అవును.

భైర—అక్కడి కిప్పుడెందులకు? ఆరాజు, రాజుకొడుకు పెండ్లికి వరాహపురమునకుఁ బోయినారు. అక్కడకుఁ బోయిన నెడల నేమైనఁ దొరకఁగలదు. ఏవో కొన్ని కింవదంతు లున్నవికాని, అవి నిజమని నేను నమ్మను.

దేవ—మీరున్న యీస్థలము భట్టిరాజ్యములోనిదా? వరాహపురపు రాజ్యములోనిదా?

భైర—దేనిలోనిది కాదు. ఇది మా సొంతరాజ్యము. మమ్ము నొక్కివేయవలయునని యెన్నిరాజ్యాలవారో తంటాలు పడినారు. మేము వారి కందలేదు.

దేవ—(తనలో) ఇట్టి దొంగలున్నారని నేను కర్ణాకర్ణికగ వినియుంటిని. (ప్రకాశము) అబ్బీ! సొంతరాజ్యమనఁగ నాకుఁ దెలియలేదు.

భైర—మాకును రాజు, కోట, పంతులు, పండితులు, పక్కాలు, సంగీతపాటకులు, కవులు, గాడిదెలు, కాళికమ్మ, కల్లుపాక, అన్నియు నున్నవి. అన్ని వ్యవహారాలు, క్రమము తప్పక యన్నమాటకాని జరుగుచునే యున్నవి. ఎక్కడికి-చిన్నకుఁ

చిన్న, పెద్దఁబెద్ద, రథపుచక్రము తిరిగినదే, రాట్నపుఁజక్రము తిరిగినదే! అదిచక్రమే! యిది చక్రమే. అలాగే గౌరవానికి, మర్యాదకు నన్ని రాజ్యము లొకటే?

దేవ—అబ్బీ! నీవు చదువుకొంటివా?

భైర—చదువుకొన్న యెడలఁ గవిత్వములో నెందులకుఁ దిగుదును? మాలోఁ గొందఱు చదువువచ్చినవారున్నారు. కాని యందఱు మూగవారు. అందువలననైనఁ జేగ సేయలేదు. వారితో బాధలు పడలేక—

దేవ—మీరందఱెందఱున్నారు?

భైర—రాదాపుగా నాలుగువందల జనమున్నాము. అయ్యా! నేను చెప్పిన మాటలు వారికి వినఁబడి యుండవు కద?

దేవ—వినఁబడవు. నీవు చెప్పినట్లు వారితో నేను జెప్పను. నీ కాసందేహ మక్కఱలేదు.

భైర—నిన్నుఁ జూడగానే కవిత్వపుఁ బసిచేత మీ గొప్పతనమును గనిపెట్టినాను.

దేవ—(తనలో) నే నొక్కఁడను. మీ రనేకులున్నారు. నా హత్యకు సందేహించువారు కారు. ఇంకను మా రాజ్యము పదియామడ యున్నదఁట! కష్టమోర్చినవారి యామడ సుమమారికి రెండామడలు. ఇదివరకే నుక్కిలి యలసియున్నాను. కావునఁ గలహము మాని వీరికి వశుఁడనై వీరి రాజానుజూచి యాతనియొక్క నొక్క గుఱ్ఱమునడిగి పుచ్చుకొని మా యూరు చేరవలెను. (ప్రకాశముగా) అబ్బీ! ఆకుంటలోని నీళ్ళ దోసిటితోఁ దెచ్చి వారి మొగమునఁ జల్లుము.

భైర—(అటు చేయును)

భీమ—కేశ—(లేతురు.)

భైర—(వారి పట్టుకొని) నాయనలారా! తొందరలేదు. ఒక్కనిముసము సంబాళించుకొనుఁడు.

కేశ—పెద్దమ్మ! నీవొక్క వ్రేటు వేయలేకపోయినావా? ఇంతసేపు బ్రతికి యుండి నీ వేమి చేయుచున్నావు? ఆకల్లుతిత్తిగాడిదకొడు కేడీ?

భీమ—మనము ముగ్గురము మోటత్రోపుగా మీదఁబడుదము. ఊ—కాని—ఊ—కాని.

భీమ—భైర—కేశ—జయా! కాళికమ్మతల్లీ! జయదుర్గమ్మతల్లీ!

(దేవరాజు మీఁదఁ బడుదురు.)

దేవ—ఇదిగో నాచేతికత్తి నావల బారవైచెదను. మీరు నన్ను గొట్టకుఁడు. వశుఁడైనవాని నేలకొట్టుదురు.

భీమ—ఈ బుద్ధి వెనుకనే యేలరాకూడదు! (కొట్టును.)

కేశ—హు—ఏమనుకొంటివో? పిడుగులు గురిపింతును. కొండలు పిండిచేయుదును. (గ్రుద్దును)

భీమ—కట్టు. చేతులు విఱిచికట్టు. (దేవరాజు భుజములు కట్టివేయుదురు)

దేవ—సరే; కట్టితిరి. బాగుగనే యున్నది. ఇటుపిమ్మట నన్నేమి చేయఁదలఁచినారు.

కేశ—కాళికమ్మకు బలి నిచ్చెదము.

భీమ—సెబాస్! మనకుఁ గ్రొత్తరాజు వచ్చినందుల కుత్సవముగా నుండును.

దేవ—(తనలో) గుఱ్ఱమును, దారికాపువాని నొకనిని వీరిరాజు నడుగఁదలఁచి వీరికిట్లు బుద్ధిపూర్వకముగాఁ జిక్కుకొంటిని. ఇది బుద్ధిలేని పనియేమో! గుఱ్ఱములేకున్న యెడలఁ గుంటుకొనుచునో దేకుకొనుచునో యెప్పటికో యొకప్పటి కిల్లు చేరుకొందునుగాని గుఱ్ఱముకొఱ కిట్లు జేయుటవలన బ్రాణమునకే మోసము వచ్చునేమో! ప్రాణము పోయినయెడలఁ దండ్రిగారియాజ్ఞ నెట్లు నిర్వహించుకొనఁగలను. అయినను ఆత్మరక్షణకై మొలను బాకున్నదిగదా? పోనీ, వీరికిఁ జిక్కకుండఁ బోవలెనన్న నాతరముకాదే? ఎంతసేపని యెందఱితోనని పోరాడఁగలను. ఎన్నిరోజులనుండి నిద్రాహారములు లేవో యెఱుఁగను. ఇట్టి స్థితిలో నిటకుంట నేమిచేయవలసినది? ఏమో?

గీ. మంచిచెడ్డలఁ గొంతయో । జించి యేదొ
పద్ధతినిబూని భాగ్యదే । వతకుఁ దుదకు
వదలవలెఁగాని యెపుడదే । పనిగ మొదను
చింపుకొని త్రొక్కులాటలఁ । జెందఁదగునె
ఏదియెటువచ్చునో బుద్ధి । కెఱుకపడునె
ఎఱిఁగియుండియు నట్లను । ష్ఠింపఁదరమె
ఎఱుఁగుదుము మంచిదెదో యాచ । రించినామె
ఎఱుఁగుదుము చెడ్డదెదో త్యజి । యించినామె
అంతిపురిఁ బెండ్లికొడుకు కేడ । నడిచి నిప్పు
డిచటికాళికి వేటపోఁ । తేడ నకట
వింతభాగ్యదేవతగంగ । వెఱ్ఱులందు
నుడిఁబడుచుఁ గొట్టుకొనిపోవు । బుడమియంత.

భీమ—పద. పద. అమ్మవారిగుడికి—(లాగును)

(నేపథ్యమున)

నేను రానంపనే యమ్మవారిగుడికా— (శత్రుంజయుడు ప్రవేశించును.)

భీమ—ఓరి నీ గొంటుక గొయ్యా—ఇంతవఱ కెక్కడనుంటివి?

శత్రుం—ఒకనివిరాఁడ ముగ్గుఱు కలియఁబడుటయు వగతనమునకుఁ గానిపనియై నప్పుడు నేనుగూడ నేమియు పెట్టుకొని రావలసినది! చాలు—చాలు—ఈమాత్రపుఁబని కింతగఁ జెప్పుకొంటిరి.

కేశ—సరే! మాకు శౌర్యములేదు. పోనీ; కాని, నీవు ముందుగాఁ బరుగెత్తి

మనరాజునొద్దకుంబోయి "శౌర్యముగల బాటసారి యొకఁడు దొరకినాఁడు; బ్రాహ్మణుఁడువలె నున్నాఁడు. ఆతనిని బట్టుకొనుట మిగులఁ గష్టమైనది. కాళికమ్మవారి కాతనిని బలియిచ్చుటకు నిశ్చయించుకొన్నాము. మీసెలవు కావలెను" అని చెప్పి సెలవిచ్చినట్లు లేదైన నానవాలు తెమ్ము—పొమ్ము—(శత్రుంజయుడు నిష్క్రమించును)

భీమ—ఇదిగో! మేమీలోపల నితనిని గుడియొద్దకుఁ దీసికొని పోవుదుము—అక్కడ నీవు మమ్ము గలిసికొనుము. వినఁబడినదా?

(నేపథ్యమున) అదే!

కేశ—(అప) భీమన్నా! భైరవన్నా! ఒక్కనిని బట్టుకొనుటకు ముగ్గురముఁ జావు తెంపులైనవి. అందులో బ్రాహ్మణుని బట్టుకొనలేకపోవుట వంశానికంతకు నప్రతిష్ఠకాదా—ఈకల్లుమూలమున మనమిట్లుపాడైతిమిసుమా, మానినయెడలమంచిదేమో.

భీమ—(అప, భైరవునితో) ఏవేమి యాలోచించుచున్నట్లున్నావు!

భైర—(అప) బలికంటె గాలపుసిడియాడినయెడల కవిత్వమున కెక్కువ రంగుగా నుండునేమో యని చూచుచున్నాను-అదిగో! అమ్మవారిగుడి—జయా — కాళికమ్మ తల్లికి జయా—

(తెరయెత్తగ వెనుక కాళికమ్మ గుడి.)

అందఱు—జయా, కాళికమ్మకు జయా—

భీమ—బలిపోతునకుఁ బూలదండలుగట్టి పసపురాయుము.

కేశ—(అట్లు చేయును)

భీమ—భైరవన్నా! నీవు వేటకత్తిని చాఁపరాతిమీఁద నూరి రవంత పసపును, కుంకుమమును దానిమీఁదఁ బూజచేయుము.

భైర—(అట్లుచేయును)

భీమ—బాపనయ్యా! ఈ రాతిమీఁద నమ్మవారివంక మొగము పెట్టుకొని కూర్చుండుము.

దేవ—(అట్లు చేయును)

భైర—సోదరులారా! ఇతనిని జంపినందువలన మనకు లాభమేమి?

కేశ—నీవు కవిత్వము చెప్పినందువలన మాకు లాభమేమి?

భైర—మీకు లాభము లేకపోయినను లోకమునకు ముందు లాభించును. అసంగతి నాకుఁ దెలియునులే. దానికి దీనికి సాటి వచ్చితివేమి? బాపనయ్యా! ఒక్కమాట. ఈయుంగరముకొఱకుగదా యింతతగవు. అది మాకిచ్చి నీదారి నీవు పోరాదటయ్యా?

దేవ—నే నిప్పుడిచ్చుట యెందులకు? నాతల తెగినతరువాత మీరే తీసికొనవచ్చును. ఇంతలోఁ దొందరయేల?

కేశ—చూచితివాపట్టు-తేరాకత్తి- (కత్తిపుచ్చుకొనును)

దేవ—నన్నుఁ జంపుటకు మీరాజునెలవేది? అదిరాకున్నఁ గత్తియెత్తినయెడల మీ ముగ్గురు నుకాకే పోవుదురో నింతలో నీకత్తితోడనే నఱకెదను జాగ్రత్త.

శత్రుం—(ప్రవేశించును) ఇదిగో వచ్చుచున్నాను. ఆఁగుఁడని రాజుగారు మనవి చేయుచున్నారు.

భీమ—ఓ మొగము! సెలవిచ్చినా రనరా.

కేళ—ఆయనను రమ్మని చెప్పితివాయేమి ? బలికాలమందు రాజుగారు వచ్చుట యాచారములేదే—వారిసెలవు మాత్రమే యాచారముకదా !

శత్రుం—క్రొత్తరాజుగనుక మొదట నన్నియు స్వయముగానే చూచుకొనవల యునని దేవులాడుచున్నాఁడు.

దేవ—

సీ. మహిమస్వరూపోగ్ర । మాంసభోజనరక్త
జాతప్రవాహ సం । ప్రీత, మాత !
జ్వాలాసముజ్జ్వల । చ్చండనేత్రత్రయా
భీకరవదన సం । స్ఫీత, మాత !
ప్రబలదంష్ట్రాంకూర । బహుళసౌదామనీ
పుంజలగాత్రజీ । మూత, మాత !
ప్రమథాధిపతితాండ । వప్రహాసక ఘోర
సారసంగీతని । ష్ణాత, మాత !
శీతభూధరరాజ సం । భూత, మాత !
ఘనదయాపుష్ట భక్త సం । ఘాత, మాత !
పుత్రసుతశౌర్యరక్షణ । ఖ్యాత, మాత !
పాహి మాంపాహి పాహిమాం । పాహి పాహి.

(శారద ప్రవేశించును)

శార—(తీవ్రముగా) ఆఁ ఆఁ, ఎవరది? ఎవరది? ఎవరిదాకంఠధ్వని ? భటులారా! మీరు దూరముగఁ బొండు. (వారు నిష్క్రమింతురు)

నాయనా! దేవరాజా! ఏమీ? ఒక్కఁడవేవచ్చితివేమి ? అయ్యో! అయ్యో—(గడ్డము పైకెత్తిపట్టుకొని) నాయనా మాటలాడవేమి ? మీరంద్రిగాదేరి ? నాయనా! అట్లు కన్నీరు పెట్టుకొందువేమి? మీనాయనగారు సుఖముగా లేరా? ఏమిమునిఁగిన దోయి నాయనా! (ఏడ్చును.)

దేవ—అమ్మా—అమ్మా (ఏడ్చును)

శార—హా ప్రాణనాథా—(మూర్ఛిల్లిపడును.)

దేవ—హా తండ్రీ! — హా సుగుణసముద్రా!—హా అదిత్యప్రతాపా! హు-హు-మోసముచేసి నన్నా పాపాత్ముఁడు హరింపఁగలిగెనుగాని బహిరంగయుద్ధమున నిన్నెవ్వఁడు తాకఁగలఁడు.

శార—(తలయెత్తి) ఏమంటివి ? ఏమంటివి ? మోసమా ? హా ప్రాణనాథా! నిన్నుఁగూర్చి యెంతమాట వినుటకు బ్రదికియుంటిని. హా! పరమేశ్వరా!

(తిరుగ నేల వ్రాలును.)

దేవ—అమ్మా!_ఆశ్వాసిల్లుము—తల్లీ!_ఆశ్వాసిల్లుము.

శార—నాయనా! మోసమంటివి. నాప్రాణములు పోకమును పామోసమున కేమి కారణమో నాచెవినివైచెదవా ?

దేవ—మోసమునకుఁ గారణమును నేనే. నా మాయపెండ్లియే యాతనిమరణమును దెచ్చెను. పెండ్లి పెండ్లియని మమ్మిట్లు పిలిపించి యా కటికవాఁ డండఅగోరయను కోయించినాఁడు. ప్రాణములు దక్కించుకొనక తప్పదని బలాత్కారమునఁ దండ్రిగారి చేత సంఘమరణశాలనుండి పైకిఁ ద్రోసివేయఁబడి యొక బ్రాహ్మణగృహమును బ్రవేశించి బ్రాహ్మణవేషమును ధరించి యాదంపతులచేఁ బుత్రునివలె నాదరింపఁబడి స్వరాష్ట్రమునకుఁ బోవలయునని యెంచి యిట్లువచ్చుచుండఁగా, అమ్మా! అమ్మా! నీవేమి చెప్పఁబోవుచున్నావు ?

శార—నీతండ్రిగారచ్చట మోసమున నెట్లు హరింపఁబడిరో నీ రాష్ట్రముగూడ నిచ్చట నట్లే హరింపఁబడినది నాయనా.

దేవ—రాష్ట్రముగూడఁ బోయినదా? పోనీ, యేమిచేయఁగలము! తండ్రిగారి కంటె నది యెక్కువది కాదుగదా! బ్రతికియుండినయెడలఁ దిరిగి రాష్ట్రము రావచ్చును గాని తండ్రిగారు వత్తురా? పెండ్లి వంశవృద్ధికై యుండ నాకు వంశనాశనమునకైనది. కాని నారాజ్య మెట్లపహరింపఁబడినది ?

శార—ఆ దిక్కుమాలిన పెండ్లి రాత్రియే నాయనా! కోటను ముట్టడివైచి నిదురించుచున్న సేనాధిపతుల నాచండాలుఁడే చంపించినాఁడు. నేను నొక్కదాసియును పురుషవేషములతో గుఱ్ఱములెక్కి పారిపోయితిమి. దాసియు గుఱ్ఱములు దారిలో మృతినందెను. నే నీ యుదయమున నీ యిటకుఁ జేరితిని. అక్కడ భర్తగారు పరలోకగతులు కాగా నిక్కడ స్వరాష్ట్రము శత్రువులపాలు కాఁగఁ గన్నకొడుకును గాళికకు బలినిచ్చుటకై దొంగలకు నేనిట్లు ప్రభుత్వమేడ్చుచున్నానురా తండ్రీ.

(ఏడ్చి మూర్ఛిల్లును)

దేవ— అమ్మా! నిముసనిముసమునకు మూర్ఛిల్లి కొయ్యఁబారుచున్నావు. అమ్మా—అమ్మా—పలుకవేమి? (తనలో) మాయమ్మ కీ దుఃఖమువలన మృతినొందుట నిశ్చయము—నేనింకఁ దల్లిలేనివాఁడనుగూడఁ గావలసియున్నది. దానిలోఁ గష్టపూర్తియగునో మఱి యింక నేమైన నున్నదో—ఇఁక నేనుఁ జావవలయునుగాని చావఁదగినవారు నాకింక నెవ్వరున్నారు. అంతఃపురములో హంసతూలికాతల్పమున దాసీకాపరామర్శితపాదజలజయగుచుఁ బవళింపవలసిన రాజ్ఞీమణి నట్టడవిలో దొంగలకోనలో ననాథయై నేలపైఁబడి యున్నది. సుఖపెట్టవలసిన నింత వయస్సుగల కొడుకునైన నేను బ్రతికియుండఁగానే యీమె కీదురవస్థ వచ్చినది. హా—హతవిధీ—నీచర్యలకద్దేమున్నది. నీవొకదారి, పద్ధతి ననుసరించిపోయెదవా—కాక నిరంకుశప్రభుఁడను సామెతను పండెదవు

క్రేటుగా వెళ్ళువానిచేతి విసరుగాఁ బోయెదవా—హా! భగవంతుడా! ఈమె క్షత్రియ కాంతగదా—మహాభిమానధనకదా—ఎంతకష్టము గనికదా—అట్టి గాంధిమహారాజ్ఞిని నరహత్యావృత్తిగాఁగల దొంగలనడుమను మహారణ్యమధ్యమునఁ బారవైచితివే—ఈమె యందే తప్పుఁగనిపెట్టి యిట్లుచేసితివి! ఇంత యవమానస్థితిలోని కీడ్పఁబడఁజాలినవాఁడవు ముందంతయూహమెగా నేలపుట్టించితివి? అనుకలిమ్యునప్పుడు, ...ననప్పుడు, కానంత వంశగౌరవమును జూచెనకుఁ లేదా. సామాన్యబుద్ధియు నట్టిదైన భూలోకరాజులే యట్లు చూతురే—స్వల్పుఁడైన నీకీ యసంబద్ధచర్యఁ జేసినా—శ్రీ. శ్రీ. చెప్పఁబూనము ఎలాఁబడుచున్నాను కాఁబోలు—ఇట్టిపల్లిని, నిట్టిపుత్రుని నిచ్చిన నన్ను నాకాశ్వాసము నను సమావేశమొనర్చిన పరమాత్ముఁడే కనిపెట్టుఁడుకదా. ...కదా. అతఁ డేమి యూహించెనో. కాని (ప్రకాశముగా) అమ్మా-అమ్మా—కొంచెమాగిపిల్లుము.

శార—కొంచెముగా నేమి, పూర్తిగనే యూడిల్లుదును నాయనా!

దేవ—(గడ్డముపట్టుకొని) తల్లీ! చెప్పినమాట విని యూరడిల్లుము. నీవు కంట నీరు పెట్టుకొనుచుండఁగా నేను జూడలేను. నాకడుపు దహించుకొనిపోవుచున్నది. నాబాధను నివృత్తిచేయుటకైన నీవు విచారింపవలదు.

శార—నాయనా! నీవఁటిగా చెప్పనక్కఱలేదు—నేనిఁకఁ గన్నీరు పెట్టుకొన నులే. మీనాయనగారు కడసారిదశలో నీకేమైన నానతిచ్చిరా?

దేవ—రెండాజ్ఞ లిచ్చినారు—మొదటిది వరాహరాజు హృదయరక్తముతోఁ దనకుఁ దర్పణమిమ్మని—రెండవది తల్లిగారిని భక్తితోఁ బూజించుచుండవలెనని.

శార—ఆరాజాధము నీవెట్లు చంపఁదలఁచితివి?

దేవ—నారాష్ట్రమున్నదికదా; అక్కడకుఁబోయి యెట్లో ప్రయత్నము చేయ వలయునని యూహించితిని. అదికూడఁ బోయినదని యిప్పుడు తెలియుటచేత మనస్సు తపానునందు సముద్రమధ్యమందలి యోడవలె—

శార—నాయనా! ఇంతనిరుపాధికుఁడవైన నీ వంత కార్యమెట్లొనర్పఁగలవు! శత్రుమారణము మీతండ్రిగారికి కభిమతమైనను భగవంతుని కనిష్టమైనట్లు ప్రస్తుతస్థితి వలనఁ దెలియుచున్నది. పోని—నాయనా! ఈగర్హితనవృత్తినివదలి సత్యదయాశౌచ ములు గలిగి బ్రాహ్మణవృత్తినిఁ బ్రచ్ఛన్నముగ నవలంబించి—

దేవ—అమ్మా—అమ్మా.

శార—క్షత్రియకాంతనైన నేనిట్లనఁగూడదని యెఱుఁగుదును. అందులో మీ తండ్రిగారి ధర్మదారనైన నేనిట్లు నొత్తిగా ననఁగూడదు. కాని నీవు మాకొక్కఁడవు. నీవైన బ్రహ్మచారివిగా నున్నావు. నీవు వివాహమైన నయియుండినయెడల నేనిట్లను దాననుగాను.

దేవ—అమ్మా! శత్రుమారణమొనర్చి తండ్రిగారి ఋణమును దీర్చినపిమ్మట నీయిష్టానుసారముగాఁ బవిత్రమగు బ్రాహ్మణవృత్తి నవలంబించెదనులే.

శార—బ్రాహ్మణవృత్తియని కీసరఁగుమా... నే నేలపలుకవలసివచ్చినదనఁగ నిన్ను గర్భమునధరించి యుండునప్పుడు నవమమాసమున రాత్రి నొకమహాపురుషుఁడు,

శంకరదేవుఁడని నేననుకొంటిని. స్వప్నమున సాక్షాత్కరించి, అమ్మా! నీగర్భమున నున్నవాఁడు బ్రాహ్మణాచారము నవలంబించును. అని చెప్పినాఁడు—ఇప్పటి నీ బ్రాహ్మణవేషమును జూడఁగానే నాకీపూర్వస్మృతికలిగినది. నీకేల చెప్పవలయునని యింతసేపూరకుంటిని. కాని యెందులకైన మంచిదేమోయని చెప్పితిని.

దేవ—నన్నుఁ బోషించిన బ్రాహ్మణదంపతులయొద్ద సెలవు తీసికొనినప్పుడాబ్రాహ్మణుఁడు నాతోనేమి చెప్పెనో విందువా?

శార—అవశ్యము.

దేవ—'నీవు క్షత్రియుఁడవైనను నాభార్య నీకు యజ్ఞోపవీతధారణ మొనరించి నాదర్భముడియుంగరము నీచేతనుంచి నీకు బ్రాహ్మణత్వ మిప్పించినది. నీచేతినీరముఁ గూడఁ ద్రాఁగినది. నీవు మాకుఁ బుత్రుఁడవు. ఆపత్కాలమున నీకామెయిచ్చిన బ్రాహ్మణత్వమును—అసత్యమాడి నీకు నేను స్థిరపఱచిన బ్రాహ్మణత్వమును—నీవు కాపాడుకొనుము' అని బ్రాహ్మణుఁడు చెప్పెను. బ్రాహ్మణుఁడనైయుండి శత్రుమారణ మెట్లు చేయఁగలనని వారినడిగితిని. క్షత్రియోచితవ్యాపారములన్నియుఁ జేసికొనుము. బ్రాహ్మణ వేషమునమాత్రముండుము.

శార—అందుల కంగీకరించితివికద!

దేవ—ఆ.

శార—నాయనా! మంచిపనిఁ జేసితివి. ప్రాణదాతయగు నామహానుభావునియాజ్ఞ నిర్వర్తింపఁబడునుగాక—సరే యిఁక నీవేమిచేయ దలఁచితివి?

దేవ—మీతల్లిగారిని భక్తితోఁ బూజింపవలయునని మాతండ్రిగారిచ్చిన రెండవ యాజ్ఞను దలఁదాల్చుటకంటె నిఁకఁజేయఁదగినదిలేదు.

శార—నాయనా! బుద్ధిమంతుఁడవైన నీ వెప్పు డట్లు చేయుచునే యున్నావు. నే నడిగిన దదికాదు. ఇఁక శత్రుహత్యకు ముందు కారియేది యూహించితివని యడిగితిని.

దేవ—ఒకటి రెండు పూటలలో నాలోచించి మనవిచేసెదను.

శార—అట్లుకాదు నాయనా—నాకుఁ దొందరగానున్నది. నేను జెప్పునదేదో విను. ఇక్కడ దొంగలు దాదాపుగా నాలుగువందలవఱ కున్నారు. వీరు దృఢశరీరులు-బలాఢ్యులు—దురభ్యాసములు కొన్నికలవారైనను క్రమముగాఁ దగ్గించుకొనఁగలరు—ఏగుహాలో దాచియుండిరో కాని వీరియొద్ద విశేష ధనమున్నదని నానమ్మకము—కావున నీవు వీరికి రాజుగానుండి వీరిని యుద్ధనిపుణులఁ జేసి సైన్యమునుగూర్చి కోటను బాగుగా వృద్ధిపఱచి బలిష్ఠమగు రాష్ట్రమిచ్చట స్థాపించి ప్రచ్ఛన్నుఁడవైయుండి తగు సమయమును గనిపట్టి శత్రుమూలవిచ్ఛేదమును జేయుదువుగాక.

దేవ—తల్లిగారి యాశీర్వాదము శిరమున ధరింపఁబడినది. కాని నీవే ప్రభ్విగా నుండుము—నేను సేనాధిపతిగానుండి వీరినందఱను గదనకళాన్వితులుగఁ జేసెదను.

శార— ఈ దిక్కుమాలిన పురుషవేష మింతవఱకు ధరించినందులకే నేను లోలోనఁ గ్రుళ్ళి చచ్చుచున్నాను—ఇదిగో యిప్పుడే తీసివచ్చెదను. (నిష్క్రమించును.)

దేవ—హా భగవంతుఁడా! ఎంత మహాకష్టములోనైన నేదో రవ్వంత యాశఁ గలిగించుచుందువుకదా.

గీ. చిత్తమునఁబూర్ణశశి ప్్రకా । శించుచుండ,
దూరమున మొండిచేటంత । తోయదంబు,
తూర్పురవగాలి విసరునఁ । దోఁచె తెప్ప
పాటునను జిమ్మచీఁకటుల్ । పర్వెదిశలఁ
ప్రబలపవనమువీచె రైఁ । రయ్యిమనుచు
శాఖమెఱపులు జరజరఁ । బఱుగువాఱె
పిడుగులెడమీక పడె బడ । బడలతోడ
కుంభవృష్టిగ వర్షంబు । గ్రుమ్మరించె
నిప్పటికిఁ గొంత శమియించి । నప్పటికిని
మబ్బులెడనెడ గొంత త । బ్బిబ్బుగాను
వచ్చుచునుబోవుఁ బెదచుక్క । లచ్చటచటఁ
గనఁబడెఁ దుపాను రాకుండుఁ । గాకమఱల.

శార—(స్త్రీవేషమునఁ బ్రవేశించి) నాయనా! ఇదివఱకే యాలస్యమైనది. ఒక్క ముఖ్యాంశము నీతోఁ జెప్పవలసి యున్నది.

దేవ—అమ్మా! నాకుఁ దొందరగా నున్నదని యిదివఱకంటివి. ఏమోయని యూరకుంటిని. ఇప్పుడిదివఱకే యాలస్యమైనదంటివి. నీ వేమిచెప్పుదువోయని భయముగా నున్నది.

శార—నాయనా! భయమేల? విజయరాజేంద్రుని కొడుకువు. నీకు భయముండఁదగునా—అతని భార్యనైన నాకే భయములేదే — భయపడవలసినదికాదు— ఇదియొక్క నాటనేపుట్టెనా—ఎందఱుత్తమకాంతలట్లాచరింపలేదు?

దేవ—అయ్యో—అయ్యో—సహగమన మొనర్చెదవా?

శార— నాయనా! అట్లు చేయకపోవుట వింతకాని చేయుటలో వింతయేమున్నది?

దేవ—అమ్మా! వలదు — వలదు — నాయనగారే గతించిరని గుండెపగిలి యేడ్చుచుండఁగా నీవుగూడ నన్ను వదలిపోవుదువా?

శార—నాయనా! నాయొడిలోఁ గూరుచుండుము.

దేవ—(అట్లుచేయును)

శార—నాయొడిలో పాలుద్రాగిన యింతవాఁడవు నా చేయెత్తువాఁడవై తివిగదా—వీరపురుషుఁడవై తివిగదా—ఇప్పటికష్టము లేమి పీఁటలు పెట్టుకొని కూర్చుండుదునా?

నీవెంత యదృష్టవంతుఁడవు కావలసియున్నదో—తల్లియుఁ దండ్రియు నెల్లకాలము నట్టికట్టుకొని యూఁగులాడుదురా నాయనా!

దేవ—అమ్మా! యింతేల పలుకు—ఒక సంవత్సరమువఱకుండి యటుపైనఁ దండ్రిగారి యాబ్దికదినమున సహగమన మొనర్తువుగాని. అమ్మా—అమ్మా.

శాం—అట్లు చేయుట సాగినంత యాలోచించుకొనను—ఇదివఱకే యాలస్యమైనదని నేను దేవులాడుచుండఁగా నింక నొక సంవత్సరమని నీవనఁదగునా—నాయనా! నీవింకఁ జంటిపిల్లవాఁడవని నేను గొంతకాలము నిరీక్షింపనా? నేను గర్భవతినని నిరీక్షింపనా? అకారణనిరీక్షణము దోషముగదా.

దేవ—అమ్మా! నీవనేనేమి చెప్పఁగలను—ఇట్టి మహాదుఃఖములో నన్ను విడిచి పోవుతలంపు నీవు గల్గుట యేమనుకొనవలసినది. (నుదుటిపై గీరగిచి) హా హా హారా—హాహా హారా.

శాం—నాయనా! లోడిపెడుగులోఁ దోఁబడిపోవునట్టిదైన యీ యిహలోకజీవనములోని భాగ్యాభాగ్యముల లెక్కయేమి? నాయనా! మూర్ఖుఁడును బ్రతుకుచున్నాఁడు. ముష్టివాఁడును బ్రతుకుచున్నాఁడు. వాఁడు లేనని యేడ్చుచున్నాఁడు! వీఁడును లేదని యేడ్చుచున్నాఁడు! ఇఁక భాగ్యమేమి, అభాగ్యమేమి? సుఖియెవ్వఁడు, దుఃఖియెవ్వఁడు! ఇక్కడిగతి గతికాదు—ఇక్కడిబ్రదుకు బ్రదుకుకాదు—నాయనా! వయసువచ్చిన బుద్ధిమంతుఁడవు కావున నాయుత్తరగతికి నిన్ను సాయపడుమంటిని.

దేవ—అమ్మా! నీయిష్టము.

శాం—నాయనా! నాయిష్టమే కాదు—నీవుకూడ నిష్టపడితివేని నామనసు శాంతిగానుండును.

దేవ—ఇష్టపడక నేను జేయవలసిన దేమున్నదో నీవే చెప్పు. నేనుకూడ నీవలెనే యగ్నిప్రవేశము చేయుటకు నాకు వీలులేదుకదా—శత్రుమారణ మొనర్చి తండ్రిగారి యాత్మను శాంతిగలుగఁజేయకుండ నేనాత్మహత్య చేసికొనుట కవకాశము లేదుగదా! ఒక్క సంవత్సరములో నట్టిశత్రుమారణదీక్ష పూర్తియగునేమో! అటుపైన నప్పుడు నేనునొక్కసారి ప్రాణపరిత్యాగమహోత్సవము సలుపుకొనవచ్చునని నేను నిన్ను నిరీక్షింపుమంటిని. అంతవఱకాఁగుటకు నీవంగీకరింపవైతివి. నేనేమిచేయఁగలను?

శాం—వెఱ్ఱివాఁడా శత్రుమారణమైనపిమ్మట నీకుఁ బ్రాణపరిత్యాగముతోఁ బనియేమున్నది! నీరాష్ట్రము నీకువచ్చును. పరరాష్ట్రముకూడ రావచ్చును. వివాహము చేసికొని చినవిజయరాజేంద్రునిఁ గనవలసిన భాగ్యవంతుఁడవగుదువు. నీకేమి నాయనా—విచారింపకుము. కంటఁదడిపెట్టకుము. ఇఁక నీతోఁ జెప్పవలసిన దింతకంటె నేమున్నది? లే నాయనా!

దేవ—(లేచి) అమ్మా! అప్పుడే పోవుచున్నావా? (ఏడ్చును.)

శాం—నాతండ్రీ! నీవు కంటనీరు పెట్టినయెడల నా కేడుపువచ్చును. సహగమన మొనర్చువారు కన్నీరు విడువఁదగదు. అందువలననే నేనింతసేపటినుండియు మొఱఁడునైయున్నాను. ఈప్రపంచమున సుఖపడవలసినవారికిఁగూడ నడియు సాధనము.

నాయనా ! ఇంక భయముఁగూడదు—భటులను వెలుపల నింతసేపుంచితిని. బాగుగా నుండదు. వారిని లోనికిఁ బిలుతును. భటులారా! రండు.

(శత్రుంజయుఁడు, భీముఁడు, ధైర్యుఁడు, కేశవుఁడు, ప్రవేశింతురు)

శార—ఇంతలో నిచ్చటికి స్త్రీ యెచ్చటినుండివచ్చెనని మీరు వింతపడుచున్నారు. పురుషస్వరూపమున నేనే మీరాష్ట్రమునఁ బ్రవేశించితిని. నాయాపదలవలన నేను పురుషస్వరూపమును ధరించితిని గాని మిమ్ము మోసపుచ్చవలయుననికాదు. నేను గాంతనని యెఱుఁగక మీరు నన్ను రాజుగానుండుమని కోరినారు. నే నెన్నివిధముల పలికినను మీరు వినలేదు. కొంతకాలము మాత్ర ముండుట కంగీకరించితిని. ఆకొంత కాల మిప్పటికిఁ బూర్తియైనది. కావున మీరు మఱియొక రాజును జూచుకొనవలసి యున్నది.

భీమ—అబ్బా! ఏమి విపత్తు తెచ్చిపెట్టినావమ్మా.

కేశ—చిక్కన్న చిక్కు !

శార—ఏమియుఁ జిక్కులేదు. ఈతఁడు నాకొడుకు.

భీమ—కొడుకే ? కొడుకా ?

శార—ఔను. కన్నకొడుకు. ఈతనిని మీరాజుగాఁ జేసికొనఁదగును.

కేశ—మమ్ముఁ బాలింపఁ దగినయాతఁడు మాకు రాజు !

శార—ఆగుణములనే రాజుగాఁ జేసికొనుటకు మీరింత యంగీకరింపవలెను. ఇఱువదియేండ్లైనను నిండని బాలుఁడు నిర్విరామముగు ప్రయాణముతో బడలియున్నప్పుడు మిమ్ము నలుగుర నవలీలఁ గెల్చినవాఁ డెంత పరాక్రమశాలియో యోజించుకొనలేరా—పరాక్రమవంతుఁడగు ప్రభుఁడు కావలయును గాదా.

ధై—ఆమాట నిజమే.

శత్రుం—ఆమాట నిజమే కాని నలుగురను గెల్చె నని మీరు చెప్పినమాట నిజము కాదు.

శార—నీ పక్షపాతమునఁ జెప్పుకొనఁబోలు క్షమింపుము.

భీమ—అందఱయంగీకారముతోఁ జేసినపనియమ్మా. మేము నలుగురము మెప్పుకొనినంతమాత్రమున సాగదు.

శార—మీరు నలుగురు నారాజత్వమున కెట్లంగీకరించితిరి ?

భీమ—ఈదినమున మొట్టమొదట నెవఁడు మారాష్ట్రములోనికి వచ్చునో యాతనిని రాజుగాఁ జేసికొందుమని మొదట నందఱముఁ గలసి యేకమానము చేసికొంటిమి. దాని ననుసరించి—

శార—దాని ననుసరించియే యీతఁడు మీకు రాజని చెప్పుచున్నాను.

భీమ—ఎట్లు ?

శార—ఈతఁడే మీరాష్ట్రములోనికి మొట్టమొదట వచ్చిన పురుషుఁడు. కావున నీతఁడు మీకు రాజు.

భీమ—సరే. ఇది బాగుగనే యున్నది. ఈసారి సందడి నొప్పకొనంజేయ వచ్చును. సరే—యీబాలు మాకురాజు. మీమాటయేమి ?

శార—చెప్పుచున్నాను వినుము. మీరాష్ట్రములోనికి వచ్చిన యాఁడుదానిని జంపవలయునని మీకు శాసనమున్నదని వింటిని నిజమా—కాదా?

భీమ—ఉన్నది.

శార—అందువలన నన్ను మీరు జంపవలయును.

భీమ—సరి సరి. అడుగనక్కరలేదు-చాలు.

శార—మీరు చంపనున్నను నేను మరణించుటకు సిద్ధముగా నున్నాను. మీరు దయయుంచి యెండుకట్టెలను బ్రోగుచేసి చితి నంటింపుడు. ఊ-భీమా! కేశవా! మీరిద్దఱు పొండు. కాళికమ్మ గుడివెనుక చితిని నిర్మింపుఁడు.

భీమ—(అప) మిత్రులారా! ఈమెను మనచేతిమీఁదుగాఁ జంపుట బాగుగా నుండునా ?

భైర—(అప) నేనొక చిన్న కవిత్వకల్పన జేసెదను. ఆచమత్కారమును చూడుడు. (ప్రకాశముగా) అమ్మా! నీవు మాకు రాజవు కావు. నీయాజ్ఞను విన వలసినపని మాకు లేదు. మాప్రభుఁడీతఁడు. ఈతఁడట్టియాజ్ఞ నిచ్చినయెడల—

భీమ—(తనలో) సెబాస్! గట్టిముండవాడుకే.

శార—రాజా! ఏమందువు?

దేవ—(తనలో) 'నాయనా నీవు మరణింపుము—నేను బ్రదికి బాగుపడెద'నని యెంచి యవసానదశలోనున్న శౌర్యావతారమైన తండ్రిగారిని విడిచి పాఱిపోయి వచ్చిన పరమనిర్భాగ్యుఁడను—నన్నుఁగన్న మాతృదేవతను—ఒక్కకుమారునిలోఁ దన బ్రతుకుఁ గడతేఱునని నమ్మియున్న కరుణాస్వరూపురాలగుతల్లిని—గాటిపైఁబెట్టి నిప్పంటింపవలసినదని నా ప్రజకు నే నాజ్ఞాపింపవలసినదా—నారాజత్వము కాలి పోను. నాతనయత్వము దగ్ధముకాను. ఇందుకొఱకేనా నేనుఁ బుట్టితిని! ఇంతమంద భాగ్యుఁడు ప్రపంచమునఁగలఁడా! అయ్యయ్యో—అయ్యయ్యో! ఈదిక్కుమాలిన బ్రతుకునాకేల ? ఛీ. ఛీ. తలఁగొట్టుకొని చావరాదా! చచ్చుప్రాణ మెంతసేపటిలోఁ బోవలయును. ఒక్క కైజాకుపోటులో నంతెయెందునే! ఒకసంవత్సరమో, ఒకదినమో, ఒకమాసమో, దిక్కుమాలిన దౌర్భాగ్యపు బ్రతుకు బ్రదుకఁదలఁచి శాశ్వతాప్రతిష్ఠ నొందుదునా—మాతృహంత యనిపించుకొందునా—ఇదిగో (లోపలిదుస్తునుండి కైజారుతీసి) నాపెండ్లిముస్తాబులో మిగిలినది. ఏమైన నగుఁగాక. ఈ త్రిరగతులుండనీ—ఊడనీ. హరహరా! హరహరా! (అంతలో గడగడవడఁకుచు గద్గద స్వరమున) హా తండ్రిగారే! తండ్రిగారే! అ-అ-అ-అ-అ-అ. (వెట్టికేకవైచి) మహాదేవశంభూ! మహాదేవశంభూ! (విలువుచుకొని నేలఁబడును)

శార—నాయనా! అట్లు వడవడ వడఁకుచుంటివేమి? ఆదేమి ఆదేమి—వెఱ్ఱి చూపుఁజూచెదవేమి ? (ఛీఁపుపైఁ దట్టి) శ్రీరామరక్ష—శ్రీరామరక్ష—

దేవ—అమ్మా! ఏమియుఁ దొందరలేదు. నాకిప్పుడు స్వస్థతగానేయున్నది.

(తనలో) నేను జావఁబోవుచుండఁగా దండ్రిగారు కరపడి చావవలదనునట్లుగాఁ జేయి యడ్డముగా నూపినారు. అలాగే యని యనఁదలఁచి అ-అ-అ-అ- యని మాత్రమే యని, పైన ననలేక గావుకేకవైచితిని. ఒడలు తెలిసియే యున్నది. అంతయుఁ గనఁబడుచునేయున్నది. ఆదేమి చిత్రమో—శత్రుమార్గమొనరింపకుండ నేను మరణించుట తండ్రిగారి యభిమతముకాదు. కాకపోయిన నిప్పుడేమి చేయవలసినది! మాతల్లిగారికిఁ జెఱుపఁబడిన నాభటుల కాజ్ఞాపింపవలసినదే. పాషాణమునకైన, వజ్రమునకైన, కొంత మార్దవమున్నదికాని నానాలుకకు లేదే. హా! హా! ఎట్టిప్రాణిగానైనఁ బుట్టవచ్చునుగాని రాజై మాత్రము పుట్టఁగూడదు. తండ్రియునులేదు. తల్లియునులేదు. పలుకునులేదు. ఊపిరి విడుచుటకు స్వతంత్రతయైనలేదు. ఎంతపగవారికైన నిట్టి దురవస్థ ముమ్మాటికి వలదు.

శార—ఏమి స్థిమితముగానున్నది? చెప్పక నన్నుఁగూర్చి నీకేమియుఁ గొంకవలదు.

దేవ—నేనట్టిసమయమునకు పాదా—భటులారా! ఇప్పటికొవచ్చిన స్త్రీని జంపవలయుశాసన మింతటితో నుండి దనుపఁబడెను. ఇప్పటి శాసనము తప్పక గా— వింపఁబడవలసినదే—

శార—సెబాసు! నీవలచేసిన మనస్సు స్థిరముండునుగాక. నీపెద్దల సౌభాగ్యసంపద నీయందుఁ బ్రకాశించుఁగాక! భూసురాశీర్వాదములు నిన్ను నడుపుదురుగాక! భీమన్నా! కేశవా! మీరిద్దఱుఁబోయి మహాసంతోషమున నగ్నిఁ బ్రజ్వలింపఁజేయుఁడు.

అందఱు—చిత్తము! సెలవు.

దేవ—(తలయూపును)

శార—నాతండ్రీ! రాచాసనము. నీవు బహుజాగరూకతతోఁ బరిపాలింపుము. బ్రాహ్మణదంపతులని చెప్పితివే, వారి నెట్టులైన నిటకుఁ బిలిపింపుము.

దేవ—ఎందులకు?

శార—మొదటిది, వారుండిన నిన్నుఁ దల్లిదండ్రులవలెఁ జూచుకొనుచుందురు. రెండవది, ఇంతటినుండి తల్లిదండ్రుల యుత్తరక్రియలొనర్పవలసినవాఁడవు కావున వారి సాహాయ్యము నీకుఁ గావలసియున్నది. నాయనా! మఱియొక్కసంగతి. నీ వెట్టులైన వరాహపురరాజకుమారినే చేసికొనవలయును సుమా.

దేవ—ఏల!

శార—అట్లు చేసినగాని యారాక్షసుని శృంగభంగముకాదు. అది నాయభిమతము.

దేవ—అమ్మా! అలాగే ప్రయత్నించెదను.

శార—చూడు నాయనా! అదిగో! ఆ యుదయించుచున్న పూర్ణచంద్రునివలె హవ్యవాహనుఁ డెంతహృదయంగమముగాఁ బ్రజ్వలించుచున్నాఁడో నాతండ్రీ! (కౌఁగిలించుకొని) దైవమును మఱువకుము. సత్యమును మఱువకుము. తల్లిదండ్రులను మఱువకుము. ఆపత్కాలమున రక్షించిన బ్రాహ్మణదంపతులను మఱువకుము. ప్రజల సౌఖ్యమును మఱువకుము.

దేవ—(తల్లికిఁ బ్రదక్షిణము చేసి) మాతృస్యోన్నమః.

శార — చాలు మఱియొకసారి ప్రదక్షిణము చేయనక్కఱలేదు.

దేవ — తండ్రిగారు నన్ను వెలుపలికిఁ ద్రోచివైచుటచేత నాయనకు నమస్కరించు భాగ్యము లేకపోయినది. ఆలోపము నిప్పు డిక్కడఁ దీర్చవలసియున్నది.

(నేపథ్యమున) జయా దుర్గా — భవాని! త్రిపురసుందరీ —

శార — వింటివా భటులెంత యుత్సాహముసఁ గేకలిడుచున్నారో? నాయనా! మనముగూడ శక్తినిఁ బ్రార్థించుచు నక్కడికిఁ బోవుదము గమ్ము. జయా దుర్గా శాంభవీ! బాలాత్రిపురసుందరీ!

దేవ — జయా సర్వమంగళా! జయా కాత్యాయని!

(ఇద్దఱు నిష్క్రమింతురు.)

ఇది తృతీయాంకము

శ్రీ

పూర్ణిమ

చతుర్థాంకము.

ప్రదేశము—వరాహపురమున నుద్యానవనము.

ప్రవేశము—సర్వమంగళ, కాత్యాయని.

కాత్యా—సర్వమంగళా! పుట్టుగల నీమనస్సెంతదాఁచినను నేను గొన్నిమాసములక్రిందటనే యెఱుఁగకపోలేదు. కాని యిప్పుడు మఱింత స్పష్టముగఁ దెలిసినది.

సర్వ—కాత్యాయనీ! నేనుమాత్రము హృదయకాసము లేనిదాననా! మాతండ్రిగారికి, వారికి విరోధముండిన నుండుఁగాక. రాజులలో నన్యోన్యమత్సరత లేనివారెవ్వరు! ఆశత్రుత్వమువలననే నాతఁడు వధ్యుఁడని చెప్పుదునా?

కాత్యా—అమ్మా! భర్తృదారికా! పోనీ, వధ్యుఁడే యనుకో. బహిరంగముగా ఖండనమున ప్రాణహరణము చేయవచ్చునుగదా.

సర్వ—ఈకాలమునఁ గేవలధర్మయుద్ధము లెచ్చటజరుగుచున్నవితే. ఏదో—

కాత్యా—కూఁతుపెండ్లియని ప్రచురించి వైవాహిక సర్వసన్నాహములుచేయించి మంగళవాద్యముల నడుమను బవిత్ర వేదమంత్రఘోషములనడుమను వియ్యంకునిజంపి, కూఁతుమగని గొంతుకోయుట యూహించిన రాజుచరిత్రము మన రాజపుత్రస్థానచరిత్రమునకు మచ్చకాదా! ఆర్యావర్తచరిత్రమున కప్రతిష్ఠావిషయముకాదా. ఆఁడుదాని మర్యాదయనఁగఁ దా నేమనుకొనినాఁడో! ఆందులోఁ గడుపునఁబుట్టిన బిడ్డయే. మహాభిమానవతియే. సర్వసద్గుణసంపన్నయే.

సర్వ—అందుకొఱకే నేను విచారించుచున్నాను. నాపేగత్తకుండినయెడల నాకీచింత లేకుండునుగదా. ఎవ్వరినెవ్వరు చంపినను నాకుఁ దెలియవలసిన యావశ్యకము లేదుగదా.

కాత్యా—అమ్మా! చింతయని సామాన్యముగా ననుచున్నావు. నావంటిదానికే కడుపుచుఱుచుఱులాడుచున్నదే. హృదయము దహించుకొనిపోవుచున్నదే. బంగారమువంటి ప్రాయమువచ్చినదానవు; దివ్యమంగళ విగ్రహమవు. కల్యాణాపేక్షఁగలదానవు. శుభమో శుభమో యని కోటలోను బట్టణములోను మహోత్సాహము గాలివలె నెడము లేకుండ వ్యాపించియుండఁగాఁ బెండ్లిపుటఁగుమీఁద భూశయనములా! సావిత్రీవిలాసములో శివకైలాసములా! వియ్యంకుని రక్తముతో వేడుకవసంతములా!

సర్వ—కాత్యాయనీ! నాకాడలు జలదరించుచున్నవి. పోనిమ్ము.

కాత్యా—అలాగేనమ్మా! పోనీయక పట్టుకొనినవారెవ్వరు? నాకుఁగలిగిన పెద్దపుట్టిమునుక యేమనగా, నిది నీకేమియశుభప్రదమగునో యని—ఆసర్వమంగళాదేవియే,

నీవు సర్వమంగళప్రదాత్రియగుఁగాక. పురోహితుని భార్యనుగావున నిట్లు దీవించుచున్నాను. అమ్మా! మీకుమ్మానికిఁ బచ్చతోరణము కట్టుకొన్నప్పుడేకదా క్రొత్త పట్టుచీర నేను గట్టుకొనుట——

సర్వ——ఇప్పుడు జరుగుచున్న విజయోత్సవములలో నీవు మాయమ్మగారు మంచి చీరలియలేదా ?

కాత్యా——ఇఁకముందిచ్చెదరేమో! కాని యీ విజయోత్సవములేమి ? ఈ యుద్యానవనమున నిన్నటినములనుండి తెంపిలేని సంరంభణములేమి ? మంగళవాద్యములేమి? కవినిర్వాగ్యుల కర్ణామృతశ్లోకములేమి. ఇదివఱకు జరిగించిన రహస్యవధమును గ్రమ్ముకొనక యీసంతసపాటి వీరావేశములేమి; పైరాజపుత్రులు విందురేమో యను సంశయ మక్కఱలేదా !

సర్వ——చూడు కాత్యాయనీ! ఆరాజపుత్రుండు మరణించెనని కొందఱు చెప్పుదురు. సంహారణమును దప్పించుకొని పోటీ పాఱిపోయెనని కొందఱు చెప్పుదురు. నిజమేది ?

కాత్యా——ఏరాజపుత్రుఁడు? మీ తండ్రిగారి ముల్లుఁడేనా?

సర్వ——పరిహాసమేల ?

కాత్యా——అటులైన మీమామగారికొడుకా ? అతఁడు మరణింపలేదు; పాఱిపోయినాఁడు.

సర్వ——పాపము. సురక్షితుఁడైయున్నాఁడో—లేఁడో.

కాత్యా——అతనిని మీరు తెరచాటుననుండియైనఁజూచితిరా.

సర్వ——చూడవలయునని చూడలేదుసుమా. యదృచ్ఛాలాభముగాఁ జూచుచుండఁగా నదిగో పెండ్లికొడుకని దగ్గఱనున్న వారెవ్వరో చెప్పినారు. ఆరాత్రి వారు కోటలోనికిఁ బ్రవేశించుచుండఁగానే చూచితిని.

కాత్యా——అంతమాత్రముననే దాతనినుగురించి యనేకపర్యాయములు వినియుంటిని. ఇప్పుడు భర్తగారిని జూచుటకూడ సిద్ధించెను.

సర్వ——ఏమియులేనిదే యట్లనుట తప్పుకాదా?

కాత్యా——తప్పోయొప్పో నేనేమిచేయఁగలను. నేను దెచ్చిపెట్టినదికాదు. మీ తండ్రిగారు పెండ్లివారికివ్రాయించిన శుభలేఖలున్నవి. పెండ్లివారు వారి బంధువులకు వ్రాయించిన శుభలేఖలున్నవి. ఉండక నుగ్గిపోవునాయేమి? రాజపుత్రస్థానమంతయు వెల్లడియైనది. పేకబువ్వలివారలను త్రైలోక్యమందుఁగూడ వ్యాపింపఁజేసినవి. ఇప్పుడిది జరుగలేదని యెవ్వరు చెప్పగలరు! చెప్పిన నెవ్వరునమ్ముదురు! పెండ్లియైనదనియే జనులందఱునమ్మకము. కావున దేవరాజుభార్య సర్వమంగళయను పేరుమాత్రము తప్పదు. అట్లుకాదని చరిత్రకారుఁడెవ్వఁడైన ముందు వ్రాసినను వాని నవిమర్శకుఁడని యందురు. కాక కవియెవ్వఁడైన నాటకమొకదానిని——

సర్వ——కవుల నాటకపు వ్రాతలనుబట్టి చరిత్ర సత్యమెప్పుడు గ్రహింతురులే.

కాత్యా——ఏదియెటులైనను నీవింకఁ జిన్నదానవగుటచేత నెఱుఁగవు. లోకము

మిక్కిలి చెడ్డది. ఎంతసేపు జబ్బువమాటలే వ్యాపింపఁజేయును. పెండ్లి యింకఁ గానం డఁగనే పెండ్లినాఁటినుండియును జంపినారో, పెండ్లిపూర్తియైనదరువాత గంకణాలమహోత్సవము కూడ నైనదరువాతఁ బెండ్లివారిని జంపినారో కాని ప్రజలు నిందావాక్యములందు విశ్వాసమెక్కువ. నీవు దేవరాజుతో నగరు పెండ్లికొడుకనియు నిన్ను వెంటనే యత్తవారింటికి దీసికొనిపోవుటకు నమామగారు ప్రయత్నింపఁగా నీతండ్రి వీలులేదని యన్నాఁడనియు నందుపైఁ గలహము పెరిగినదనియు నింతమునిఁగినదనియు మనను నాల్గుక్రోశముల మారుమూలలోవారు చెప్పుకొనుచున్నట్లు నేను వింటిని.

సర్వ—అయ్యయ్యో! అలాగా?

కౌత్సా—కానా—రాజులకువచ్చిన పెద్దయల్లరి యిదియేకదా. రాజుగారు తలయెత్తి వచ్చినదుకూడనక్కఱ లేదనుచునూ దాసి దానితో మాటలాడఁగా నుత్తరక్షణమున మంచపుపటిలో, సంచిపాటిలో, స్నానాలయములో రాజుగారు పనులగుసుగానిల నుండుకొన్నారనియు, భార్యను వదలివైచినారనియు, రాజ్యము గానీలకుఁ బంచియిచ్చుటకాలోచించుచున్నారనియు జనులు గుసగుసలు, వెకవెకలు, చోఁ చోఁ చోఁలు. అయినను పురుషులే యదృష్టవంతులమ్మా — పురుషులమర్యాదలోఁ గొంచెము వెంకితనము, సాగుసు నున్నది కాని యాఁడుదానిమర్యాదమాత్రము—హరహరా—అంతే అసాధ్యవస్తువు ప్రపంచమున మఱియొకటి లేదు. ఉఫ్ మనుసరికి టఫ్. పెండ్లికొడుకని పెండ్లికూఁతురని దేవరాజు నీవు కోటలో నున్నప్పుడు—ఈసంగతి హిమాలయము మొదలు సింహళమువఱకు వ్యాపించినప్పుడు—వెఱ్ఱిదానా! లోకమునకింకఁ దరువాయి యేమి యుండును?

సర్వ—పోనీ, నాకింకఁ బెండ్లియే యక్కఱలేదు.

కౌత్సా—అక్కఱలేకేమి? చంద్రబింబమువంటి దేవరాజు దాటిపోయినప్పుడు మంచిచెడ్డలెఱుఁగని, పేరుప్రతిష్ఠలేని, వ్రేలుచెవుల, చొల్లునోటి మూ మూ బసవన్న దొరప్రక్కలోనికి సిద్ధమైన వినియోగమేమున్నది?

సర్వ—కౌత్స్యాయనీ! ఆమాటయెందులకుగాని—నీవు దేవరాజును జూచితివా?

కౌత్సా—ఆతనిని నే నెఱుఁగుదును.

సర్వ—ఎట్లు?

కౌత్సా—అతఁడు నాకొడుకగుటచే.

సర్వ—మఱింత తెలియనిమాటఁ జెప్పినావు.

కౌత్సా—నీకౌతనియందుగల యనురాగ మవ్యాజమని యెఱిఁగియుండుటచే యథార్థము చెప్పుచున్నాను. అతఁడు పారిపోవుచు మాయింటఁ బ్రవేశించినాఁడు. నీకొఱకే యాతనికి నేనభయమిచ్చితిని.

సర్వ—ఏమే యభయమిచ్చితివా! నిజముగానే!! నీభర్త యెఱుఁగునా?

కౌత్సా—ఎఱుఁగును. అతఁడుకూడ దేవరాజునాదరించి యాతిథ్యమిచ్చినాఁడు.

సర్వ—ఈయాశ్రమము మాతండ్రిగారికిఁ దెలియునెడల మీ కుపద్రవము కలుగదా?

కాత్యా—కలుగవలసి యున్నప్పుడెల్లఁ గలుగును. నీవు మాయెడల నభిమానము గలదానవైనచో నట్టి యాపద తొలఁగిపోవునట్లు —

సర్వ—అయ్యయ్యో! ఇంతకంటెఁ గావలసిన దేమి? నే నేమైన సాహాయ్యము మీకుఁ జేయఁగలిగియుందునా ?

కాత్యా—చేయఁగలిగియుండవచ్చును. చేయుదువుగద.

సర్వ—నాకది సంతోషప్రదమే కాదా—కాని మాతండ్రిగారు నేఁడేవేళ నిమ్ము వెడలఁగొట్టునని మీరెన్నటికైనఁ దలఁచియుంటిరో గాదో!

కాత్యా—పోక తప్పునా.

సర్వ—ఎన్నటికి ?

కాత్యా—రేపటావలెల్లుండికే పోవలయునని తోఁచును. కాని స్వామిగారి యూహ యెట్లున్నదో తెలియదు.

సర్వ—రేపటా కెక్కడికి మనవాళ్ళకు నేఁడుఁ దెలియునా?

కాత్యా—ఇప్పటికి నాకు తెలియదు.

సర్వ—నాతండ్రిగారు చాలసేపాయెను. ఏమిచేయుదునో! చూడుఁడు! అదిగో! మాటలలోనే ఆయన సోమనాథపంతులతో మాటలాడుచు నిటు వచ్చుచున్నాఁడు కాఁబోలును. మనము తొలఁగిపోవుదముగా. (ఇట్లని నొకప్రక్కకు వీరు నిష్క్రమింపఁగా సోమనాథేశ్వరుఁడు శ్రీకంఠయ్యయు మఱియొకప్రక్కనుండి వెంటనే ప్రవేశింతురు)

సోమ—శ్రీకంఠదాసా! నా కప్పుడే యేల చెప్పకపోయితివి ?

శ్రీకం— ఏది—ఆసాయంకాలమున నేకదా విజయరావు రాజ్యస్థానమునకుఁ దమ యత్యంతావశ్యక మనుసరించి పోయితిని. అప్పటి వ్యవహారములు చక్కఁబెట్టుకొని యిప్పుడేకదా వచ్చితిని. ఇప్పుడు చెప్పితిని కాదా.

సోమ—ఎంతతొందరలో నీవు పోవువాఁడవైనను దేవరాజువంటివాఁడు పురోహితునింటిలో నున్నాఁడని నాకెవని కైనఁ దెలియఁజేయుటకు నీకవకాశము లేకుండెనా ? నీవు వచ్చుటకు వీలులేకుండినయెడల నెవ్వనిచేతనైనను వార్త నంపించవచ్చునే. వార్తనంపుటకుఁగని యంశమని నీకుఁ దోఁచినయెడలఁ జిన్న చీటిఁ బంపవచ్చునే. వీనిలో నేదియుఁ జేయకుండఁ దుల్లూన బరువుగ నుండినావా—మనకుఁ బ్రబలశత్రుఁడు మన పురోహితవిద్యార్థియొక్కయింటిలో నుండఁగా నింతకంటె ముఖ్యతరమైన రాజవ్యవహారము మఱియేమియున్నది.

శ్రీకం—ప్రభువుతో సత్యము మనవిచేయుచున్నాను. అతఁడు దేవరాజను సందేహము నాకుఁ బూర్ణముగా నుండిన నీతనువుచే లక్ష్యము చేయలేదు. అందుచే మీతో జెప్పలేదు.

సోమ—పోనీ. చెప్పనివాఁడవు నేనుండఁగ యిప్పు డెవ్వరడిగినారని చెప్పితివి?

శ్రీకం—ఆ నిజవిద్యార్థివేషము నీతనికి తగియుండుటచేత నిప్పుడు చెప్పవలసి వచ్చినది.

సోమ—ఓమందబుద్ధీ! ఇప్పుడు చెప్పిన వినియోగ మేమి? ఇప్పుడేర్పడిన లాభ మేమున్నది? మొత్తుకొనిన వినియోగ మేమున్నది? ఏమూలమున నా విజయసంపూర్ణ

తపభంగము కలిగినదికదా. ఇందులకు నీవేల శిక్షాపాత్రుఁడవు కావో చెప్పవలసి యున్నది. అయ్యయ్యో! చేతఁ జిక్కినవాఁడు చేయిదాఁటి పోయినాఁడే. ఇదివఱ కొతనిని చెఱసపెట్టితిని. కాని యిఁక చెఱసపెట్టఁగలనా! తిరుగ నాతఁడు నాకెట్లు దొరకును? దొరకకున్న నెన్నటికాల మీ[illegible]ము నొందుచుండవలసిన నేనా?

శ్రీకం——క్షమింపవేఁడుచున్నాను. తొందరలో నేనింత యాలోచింపలేదు.

సోమ——క్షమింపుమని సులభముగాఁ జెప్పినావు. క్షమాపణతోఁ బరిశుద్ధపత్రిక నొందఁగలవని తలఁచితివి కాఁబోలు. తిరుగ యుద్ధమగునేని బుద్ధిహీనతచే నా రాజ్యమున కెన్నిలక్షలపైకము నష్టముగ వచ్చునో చూడు. ఎంత ప్రాణహాని తిరుగఁగావలసి యున్నదో చూడు. నేను క్షమించినను తిరుగ నంతసొమ్ము సమకూర్పవలసిన రైతులు నిన్ను వధింపకుండ క్షమింతురా! యుద్ధమునఁ జావవలసిన యనేక యోధులు బంధుసహితముగ నిన్నెట్లు [illegible] క్షమింతురా? నా గొంతుక [illegible] నన్ను క్షమింపుమని వేఁడుచుంటివా! అయ్యయ్యో! ఇప్పుడా చెప్పితివి. అప్పుడే చెప్పినచో [illegible] మీఁద నే [illegible] ముట్టడించి [illegible] యుందునే. పురోహితునిఁ దలకిందుగ వ్రేలాడఁగట్టించి [illegible] యుందునే. హా! ఎంతపని చేసితివి. మూఢా! నాసొమ్ము దినుచు నా ప్రాణముల [illegible]. నీవును [illegible] గలిసియు దేవరాజు నచ్చట దాచితేమో! నా[illegible]. నీవేమి ప్రత్యుత్తర మిచ్చెదవు.

శ్రీకం——[illegible]. అట్లు నేను జేసినవాఁడనై యుండినయెడల నీసంగతి మీతో నేల చెప్పియుందును?

సోమ——చెప్పితివి.——అబద్ధ——[illegible]. మిగుల [illegible] చేసితివి. నాసొమ్ము చిరకాల మనుభవించినందుల [illegible]. ఈ వార్తకై నీపై దేవతలు పుష్పవృష్టి [illegible]. ఈసంగతి [illegible] తిరిగి నన్ను బ్రతిమాలుచున్నావా? నీవు నాచేతఁ [illegible]——[illegible] ఱించినచో——ఈసంగతి [illegible] తప్పించుకొనుటకై [illegible] మంతయు నాతనిపై మోపుట[illegible] నీ[illegible]ట్లు [illegible]చున్నావేమో! నీవు ధారాళబుద్ధిగలవాఁడవై యుండినయెడల నీకీసంగతి తెలిసినతోడనే నీవాతనిని దీసికొని నాయొద్దకుఁ బరుగెత్తుకొనివచ్చియుందువు. అట్లు నీవు చేయలేదు. ఈ యుపేక్షయే సర్వసందేహములకుఁ దావలమై యున్నది. ఏమి చెప్పెదవు?

శ్రీకం——హా! హరహరా! నేనుజేసిన యుపేక్ష [illegible]. నాపనియేదో నేనాచరించుచున్నాను [illegible]. [illegible].

సోమ——ఛీ. [illegible] నేల [illegible]? [illegible]! అవిశ్[illegible] యుండా! [illegible].

[illegible]——[illegible] నేను నేరము జేసి యిట్లు [illegible]. [illegible]. [illegible] వాక్యములేల?

సోమ——ఊరకుండుము! ఊరకుండుము! నా ప్రభువు నా[illegible]బాధములతోఁ

గుట్టచేసి రక్షించినప్పటికి నూరకయే—కు. నాశత్రువును మీ మిత్రునిగ భావించి యాతనిని దిరుగ నాపైదండెత్తునట్లు చేసినప్పటికి నూరకయే—నారాజ్యమిట్లు విశ్వాస ద్రోహముతో శత్రుపీడాకరమగునట్లు చేసినప్పటికి నూరకయే—కృతఘ్నుఁడవై నాగొంతు నివిట్లు కోసినప్పటి కూరకయే. ఇదియే నీకూరకగాఁ గానబడునప్పుడు నిరుపద్రవముగా దోఁచునదేదీ ! నాయాపద నీకుఁ బరిహాసలఘువుగా నున్నదా! నాసొమ్ము నీకు విషమైనది. నీవు రాజద్రోహివి. శిక్ష్యుఁడవు.

శ్రీకం—అందుకొఱకే శిక్షింపుఁడు. ఇంతకాలము సేవించిన నాశత్త్వమును గని పట్టఁజాలని మీయొద్దనింకనుండున్నందులకు నాకుఁ బ్రాయశ్చిత్తము కావలసినది కాదా. నేను మఱియొకసారి చెప్పుచున్నాను. మీరు తప్పుటభిప్రాయము నొందుచున్నారు. నేను బురోహితునితోఁ గలసి మీశత్రుగణ మెన్నఁగలేదు. భవానిపాదములతోడు—మీరు నమ్మినసరే; నమ్మకున్నసరే.

సోమ—నేను నీప్రమాణముల నమ్మను. నాయోగ్యతచే నమ్మితినే యనుకో. నాశత్రువున కభయమిచ్చిన బ్రాహ్మణవిశ్వాసఘాతకునికంటె పరస్వామ్యమెఱిఁగియుం డియు శత్రువుమాదిరి ముపేక్షించిన నీవెట్లు యోగ్యుఁడవు! అంతకంటె దుష్టుఁడు. దొంగ యని మెఱిఁగియుండి, పట్టుకొనుట కవకాశముండియు నూరకుండిన గృహపతిభటుఁడు దొంగకంటె గుఱుకు కాఁడా. నీకు శిక్ష కావలసినదే. భటులారా! రండు.

(ఇద్దఱుభటులు కత్తులతోఁ బ్రవేశింతురు.)

సోమ—భటులారా! ఈతనిఁ జెఱసాలలో నుంచుఁడు; నీతోఁ జెప్పుచున్నాను వినుము. దేవరాయని నాకప్పఁజెప్పు భారము నీపై నున్నది. ఇప్పటికైన నిన్ను క్షమింతును. అతఁ డెక్కడనున్నాఁడో నీ వెఱిఁగియుండిన నాకుఁ జెప్పుము. అతఁడు నీకాళులపైఁ బడుటచేతనో, తండ్రిచచ్చి యేడ్చుచున్న బాలునిపై నీకు దయగలిగియో యాతనిని నీ వుపేక్షించియుందువు. కాదాచిత్కముగ నట్టికరుణ నీరసహృదయులను శత్రువులపైఁ గలుగుట యచ్చటచ్చట నుండవచ్చును.

శ్రీకం—నేను నీరసహృదయుఁడనా! ఎన్నియుద్ధములందు నీకు విజయముఁ జేకూర్పలేదు. నీరసహృదయుఁడనా—మొన్న జరిగిన మహాలయకళ్యాణములో రెండు వందల జనమును దస్యువగా నేను జంపలేదే! నేను నీరసహృదయుఁడనా? వెనుక చేసిన సేవలన్నియు దిగమ్రింగుచుకొని పోయితివా? దగ్ధమైపోయినవా? అంతంత మహాకార్యములు చేసినప్పుడు బహుమానము లేదేమి? సంతోషపూర్వకమైన కరకంపనమైన లేదేమి? ఇప్పుడుతిట్లా? శిక్షలా? చెఱసాలలా? ఏదో రహస్యలోపము కలిగిన దనియా? ముందుఁ జెప్పవలసినది వెనుకఁ జెప్పితిననియా? ఏమి సరసుఁడవు! ఏమి యింగితజ్ఞుఁడవు! ఏమిప్రభుఁడవు.

సోమ—చంపెదను. జాగ్రత్త!

శ్రీకం—అంతే ప్రయోజనమగునెడలఁగాని—వలదన్నవారెవ్వరు. చావునకు భయపడినవాఁడనైనయెడల సేనాధిపత్యమేల చేయుచుంటిని. అనేకపర్యాయములు శత్రుకోటులఁ జిక్కుకొనియున్న నిన్ను ఘోరగుండ్లజంకక యేలరక్షించియుంటిని. నేను

జావునకు భయపడినవాఁడనై యుండినయెడల నిప్పుడిటనుట తటస్థించియుండదే. నేను నిన్నుఁ జంపసక్తుఁడను లేను. నీవు నన్నుఁ జంపసక్తుఁడవు లేవు. సేవకుల శక్తియోగ్యతల నెఱుఁగని నీవంటిప్రభుని నాశ్రయించినందులకు నిట్టివారియొక్క నావంటివానిని సేవకునిగాఁ గూర్చినందులకుఁ జేతనైనయెడల బ్రహ్మదేవునిఁ జంపవలసినది. నీవంటివారు నావంటివా రెందఱుజచ్చిన లోకమునకు నష్టము! ఇప్పటిబ్రహ్మను జంపినయెడల భవిష్యద్బ్రహ్మ విశ్వాసవంతులైన సేవకులను సృష్టించునేమో. భటులారా! ముందునడువుఁడు. నన్నుఁ జెఱసాలలోనికిఁ గొనిపొండు. (శ్రీకంఠదాసుఁడు భటులతో నిష్క్రమించును.)

సోమ — హా. నిర్భాగ్యుఁడు ముసలివాఁడు — చావు. కారాగృహములోనే చావు. మేమే రాజులము. రాజునకుఁ బ్రజలు దయతో నిచ్చునవియును, మేమే శౌర్యవంతులము. రాజునకు నిజముగ చేయవలసినవియును, మేమే సర్వాహోగ్యులము. రాజునకు రాజ్యమునందు ముందుగు వచ్చినవియును దగినలుగు పెద్ద యుద్యోగుల నప్పుడప్పుడు సాగనంపి ఎరాగమయుండినయెడలఁ గాని మిగిలినవారికి బుద్ధిరాదు. నాయందనే పనిజేసి నున్నదని యానిసనానికైన గనులు ప్రవిత్తిమీఁదికి రాని యుఁగూడదు. తలపాగలు దాంపత్య 'పట్టీ'యని బ్రాహ్మణాగ్రహారమున బైబారు దీనికొని బజాయించు లనంట. [illegible] నొకని అననే యంతపనియు జరుగు చున్నదన్నమాటయేమి? గడియారముననుండు నెన్నియో మేకులతో పెద్దచక్రము నంతే. చక్రము తిరుగుటకై మేకులు నుండవలెను. [illegible] మేకు విరిగినను చక్రమును సరిపడెను. ఆస్థానతంత్రమున ప్రధానుఁ డొకఁడు కూటమి; బానిసయు నొకఁడు టిపి. ప్రధానునకు బుద్ధి చెప్పుట కెప్పుడు బానిసను చేర్చ వలయును. బానిసకుఁ బుద్ధి చెప్పుటకై ప్రధానునొక ప్పుడు తన్నవలయును. మనుష్యమునుఁ డక్కడా చేతులు మూడున్నగాని స్వపహోము కలుగవుగా నుండదు. కోపముఁ దెకొనాతులు! సక్రమాయశ్చిత్తమని, వారప్రాయశ్చిత్త మని, మహాప్రాయశ్చిత్తమని పలుకుచే తలించుచుండెను. రాజు కరినత వదలినయెడల మాత్రము కార్యమేమియు లేదు. కొండెమాడిన నేలు దుష్టుకొదువుగు. పంచ్లాడిన పాయి పలుపుత్రాడు. నా యోగ్యతను భటులు యోగ్యతగా భావింతురా! ఊహు. చేతఁగానితనముగా భావింతురు. మా నాటి చదువ్వకనముగాఁ భావింతురు. మేము పటి మటీముకలమని యెంచి మాయోగులు దిరుగ కోరంభింతురు. మావంకలు సరి చేయుఁబూనుదురు. మామాటలకుఁ దమమాటలతో రసవృష్టి కలుగఁజేయుటకు మొద లిడుదురు. మా నవ్వులను వారే నవ్వుదురు. మేము వ్రాయవలసిన యాజ్ఞలను దామే యిచ్చుట కుపక్రమింతురు. మే మూరక సైనికస్త్రీగ్రహములని యుంచి యొకపంకఁ జేయుట్లెప్పి యొకటిరెండు [illegible] సేయుదురు. వీవుడునాఁడ రామరాజు యుద్ధము జరిగింతురు. వేరులేని వృక్షముల గింజలేని పండు పుట్టించి నోరులేని చిలుకచేతఁ గొట్టి కింతురు. అబ్బ-అబ్బ [illegible] యెంతసేవు బడితెబాజాచాణక్యనీతి దీని కందదు. దీనికిఁ గాలిన రాజనీతిశాస్త్రము లేదొక్కటి లేదు. కాకపోయిన నాపురోహి తుఁ డెక్కడ! నా ప్రబలశత్రుఁడైన దేవరాజును దన యింట దాఁచుకొనుక్కడ! ఎవఁ డురా అక్కడ?

(నేపథ్యమున) మహాప్రభూ! సేనాధిపతి చెఱసాలలోఁ బ్రవేశించినాఁడు. తిరుగ నేమి సెలవు?

సోమ—పురోహితు నిట్లుఁ బంపుము.

(నేపథ్యమున) చిత్తము.

సోమ—ఈసేనాపతి లేనంతమాత్రమున నిప్పుడుపచ్చిన నష్టమేమున్నది. ఆతని స్థానమున మఱియొకని నియమింపవచ్చును. అదిగాక మిగిలినవారింక నలుగురున్నారు కదా—రాజ్యముపోయి, తండ్రిపోయిన దేవరాజు బ్రతికియుండినయెడలఁ దిరుగ నెంత కాలమునకో గాని యింతటఁ దలయెత్తఁగలఁడా. అప్పటి కేదైన నొక మాయాతంత్రము జరుపక యుందునా.

(చంద్రశేఖరస్వామి ప్రవేశించును.)

సోమ—(లేచి) ఓమ్ గురుభ్యోనమః—శ్రీపరమగురుభ్యోనమః హా–హా–హా– (వికటముగా నవ్వును)

చంద్ర—(తనలో)

గీ. చుంబనము సేయఁ గరువంగఁ, జూచుఁ దాఁచు
చెవులు నిక్కించుఁ దన్నునం చినహయంబు
సాపడఁగనున్న మొసలి బాష్పముల విడుచుఁ
గొట్టుటకుముందు నవ్వును గోపనుండు.

ఈపూట నాకు దేవాదేవేషుతప్పదు. కాని–కానున్నది కాకమానునా!

గీ. ధరణిపతియున్నమెట్టులో తన్ను నట్లె
ప్రభునిజట్టయెట్టిదో చేతి బడితె యట్లె
కువలయేశుని పెట్టెట్లొ కొట్టునట్లె
అద్ది గ్రహియించి యిదివల దనుటతగునె!

సోమ—శ్రీమచ్చంద్రశేఖరభగవత్పాదాచార్యేభ్యోనమః—ఏదీ ఒక్క ఆశీర్వచనమువినవలె! శతంజీవే–ఏదీ.

చంద్ర—'శతంజీవే' [అని చదువును]

సోమ—ఏమండురా శతంజీవే—నేనా, దేవరాజా? ఏగొంతుకగొయ్య. ఆఁ! ఎవఁడురా అక్కడ. (ఇద్దరుభటులు ప్రవేశింతురు) భటులారా! వానిచెవులు పట్టుకొనుఁడు.

(ఇద్దఱు చెఱియొక చెవి పట్టుకొందురు)

సోమ—నా కోపము తీరలేదు. వెనుకకు ముందున కీడ్చుఁడు. ఆలాగున–అదిగో ఆలాగున–భటులారా! వానిచెవుల కుండలముల లాగివేయుఁడు. సీలలు ప్రాప్పటకాదు– చెవులఁ ద్రెంపుఁడు.

చంద్ర — హరహరా — హరహరా (చెవుల నీలలు త్రిప్పి దండములుఁదీసి) బ్రాహ్మణమేధములో సోమయాజివగు నీకా దండములు తగినవి ! రాజేంద్రా ! క్షమింపుము — (అని రాజునెదుటఁ బెట్టును.)

సోమ — బ్రాహ్మణమేధ మింక నేది? నిన్నెవరును చేపఁ ద్రొక్కింపక మానుదునా. నీ మాంసమును వండించి నా నేఁటినక్కలకు పెట్టింపనినేల యున్నదా — ఏదీ, ఆశ్లోకము — విశ్వాసఘాతుకుని మాంసము నక్కలైన స్పృశింపవను శ్లోకము నిజమగునో కాదో చూడక మానుదునా — నీవు నాచేతిలోఁ జిక్కు నిశ్చయము. సేనాధిపతియంతవానికే లెక్కలేదు కాని —

చంద్ర — హాహా — సేనాధిపతిని జంపించితివా యేమి ?

సోమ — శిరఃఖండన మహోత్సవమునకు ముహూర్తము వచ్చుటకే నిన్ను రప్పించితిని. తారాబలచంద్రబలములు కుదిరినయెడల నీ శుభకార్యముకూడ నిపుడే జరిగింపఁ దలంచితిని. నేను నెట్లీపడితిని గాని నీవు రాజ్యమెల్ల మమ్మునాయెడల మీరిద్దరూ గలిసి కుట్రచేసి దేవరాజున కధికారమిచ్చి రక్షించియుందువు! మీయిద్దరి కొక్కముహూర్తము చాలు — భటులారా! మీ దండములు చెరియొకటి తీసికొనుఁడు — నేను రమ్మన్నప్పుడు రావచ్చును పొండు.

భటులు — (నిష్క్రమింతురు.)

చంద్ర — ఇప్పుడు మీరన్నవేగమునకే సేనాపతిని చెఱసాలలో నుంచినయెడల నాతనిని వెంటనే విముక్తునిగాఁ జేయుఁడు.

సోమ — నీకుఁ బ్రధానత్వముకూడ నీయనక్కరలేదేమి ? నీవు మంత్రివని నేర్తువు. అతఁడు సేనాపతిత్వము నెఱిఁగించును — సర్కారు ఖజానాత్రిగంటలో నాకిక లిపి నాకిచ్చి నా సింహాసనముమీఁద దేవరాజును సింగారింతురు. మీరిద్దరు కాకపోరు — జోడుగుండ్ల తుపాకితో మిమ్మిద్దరి నొక్కవ్రేటుతోఁ జంపకుందునా.

చంద్ర — మహాప్రభూ ! నన్ను మీబుద్ధికిఁ దోఁచిన చిత్రవిచిత్ర కల్పన ననుసరించి శిక్షింపవచ్చును — కాని సేనాధిపతి నేమియుఁ జేయఁదగదు దేవరాజు మాయింటికి వచ్చుటయు మాతఁ డెఱుఁగనే యెఱుఁగఁడు. నే నభయమిచ్చుట యింతకంటె నెఱుఁగఁడు. అతఁడు దేవరాజని మొదట సేనాధిపతి సందేహించినమాట సత్యము — మున్నాటికి సత్యము — అతఁడు నా బావ యని చెప్పి నే నాతని మోసపెట్టితిని. నేనే రాజద్రోహిని. అతఁడు కాఁడు — అతనికి శిక్ష తగదు. శిక్షకుఁ దగినవారిని శిక్షింపకపోవుటకంటె శిక్షకుఁ దగనివారిని శిక్షించుట రాజ్యకల్లోలమునకుఁ బ్రబలతరకారణము.

సోమ — నిగొంతుక గ్రామ్య — రాజనీతులు నీవే నాకుఁ జెప్పుచుంటివటరా ! సోమనాథదేవుని యన్నను దేవరాజునకమే కాదటరా ! నీ రాజనీతి, నీబుద్ధి కాలిపోను. ప్రభుద్రోహి — పరాభిమాని — పశువా —

చంద్ర — అయ్యా! వాక్పారుష్యము కూడదు — అది ప్రభువులకు బొత్తిగా కూడదు.

పూర్ణిమ

సీ. మూఁడువైపులందు । మున్నీటి చెలువయుఁ
బైన మంచుకొండ । బాగుచెలువ
గంగతల్లిమొదలు । కావేరివఱకును
నడుమనున్న పుణ్య । నదులచెలువ
మట్టిపురుగుమొదలు । మహిపతివఱకొక్క
పూతతత్త్వమనుచుఁ । బూర్వులైన
జిడుమఁ బాపమనుచుఁ । జెప్పిన బుద్ధుని
ప్రేమమతపుసుధల । వెల్లిచెలువ
అన్యతారణమున । కాత్మ దుర్గతిజూడ
నట్టి యోగి సుద్ద । బోట్లు చెలువ
రామతారకమును । బ్రజలెల్లఁ బాడిన
పుట్టతేనె కవిత । పొలుపుచెలువ
ఇంతచెలువ యుర్వి । యెల్ల వ్యాపించిన
యింతచెలువఁగలుగు । నిటను బుట్టి
అగ్గిపలుకు లెట్లు । లాడెదవకటా
సహజమైన ప్రేమ । చెలువ విడిచి.

సోమ—అబ్బ! అబ్బ! మాకిప్పుడు నీ దేశోపదేశ మెవరడుగుచుంటిరా, చండాలుఁడా! నాకడుపుగాల్చిన నీ నెత్తిపైఁ బిడుగు పడదుగా! నా ప్రక్కను శూలమున బొడిచిన నిన్ను నగ్గిపై ముగుపెట్టుకొనుచుందును! మండుచున్న యగ్నిపర్వతమునుండి మలయమారుతము వచ్చునంటరా!

చంద్ర—కఠినవాక్యములేల! మీ చేత నధికారముచెల్లును. మహాప్రభూ! నేను రాజద్రోహమొనర్చితిని. అట్లొప్పుకొనుచున్నాను. పరుషవాక్యములు రానీయకుండ నన్ను శిక్షింప వేఁడుచున్నాను.

సీ. కత్తిచేత జనునికాయంబు । దెగుఁగాని
నోటిచేత మనసు । తూటుపడను
దారుఘాతమునను । దళభగ్నమగుఁగాని
తిట్టుచేత మనసు । దెగుట నిజము

సోమ—కృతఘ్నుతచే నాత్మను దగులఁబెట్టుకొనిన యధమాధముఁడవే; ఇప్పుడు మనసు దెగునని యెఱిగితివేమిరా?

చంద్ర—మహారాజా! కృతఘ్నతా దోషమని నెఱుంగకపోలేదు కాని, యాపన్నుఁడగు నతిథికి బ్రాహ్మణవిధి ననుసరించి యిచ్చిన యభయవాక్యమును మీఱుట యంతకంటె దోషమని నేను దేవరాజానతుల నట్లాచరింపవలసి వచ్చెను.

సోమ—అనఁగాఁ గృతఘ్నతకంటె నన్యోన్యకథనము దోషతరమని యట్లొనర్చితివి. ఆమాట స్పష్టముగా నేడువరాదా! అంతేకాదా!

చంద్ర—(సందేహించుచు) ఆ. అంతే.

సోమ—అట్లయిన దేవరాజా నీ బావయని యేల నోగగడ్డిఁ దింటివి?

చంద్ర—ఆపన్నుఁడగు ద్విజుని గన్గొనుచు సత్యవ్రతమునవస్థనని యట్లు చేసితిని.

సోమ—ఎక్కడి కెక్కడను విశేషమాత్రముల—ఎక్కడికెక్కడను విఱువులు—దాని దానిగృహములో దాఁచుటా! 'ఎవఁడైనఁ గనిపట్టించో నీమె మాపినపల్లిగా నిలచుటా? దాసిదానినిఁ దల్లి చెల్లెలనఁ వేమిరా బ్రాహ్మణ శౌర్యాభ్యుఁదా యని యెవ్వఁడైనఁ నడుగ 'వారిజాక్షులం' దనత్యవాడ వచ్చునని వైశేషికసూత్రమును చెప్పుటా! ఏదేనా బ్రాహ్మణత్వము! కల్లు త్రాగఁగూడదని శాసించితివి కదా నీవేల త్రాగితివిరా ద్విజపశువా యని యడుగ శక్తిపూజలో నది సమ్మతమే యని సాధించుటా! మాంసమును తినఁగూడదని శాసించితివిగదా మాంసమేల తింటివిరా బాపనపిశాచీ యని యడుగ ముష్టికౌర్యములం దది విధియని నిర్వచించుటా!

చంద్ర—మహారాజా! అట్లె నోరుజారినాను. యింకఁ జాలించుము.

సోమ—(లేచి) నేను జాలించుట కాదు. నిన్నుఁ జంపెదను. చావుము చండాలుఁడా! చావుము. (జుట్టుపట్టుకొని కత్తితో నఱుకఁబోవును.)

కాత్యాయని—(ప్రత్యక్షమగుచు ప్రవేశించి) హా! రాజేంద్రా! నన్నుఁ జంపుము నన్నుఁ జంపుము. దేవరాజును నాయింటఁజేర్చినది నేను. దేవరాజని తెలిసుకొని యాతని రక్షింతునని మంగళసూత్రముతోఁ బ్రమాణము చేసియుంటిని. ఈనాఁ డిప్పటికింకఁ గోట లోనే యుండుటచేత నీ సంగతి నేమియు నెఱుఁగఁడు. తరువాత దెలిసి నన్ను బహు భంగుల దూషించినాఁడు. నీ యెడలఁ గృతఘ్నుఁడౌట కెంతమాత్ర మిష్టపడలేదు. తుదకు ఆపన్నుఁడైన యతిథినిఁ గాపాడ నోరురాక భార్యమాటఁ ద్రోసివేయనేరక, అభయవాక్యమును మీఱలేక యట్లాచరించినాఁడు. దీనికిఁ దోసమును మూలమును నేను; నన్ను శిక్షింపుఁడు. మహారాజా! ఆతని వదలివేయుఁడు.

చంద్ర—కాత్యాయనీ! హా! ఏమిపని చేసితివి. పరలోకమున యమునిచే శిక్షనొందనక్కఱలేకుండ నిక్కడ రాజుచే శిక్షనొందుచుంటినని మహానందము నొందుచున్న నాకుఁ దిరుగ సంతాపమును గలుగఁ జేసితివా?

సోమ—కాత్యాయనీ! అందుచేతనే యుపకారాపకారము లన్నిటికిఁ గలయూపు మగవానిని జంపవలసినదే. సాధారణముగా నాఁడుదానికి నీతిలేదు. మగవానికి బుద్ధిలేదు.

కాత్యా—అట్లయిన నిద్దఱనుగూడఁ జంపుము. ఆహితులను బహిరంగముగాఁ జంపలేక పురోహితదంపతులను స్వయముగాఁ గోలారివలెఁ జంపుటకు సిద్ధపడిన మహా

రాజే దేశమునకుఁ బ్రభుండైనప్పుడు దేవాదృష్టమునకుఁ జెప్పవలసినదేమి? కాని— ఇంతటను దేవరాజు నాకిష్టమువాలక యాదృచ్ఛికముగాఁ దలుపుదీసియుండుటచేత మా యింటఁ బ్రవేశించినందులకేగదా నాకీశిక్ష! సామాన్యప్రకృతి ననుసరించి మే మాతనికిచ్చిన యాతిథ్యమునకే కదా నాకీనాలుకకోత! సెబాస్! సెబాస్! నీవు శౌర్య వంతుఁడవైనయెడల మేముచేసిన ఈపనికి నీవు శిక్షింపను మొదల్పవలసినదే! శత్రువు ప్రబలవ్యాధిలో నున్నాఁడని తెలిసి వైద్యవేషము వేసికొని యాతని ప్రాణము కాపాడి యాతనిని దృఢగాత్రసంపన్నునిగఁ జేసి పిమ్మట నాతనితోఁ బోరాడిన మహాశూరుల ముందు నీవెట్టివాఁడవో. నిదురపోవునప్పుడు గొంతు నులిమియో, అన్నములో విసము పెట్టించియో, కూఁతుప్రక్కలోని కాకర్షించి, గుమ్మములో త్రాఁచుపామును గఱపించియో శత్రువులను జంపుటయే మహాపౌరుషమనుకొనువాఁడివి కాబోలు. డేగ కన్నట్టె తెఱచి చూచునప్పటికి మిగిలిన పక్షులన్నియు గజగజలాడి క్రింద బడినట్లు ప్రతాపశాలి పేరు వినునప్పటికే శత్రువులు చైతన్యముఁ దక్కియుండవలసినదే. దేవరాజా! నీ బారి పడ కుండ మేము తప్పించినందులకు మాపై నాగ్రహించితివా? లోకమంతయు దేవరాజు పక్షమున జేరి నీపై దాడివెడలినను నీవు చెక్కుచెదరక యుండవలసినది. అంతుదాన నైన నేను దేవరాజా నెట్లు రక్షింపఁగలను? పురోహిత బ్రాహ్మణుఁడైన యాతఁడాతని కెట్లు సాహాయ్యమాచరింపఁగలఁడు? అట్టిచో మామూలమున నే నీవు దేవరాజు స్వాధీ నుఁడు కాకపోయెనని తీవ్రపడుచుండుట తగునా! నీవు బెదరించుటవలన నీ పక్షిని నేను నోటలేకపోయితినని కూఁతును గొట్టువాఁ డేమంత గుణికలవాఁడు. నీవు మాయిం టిలో నుంటచేత నాభార్య నాకు స్వాధీనురాలు కాకుండెనన్నదని యత్తగారి బోడి తలపై తాయివేయునట్లు డేమంతమగవాఁడు!

సోమ—చాలు. ఇఁకఁజాలించు. ఇఁకఁజాలించు. భటులారా! రండు. (ఇద్దఱు భటులు ప్రవేశింతురు) మీరు వీరి నిద్దఱను చెఱియొక గోతిలో గొంతువఱకుఁ బూడ్చుఁడు. పూర్తిగాఁ బూడ్చినయెడల వెంటనే చత్తురు. అది నాకిష్టములేదు. గోతులను శీఘ్రముగా ద్రవ్వుఁడు. వీరిని బ్రతికించిగాని నేను గోటలోనికిఁ బోను.

భటుఁడు—గంగాశాలప్రక్కనే నిలువుగోతులలో వట్టివి రెండుమూఁడున్నవి.

సోమ—అట్లైన మఱింతమంచిది. కానిండు.

కాత్యా—రాజా! మాయిద్దఱ నొక్కగోతిలోనే పూడ్చి పుణ్యమును గట్టుకొనుము.

సోమ—అందులకు నాయాక్షేపణలేదు. భటులారా! ఒకగోత నిద్దఱనుంచుఁడు. భటులారా! కాపక్కఱలేదుగాని అయినను మీరీ ప్రక్కలనే కాపుండుట మంచిది.

(భటులు వారిని గోతిలో గొంతువఱకుఁ బూడ్తురు.)

చంద్ర—రాజా! నిర్దోషుఁడైన సేనాధిపతికి మాత్రము శిక్ష తప్పింపుము.

కాత్యా—రాజాధమా! బ్రహ్మహత్యాపాపము శీఘ్రముగ నిన్నుఫలించునుగాక.

సోమ—(నిష్క్రమించును.)

కాత్యా—నాథా! పరమదుర్మార్గుఁడు ఘాతపనిఁ చేసినాఁడు. హా! హా! హా!

చంద్ర—అతఁడేమి చేసినాఁడు?

గీ. మనకుఁ గష్టము రాజిచ్చు । ననుటె కాని
యద్ది రాజరాజిచ్చినాఁ । డనుట తగును
మనకు సౌఖ్యము రాజిచ్చు । ననుటె కాని
యద్ది రాజరాజిచ్చినాఁ । డనుట తగును
అశనిమేఘుఁడు పడవైచె । ననుటె కాని
వానిపై వారు పడవైచి । దాని నిలను
వర్షమును మేఘుఁడొసఁగు న । నుటె కాని,
వానిపై వాఁడొసంగును । దాని మనకు
మనకు సుఖమును రాజిచ్చు । మాటమైన
నతఁడు సుఖముకై చెడదేవు । లాడుటెల!
మనకుఁ గష్టము రాజిచ్చు । మాటమైనఁ
బ్రభుఁడు మనకంటెఁ గష్టముల్ । పడయనేల?
ప్రాకృతిమె సౌఖ్య దుఃఖకా । రణము వినుము,
ఈశ్వరుఁడు తత్ఫలము పంచి । యిచ్చువాఁడు,
గాని యీశ్వరునిందింపఁ । గలుష మగును
మనము మనలనె నిందించు । కొనుట తగును
మనుజపతిని దిట్ట । మఱియింత దోషంబు
మోఁతకూలి యతఁడు । దాతకాఁడు
వెట్టిపసికి నతని । దిట్టుటకూడనా,
ఇకను రాజుమాట । నెత్తవలదు.

కాత్యా—మీరు పురుషులు బ్రహ్మనిష్ఠాసంపన్నులు—మీరెట్లు సను కరింతురు—నేనాఁడుదానను—నాకేమియుమి? నాకు సుగతిసాగిన వేదము నూపిరి యుండ నాడు చుండఁగనే బోధింపరా.

చంద్ర—

గీ. మానవతికి నైన । మగవానికైనను
దర్భశయ్యనైనఁ । దలిరుసెజ్జ,

నైన నెల్లయప్పు । డర్థసాధనము పం
చాక్షరీజపంబె । యగునుగాదె.

'ఓం-నమశ్శివాయ' యని యనుము.

కాత్యా—ఓం నమశ్శివాయ-ఓం నమశ్శివాయ-ఓం నమశ్శివాయ.

చంద్ర—హర! ఓంహర-హా-మహాదేవశంభూ!' అని ఊపిరి బాగుగానున్నంత సేపు గట్టిగా నప్పుడప్పుడంచి లోనం బంచాక్షరిని నిశ్చలముగ జపించుకొనుము.

కాత్యా—హా! ఓం-హా హర-మహాదేవశంభూ—

చంద్ర—హా-ఓం హర-హా-మహాదేవశంభూ—ఇంక మాటలాడక జపము చేసికొనుము.

కాత్యా—నాథ గొంతు బిగిసికొని పోవుచున్నట్లున్నది. భయమువైచుచున్నది.

చంద్ర—ననుం జూపు. నన్ను జపమని రాజుతో మొట్టమొదట ధైర్యమున నీవరించితివే-ఇప్పుడు భయమేల ?

కాత్యా—అప్పుడు నాకేదో యావేశము వచ్చినట్లయ్యెను. అదిగాక స్త్రీని జంపడనుకొంటిని. నాథా! ఇంక నేమిగతి. ఎంతో సుఖముతో బ్రదికి యిప్పుడింత నీచముగాం జావవలసినదేనా.

చంద్ర—హెచ్చుతగ్గు లనుకొనినవి బ్రతుకులో కాని చావులో లేవు.

గీ. పండుటాకు చెట్టు । నుండి రాలుటలోను
బైనినుండి చుక్క । పడుటలోను
గలుగుభేదమేమి । కాలచక్రావేగ
మునను జారునన్ని । ముందు వెనుక.

చంద్ర—కాత్యాయని! అత్యంతస్వల్పమగు కాలము శుష్కసందేహములతో వృథపోనీయక మృత్యువుకి సర్వసన్నద్ధురాలవై యుండుము. మనుజున కింతకంటె మంచి సమయము లేదుసుమా!

కాత్యా—నాథ మతిలేదు. మీరెక్కడకుం బోవుదురో నన్నుగూడ నక్కడకుం దీసికొనిపొండు-నేనుం ద్రికరణశుద్ధిగా మీ ధర్మపత్నిని. మహాత్మా! ఇక్కడ నొక్క గోతిలోనున్నట్లే యెక్కడనో అక్కడకూడ నొకచోటనుండునట్లు చేయుండు.

చంద్ర—అబ్బ-పోనిమ్ము-మాటలాడకుండ నుండలేవా?

కాత్యా—నేనుండలేను-తలయిటుపెట్టుమండా నావంక పెట్టుండు (ఏడ్చును.)

(నేపథ్యమున) అమ్మా! ఏడువకుము-వచ్చుచున్నాను.

కాత్యా—నాథా! ఎవ్వరో మనల రక్షించుటకు కాంబోలు వచ్చుచున్నారు.

(పద్మిని ప్రవేశించును.)

పద్మి—అమ్మా! స్వామిగారు, మీరు నెట్లున్నారో చూచి మీకుఁ జేతనైన సాయమును జేయుమని మాయమ్మ సర్వమంగళమ్మగారు నన్నుఁ బంపినారు.

కాత్యా—భగవంతుఁ డామెకు మే లొసంగుఁగాక! నీ వొక్కతెవే వచ్చితివి గదా, మాకేట్టిసాయముఁ జేయఁ గలవు? కాని అప్రక్కను భటులు లేరా?

పద్మి—వారు మార్గమున నిద్రించుచున్నారు.

కాత్యా—ఇప్పుడేకా గా అప్పుడే నిద్రించుచున్నారా?

పద్మి—[illegible]లలోఁ జొచ్చి దాఁగిన యీ మహాదుష్టులకు నిద్రగాక మరేమున్నది? అమ్మా! మిమ్ము [illegible]లకు విడిచికట్టినారని తెలిసి బంధములు గోయుటకు కత్తినిచ్చి యామె నన్నుఁ బంపెను. [illegible] యామెతోఁ [illegible] సహాయులను దీసికొని వత్తును. భయపడకుండుఁడు. ఒక్కక్షణములో వత్తును. (పోవును)

కాత్యా—నాయనా! బ్రతుకఁగలమని తోఁచుచున్నది. ఇదిగో [illegible] సేపటి నుండియు మాటాడకున్నా[illegible]? [illegible] లేదు.

చంద్రి—[illegible] లేదు.

(నేపథ్యమున) తో [illegible]—[illegible]—పట్టుకొనుఁడు—మేము నిను హాని చేయము.

([illegible]) అయ్యయ్యో! అయ్యయ్యో! ([illegible])

కాత్యా—అయ్యయ్యో! అయ్యయ్యో! అదేమి?

(భీమసింహ, భైరవసింహ, కేసరిసింహ, చిత్రాంగజయుఁడు, పద్మినియుఁ బ్రవేశింతురు.)

భై—నేనుఁ [illegible]. [illegible]ములో నాయంతవాఁడు లేఁడు. [illegible] మొదటిముద్దు నాది. [illegible] పెట్టుకొన్న ముద్దులకంటె నొక్కక్షణము పెట్టుకొన్న ముద్దున్నదే అది నిర్భేద్య[illegible]ము.

భీమ—నిక్షేపమై [illegible]మేమి, నీ మొగము! అర్థములేనిమాట—

భై—(అప) అరము చూచినయెడలఁ గవిత్వము చెప్పినావే—

కేశ—(అప) భైరవన్నా! [illegible] మనము వచ్చినపని యింకో చూచుకొనవలయునుగాని లేనిపోని గొడవలలో దిగఁగూడదు. [illegible] చంద్రశాసనుఁడో మెలఁగుచున్నాడు.

శత్రు—(అప) ఎంతచండశాసనుఁడు గానియెడల నేను గిల్లు మానివేయుదునా! జలగ రక్తముపీల్చుట మానెనని వినియుంటివా?

భీమ—(అప) అందుదానిని గప్పులలో బడినయెడల [illegible] యిక్కడ వచ్చిన వారమే. కావున మనపని [illegible] కొంటె పగగు. అమ్మా! ఈయనఁ బురోహితుఁ డెవరు?

పద్మిని—ఆయనతో మీ [illegible]యున్నది?

భై—[illegible]గారికి [illegible] ముహూర్తము పెట్టవలయునుగాదా?

పద్మి—ఆయన చంద్రశేఖర స్వామిగారు.

భీమ—ఆయనకొక భార్యయున్నదా?

పద్మి—ఆమె పేరు కాత్యాయని.

భీమ—సరేకాని వారిల్లెక్కడ?

పద్మి—దోచుకొందురా యేమి?

భీమ—ఊఁహూ—వారితోఁ బనియున్నది. ఇదివఱకు విన్నవైఖరిననుసరించి వారి యింటికి వెళ్ళియుంటిమి. ఇంటికిఁ దాళము వైచియున్నది. వారెద్ద అచ్చటనున్నారో చెప్పినయెడల నీకేమైన నిచ్చెదము.

పద్మి—వారిని మీరు హింసింపమని ప్రమాణముచేసినయెడలను, నన్ను బాధింపకుండ వదలివైచునెడలను, వారిని మీకుఁ గనఁబఱతును. వారు మీసాహాయ్యమును గోరఁదగినస్థితిలో నున్నారు.

భీమ—కాళికమ్మ పాదాలతోడు. ఆయన కాళ్ళను నెత్తినిబెట్టుకొందుము. నిన్ను వదలిపెట్టుదుము.

పద్మి—అటులైన రండు. (వారు చంద్రశేఖర స్వామియొద్దకుఁ బోవుదురు.)

పద్మి—అదిగో చూడుఁడు. రాజశిక్షితులైనట్లున్నారు. ఇప్పటివఱకు బ్రదికియున్నారు.

భీమ—చూచెదవేమిరా? మన్ను తీసివేయుము. చేతులతో లాగివేయుము.

శత్రుం—ఇక్కడ బడితె లున్నవి. వంటకట్టెలు కొంబోలురా—త్వరా.

శేష—కానీ-కానీ-త్వరగా-త్వరగా.

(చంద్రశేఖర స్వామిని దొంగలు పైకిఁదీయుదురు. కాత్యాయనిని పద్మినిదీయును.)

భైర—చంద్రశేఖరస్వామిగారు! వందనాలు. కాత్యాయనమ్మగారు! వందనాలు. పద్మినీ నీవింకఁబొమ్ము.

పద్మి—(ఆప) వీరు మీకపకృతిచేయరు; భయములేదు. నేనుబోయి మాయమ్మగారితో నేమి చెప్పుదును?

కాత్యా—(సంతోషముగఁ బద్మినితో) మీయయ్య సంరక్షించితిననియు, దైవకటాక్షమున్న మరల గలిసికొందుమనియుఁ జెప్పుము. చూడుపద్మినీ నీవు సర్వమంగళమ్మకుఁ బ్రియదాసివి కావున నాతోవారమై మేమేమైన లేఖవ్రాయునెడల నది నీకు ముందుగాఁ బంపుదును. నీవామెకుఁ గనఁబఱచి యామెజాబును నాకుఁబంపుచుండవలెను. నీమాతృస్వామిని మాసఖ్యమింక నభివృద్ధినిఁబొందుఁగాక.

పద్మి—ఆజ్ఞ. పోయెదను స్వామిగారూ!

భైర—(చూప) నక్షత్రము తిరిగిరాకముందె, నిన్ను మరుపెట్టుకొందునో లేదో నాలిమాను. (పద్మిని నిష్క్రమించును)

చంద్ర—నాయనలారా! మీరెవ్వరు?

భీమ—ఎవ్వరైననేమి ? మీ మిత్రులము.

చంద్ర—మీరుచేసినయుపకారమే యీసంగతి చెప్పుచున్నది. మేము మీకుఁ బ్రత్యుపకారమెట్లుచేయవలసినదో చెప్పినయెడల నట్లు చేయుటకు సిద్ధముగా నున్నాము.

భీమ—మీరు మేము చెప్పినట్లు మాతో వచ్చుటయే మాకుఁ బ్రత్యుపకారము.

చంద్ర—మీతో మేమేల రావలయును ?

భీమ—మారాజుగారు మిమ్ములను దీసికొనిరమ్మని యాజ్ఞాపించుటచే వచ్చినాను.

చంద్ర—మీరాజుగారెవ్వరు ?

భీమ—ఆసంగతులేమియుఁ జెప్పవీలులేదు. నడువుఁడు.

కాత్యా—(ఆప) నాథా! సందేహముకక్కఱలేదు. వీరెట్టివారైనను మనయెడల మంచివారు. ఈరాజునొద్ద మనమింక నుండువారము కాముగదా !

చంద్ర—మేమురానియెడల మీరేమి చేసెదరు ?

భీమ—బలత్కారముచక్క నంతకంటె నేమున్నది ?

చంద్ర—ఎట్లైన మమ్ము దీసికొని వెళ్ళుటకే నిశ్చయించుకొనినారా?

భీమ—మానిశ్చయమెందుకు; మాప్రభువుగారి యాజ్ఞయది.

కాత్యా—(తనలో) వీరిప్రభువు దేవరాజై యుండుట కవకాశము కనఁబడదు. ఆతనిరాజ్యముకూడ యీరాజునకు స్వాధీనమైనట్లు తెలియుచున్నది. (ప్రకాశముగా) నాయనా ! మీప్రభువులెవరో చెప్పకున్నను మీరాజుదేశమేదియో చెప్పెదవా ?

భీమ—అమ్మా! క్షమింపుము; త్వరగ రండు.

చంద్ర—సరే నడువుఁడు. వచ్చుచున్నాము. (తనలో) హరహరా—ఏమిది? కొలది దినముల క్రిందటివఱకు కోటిచిక్కులు లేకుండెనే. ఉన్నదేదియోఁ దినుచు నెవరికిని హానిచేయక యసత్యమునకుఁ బోవక ప్రచ్ఛన్నముగ నొక పంచను గాలక్షేపముఁ జేయుచుంటినే. ఎన్నిమార్పులెంతలో వచ్చినవి. ఇవియన్నియు నేనే తెచ్చుకొన్నానా—నా యిష్టమే కనఁబడదే. నాబుద్ధికి పనియు కనఁబడదే. దేవరాజును నాయింటికి రమ్మంటినా ! అతనిని జేర్చుమని నాభార్యతో మాటయైనఁ జెప్పితినా. లేదే. అతఁడేల రావలయును! వచ్చినాఁడు. అతనిని నాభార్యయేల చేర్పవలెను! అతనిని వసలుకొనవలయునని మొదటినుండియు దేవుఁడాడితినే! ఎంతయో పట్టుపట్టితినే. ఏదీ నాబుద్ధి యక్కడ నేమిపనిచేయఁగలిగినది ? అతనికొఱకు నసత్యమాడితినే! కులభ్రష్టతనొందితినే. ఇంతకంటె మహాపతన మున్నదా. ఇన్నియేండ్లవాఁడనైన నేను బుద్ధిప్రాబల్యముగనే యిట్లు పతితుఁడనైతినా. ఏవిషయభాగము నపేక్షించి నేనిట్లయితిని. ఇచ్చటఁగూడ భగవంతుఁడిచ్చిన బుద్ధికి వినియోగములేకపోయెనే. కులభ్రష్టతగానుండవలసిన నన్ను రాజు గోత్రిలోఁ బూడ్చిపెట్టించెనే. పోని. బాగుగానేజరిగినది. ఆగోత్రిలోనే ప్రాణములు విడువవలయునని దృఢనిశ్చయుండనై యుండఁగా యిట్లగుటయేల? నాయూహయేమి-తుదకుజరిగినదేమి ? పోని. గోత్రినుండివిముక్తినొనవెంటనే యింకె రాజనుశబ్దమైన నుచ్చరింపకుండ వారు కాశీక్షేత్రమునకుఁబోయి యచ్చటఁ బ్రాణములు విడువ బలిష్ఠ

సంకల్పమును బూనియుంటినే. ఏదీ—అట్లు చేయఁగలిగితినా. ఈబుద్ధియుండి నాకేమి పనిచేయుచున్నది. పాపాత్ముఁడనైన నేనెక్కడ. వారణాసియెక్కడ; ఏకాండగుహలలో ప్రచ్ఛన్నముగ హరినామస్మరణ మొనర్చుకొనుచుఁ గాలక్షేపమొనరఁ జేయుచుండ యిప్పుడు వీరితోఁ దగుదునమ్మా యని ప్రయాణమా! ఎక్కడకు? దొంగలరాజ్యమునకుఁ గాఁబోలు. ఎందులకు—వారిప్రభువును సేవించుటకు. ఏమిరా యీపాపము—హాహా! పనిచేయని యీబుద్ధిని నరులకేల ప్రసాదించితివి. వారిని బాధించుటకై యిచ్చినట్లా—సుఖపెట్టుటకై యిచ్చినట్లా—కొడిగట్టి మినుమినుకున్న యీచచ్చు దీపము లేకుండినయెడల గాఢాంధకారములో మొండితోపుక్రిందఁ గ్రోసికొనిపోయి యుందుమేమో! ఎత్తుపల్లముగాను, పల్లము లెత్తుగాను, నడ్డముగానున్నది బయలుగాను, బయలుగానున్నది యడ్డముగాను గనబడుచును నీ భాగ్యములో సర్వదా గాలికి చెదరుచున్న యీకొరివిదయ్యపు వెలుతురుచే గాలిలోఁబడుటకుఁ దెలియకున్నారే. బ్రహ్మగ్రంధస్థానమున టంగుమని చెట్టుకొమ్మయో కొండయంచో తగులువఱకుఁ దెలియకున్నారే. హాహా! ఈప్రపంచపదార్థసిద్ధిని దెలిసికొనుటకే యక్కఱలేని యీయనేకమొల్లకాటితో నిన్నుఁ గూడఁ జూడవలసినదనియేనా నీయభిప్రాయము ?

భీమ—అయ్యా! రానేమి? నాకాలస్యమగుచున్నది. దగ్గఱదారియైనను జాల దూరమగుచున్నది.

చంద్ర—నీ వీడ్చుకొనిపోవుచుండఁగా రాకపోవుట యేల ?

గీ. ఇతని నతఁడీడ్చు వేఱొకఁ । డతనినీడ్చు
అంత అందఱనీడ్చు । కయ్యో జగతి
అందఱు స్వతంత్రరాజులూ । వాములయందు
బానిసలకంటె బానిసల్ । పనులయందు.

(అందఱు నిష్క్రమింతురు)

ఇది చతుర్థాంకము.

శ్రీ

పూర్ణిమ

పంచమాంకము.

ప్రవేశము—పద్మాసింహరాణుల పృథక్ బహిఃప్రవేశము.

ప్రవేశము—భైరవన్న-(పూర్ణిమను దేవరాజు తప్పించుకొని వచ్చిన మహారాజభటుని దుస్తులతో డవాలితో పద్మిని.)

పద్మిని—నీ వెవఁడవు?

భైర—రాజభటుఁడనని దుస్తులు చెప్పుచున్నవి; ఇదిగో డవాలి చెప్పుచున్నది.

పద్మి—అసంగతి నెఱుఁగకపోలేదు. నాతో నేమిపనియుండి నగరులోనికి వార్త నంపితివి?

భైర—నీతో పనిలేనివారుందురా! కోటతో సంబంధ మున్నవారికి దానితోఁ బని లేకుండఁ జెప్పునా?

పద్మి—చాలు. అధికప్రసంగమేల! నాతో నేమిపనియున్నదో వేగముగాఁ జెప్పుము.

భైర—చెప్పుటకై వచ్చి మానివేయనుగాని, నా మొగమువంక బాగుగాఁ జూచి మఱిమాటలాడుము.

పద్మి—నీచుఁడవైన నీవంక బాగుగాఁ జూడవలయునా?

భైర—ప్రధానుఁడుగారివంకఁ జూడవచ్చునుగాఁబోలు — ఆయనకుమాత్రము నాకంటె నెక్కుడున్నవా? కూటికిఁ దక్కువైనంతమాత్రమునఁ గుణములలో తక్కువయనుకొంటివా? మనుష్యునకుఁ గావలసినది సుగుణతకాని చక్కసొమ్మా? నీవు దాసివి, నేను బానిసవాఁడను. బ్రహ్మ నిన్ను నాకుఁ గుదిర్చినాఁడుగాని, ప్రధానునికి నిన్నుఁ గుదిర్చినాఁడా? ప్రధానత్వ మెప్పుడో యొకప్పు డూడునదిగాని, నా బానిసతనము పరమపదించువఱకు నిలిచియుండునదికాదా!

పద్మి—ఛీ. ఒడలు తెలిసికొని మఱిమాటలాడుము.

భైర—ఒడలు తెలియకపోవుట నీకా నాకా? ఒడలు తెలియకుండ మాటలాడుటయే తప్పైనప్పు డొడలు తెలియక చేష్టలొనర్చుట తప్పుకాదు కాఁబోలు. అందులో రాజద్రోహపుఁజేష్టలు.

పద్మి—(అదరిపడి) ఆఁ-ఆఁ-అట్లనెదవేల?

భైర—అనకపోవుటయేమి? విజయోత్సవములలోఁ గడపటిరాత్రియందుఁ బురోహితుని, వాని భార్యను గోఁతినుండి—

పద్మి—(కెవ్వుమని కేకవైచి) ఆ-ఆ.

భైర—నలువుర దొంగముండకొడుకులచే నూడలాగించుట రాజద్రోహము కాదు కాఁబోలు.

పద్మి—ఆ-ఆ. నిన్నిట్టు దొంగమాటలాడుమని యెవ్వరుచెప్పినారు? నాపై దొంగనేరములు కల్పింపుమని యెవరు బోధించినారు? ఏది చిన్నమ్మగారితోఁ జెప్పక మానుదునా; జాగ్రత్త.

భైర—తొందరపడకు. చిన్నమ్మగారి తక్కువయేమి? చిన్నమ్మగారు తలఁగదలుపకపోయినయెడల పెద్దదాసమ్మగారు కాలుగదుపునా. ఉండు-మఱియొకసంగతి-క్షమింపవలయును. నేను దప్పుచెప్పితిని. కాత్యాయనమ్మను పైకీడ్చినది నీవుకాని దొంగలలోవాఁడుకాఁడు.

పద్మిని—(తనలో) అమ్మయ్యో! కోపమునిఁగిపోయినదికదా. (ప్రకాశముగా) నీవేమి, కంటితోఁ జూచినట్లే మాట్లాడుచుంటివే!

భైర—చూడలేదాపతీ; ప్రక్కలనున్న యిద్దఱు పారాజవానులలో నేను మేలుకొని యుండలేదా?

పద్మి—సరే. ఏదో యొకటి కల్పించినావు. నీబుద్ధికి సంతసించితిని. నీకేమైన పారితోషిక మిప్పించెదనుగాని యీవార్త నింతటితో సంహరించెదవా వ్యాప్తిఁ జేయుదువా?

భై—పారితోషికమనఁగాఁ బైసయైనయెడల నాకక్కఱలేదు. అదిగాక నీవీయవలయునుగాని మఱియొకరిచే నిప్పింపనక్కఱలేదు.

పద్మి—ఇంతటితో నిది యడఁగిపోవునుగద.

భైర—ఒక్కముద్దుతో నంతయు నిర్మూలమగును. ఒకటి_ఏదీ.

పద్మి—అశ్చే-కోటలో ముద్దు పెట్టుకోఁగూడదు.

భైర—అట్లు ధర్మశాస్త్ర మున్నదా! కవిసమయమున్నదా!

పద్మి—అవి లేకపోవచ్చునుగాని, ఆట్టి యాచారముమాత్రము లేదు.

భైర—సత్క్రమము తిరిగి రాకుండ నిన్ను ముద్దుపెట్టుకొందునని నేను నాఁటిరాత్రి శపథము చేసితిని జ్ఞప్తియున్నదా?

పద్మి—ఆ-ఆ-నీవెవఁడవు?

భైర—నేను భైరవన్నకవిని. ఆనల్వురు దొంగలలో నేనొకఁడను.

పద్మ—అయ్యయ్యో! ఘోరాజవానుచేత ముద్దు పెట్టుకొనఁబడుటకుఁ గోరఁబడి నందులకే యేడ్చుచుండగా పైఁగఁ బచ్చిదొంగవుకూడనా-నీగొంతుక గోయ-ఒడలుజలదరించుచున్నదిరా.

భైర—ఆజలదరించుటే సంచారిభావము.

పద్మ—నీసంచారిభావము చట్టుబండలైనట్లే యున్నది.

భైర—కాని యొకముద్దు.

పద్మ—ఇప్పుడుకాదు-తరువాత నింటికి వత్తువుకానిలే-చూడు-రహస్యము బయలైనదేమో యని నాగుండెలు తల్లడిల్లిపోయినవిసుమా-కాని, నీవు మాయాసన్యాసిభటుని దుస్తును ఆపేరు ఆపేరుగల దవాలియు నెక్కడినుండి వచ్చినవి?

భైర—భగవంతుఁ డిచ్చినాఁడు. (తనలో) ఈయూరి వెలుపలనున్న పెద మఱ్ఱిచెట్టుక్రిందఁ దూర్పువైపుగాఁ ద్రవ్వి యీదుస్తును దవాలిని దీసికొనుచుని మహాదొర సెలవిచ్చినాఁడు—అతఁడు వాని నక్కడ నెందులకు బ్రాతిపెట్టెనో తెలియదు.

పద్మ—ఇప్పుడు నీవిటకు వచ్చుటకుఁ గారణమేమి?

భైర—పురోహితునిభార్య నీకొక యుత్తరమిచ్చినది. ఒక చిన్నపెట్టె నిచ్చినది. ఇదిగో తీసికొనుము. (ఇచ్చును.)

పద్మ—సంతోషమే-నే నిఁక నాలసింపఁగూడదు. లోనికిఁ బోవలెను—నీవు తిరుగ నెప్పుడు వచ్చెదవు?

భైర—నీయిష్టము.

పద్మ—నేను వచ్చువఱకు నీవు కోటముందే యుండుము.

భైర—సరే. (నిష్క్రమించును.)

పద్మ—(పరిక్రమించి) లోనికిఁ బోవుదును.

[వెనుకఁ దెరయెత్తఁగ నంతఃపురము—సర్వమంగళ కూర్చుండి ప్రవేశించును.]

సర్వ—పద్మినీ! నీతోఁబాటు వచ్చినవా రెవరు?

పద్మ—ఈలేఖయు, నీపెట్టెయుఁ దెచ్చినవారే. (సర్వమంగళ కిచ్చును.)

సర్వ—ఈయుత్తరముపై నీపేరున్నదే!

పద్మ—పేరు నాదేకాని, వ్యవహారమంతయు మీదైయుండును.

సర్వ—అటులైనఁ జింపనా?

పద్మ—అభ్యంతరమేమి?

సర్వ—(అట్లుచేసి తాను జదువుకొనుట నభినయించును.)

పద్మ—ఏమనెనమ్మా-ఉత్తరమునుండి జాఱిన దీపెట్టెతాళము కాఁబోలు.

సర్వ—ఔను. ఆపెట్టె తెఱువుము.

పద్మి—(అట్లుచేసి దానిలోనున్న ముత్యాలహారమును దీయును.) ఇదిగోనమ్మా—ముత్యాలహారము.

సర్వ—అబ్బా! ఎంతపెద్దముత్యములు!

పద్మి—మాయముత్తెములుకావు కాబోలు! అమ్మా! అద్దముతెచ్చెదను. మెడలో నుంచుకొనుఁడు.

సర్వ—అక్కడనే దగ్గెయుంచుము. కాని—పద్మినీ! ఉచ్చు గొంతునకు దిన దినము బిగియుచున్న ట్లగపడుచున్నది. నీ నిజమైన యభిప్రాయము స్పష్టముగా నొక్కసారైనను జెప్పలేదు. నాకా వైపున దృష్టి పోలేదని కదా యని నెంచి నీవు నా తలపులకు వెనుక యడుగు వేయవలదు. సాధారణముగా నాను లక్ష్యముగానికిఁ బ్రతిధ్వనులగనుందురు. నేను మఱియెవ్వరితోడను విచారింపఁదగిన సమయముకాదు. దైవముఖమునుజూచి చెప్పవలెను. ఏదోయొకటి శీఘ్రముగఁ దెంపుఁజేసి కొనినఁగాని మిగుల బాధగానున్నది.

పద్మి—అమ్మా! ఎవ్వరుచెప్పుట యేమున్నది? మీకా దేవరాజుపైనున్న వలపును బట్టి చూచుకొనవలసినదే కాని—

సర్వ—వలపున్నదనియే నిశ్చయపఱుపుము. మాకుఁ బరమశత్రుఁడైన యాతనిని నేను బెండ్లాడుటఁ దల్లిదండ్రుల కిచ్ఛానుకూలముగునా కాదా! వారికిఁ బుట్టి వారి నంత బాధపెట్టిన నాబ్రతుకేల కొల్పనా! లోకమేమందురో చూడవలయునుగాదా!

పద్మి—ఔనమ్మా! తల్లిదండ్రుల పరాభవమునుగూర్చి ముఖ్యముగాఁ జూడఁదగినదే! అమ్మా! చిన్నదానను; లోకమును గుఱించి మాత్రమాలోచింప నక్కఱలేదా!

సర్వ—అటులైన నీకిముందు ప్రయత్నము మానుకొనుటయే మంచిదికాదా!

పద్మి—ఏమో! అలాగే కనఁబడుచున్నదమ్మా!

సర్వ—అటులైన మఱి—మా నాకు వివాహమే యక్కఱలేదనఁగా నీ కేవఁడో నిర్భాగ్యపుముండకొడుకు వచ్చునని కాత్యాయనమ్మ బెదరించినదే! అది యింతకంటెఁ జిక్కేమో?

పద్మి—చిక్కన్న చిక్కా! అమ్మా! నిక్షేపమువంటివాఁడే కాని నిర్భాగ్యపుముండకొడుకు మాత్రము వలదమ్మా! నూఱేండ్లు బ్రతుకవలసిన బ్రతుకమ్మా! చేతవాతగాని పెద్దమ్మవారు దాపురించిన మొదల నీకుఁ జెప్పనక్కఱలేదు. ఆఁడుదాని బ్రతుకు మగవానికోసరమా! మఱి యెందులకా! అందులోఁ జిదిపి దీపముఁ బెట్టఁదగిన కాంతిఁగలదానవు.

సర్వ—అటులైన దేవరాజును జేసికోవలసినట్లే కనఁబడుచున్నదే?

పద్మి—సందేహమేమి? అట్లే నాకును గనఁబడుచున్నదమ్మా!

సర్వ—చూచితివా పద్మినీ! మనసెంతో తొందర! మనబుద్ధులెంత! భగవంతుఁడేలాగున యోజించెనో యాలాగుననే జరుగును. కాక యీ త్రోవక్కులాటలేల? తటస్థముగా నోరుమూసికొని యూరకుండిన మొదల బాగుగానుండునేమో?

పద్మి—అగ్ని సర్వోత్తమమైన మార్గమేనమ్మా!

సర్వ—సర్వోత్తమమైనమార్గమే. మాటలలోనే. కాని-యంతనిర్లిప్తతగా నాచరణలోనుంచ వశమా? [illegible] సహనము కేవలపాత్రమున దేవులాడుచుండుటయు గాని యూరకుండురా? అట్టిచో సంసారికాలమైన మనము—

పద్మి—అందులోనే [illegible] నైన నిన్ను నేనెఱుఁగుదునమ్మా [illegible] నుండలేవమ్మా! దానిపై-అయ్యో-[illegible] వంటి [illegible] వచ్చినది. అది యూరకుండనిచ్చునా! అమ్మా! [illegible] కష్టమమ్మా! అనుభవించుదానికి [illegible] మమ్మా! నా మాట నేను చెప్పుచున్నాను. నాలుగుమాసములనుండి [illegible] గాడిదగొడ్డు [illegible] బడెదమ్మా! [illegible] నేనేమి [illegible] నెల [illegible] నైన నా మొగానఁ [illegible] నిప్పపెట్టక [illegible] వలెనమ్మా!

సర్వ—చూడు [illegible]! [illegible] తలఁచి తండ్రిగా [illegible]! ఈ [illegible] నుండు నేమో? [illegible] చేయును.

పద్మి—అది [illegible] మాత్రమేనమ్మా! దానికి విరోధముగా నడచుటమాత్ర [illegible]! [illegible]. [illegible] [illegible] కలవానిని, [illegible] వానిని, [illegible], [illegible], [illegible] [illegible] వానిని, [illegible] నైన [illegible] తో, [illegible] పిలిపించి [illegible] చేయుదునా?

సర్వ—కాని, [illegible] నేయున్న [illegible]. [illegible] వలెనే యీ [illegible] నేమో [illegible]!

పద్మి—[illegible]! [illegible] దవ్వరుచు [illegible]! [illegible] పెట్టి—

సర్వ—అదేమి మాటలే, శత్రువులను ముగుపెట్టుకొందురా యేమి? [illegible] వచ్చినప్పుడు శత్రునాశనము చేయనివా రెవరులే.

పద్మి—నాకు నచ్చినమాట చెప్పినావు కదా అమ్మా! నా యనుభవములో నున్న మాటను చెప్పినావు కదటే!

సర్వ—పద్మినీ! నే [illegible] నీ [illegible] మాటను చెప్పుచున్నాను.

పద్మి—[illegible] వ్యతిరేకపుమాట నెట్లు చెప్పఁగలను.

సర్వ—పోనీ! ఈయుత్తమును వినుము!

"[illegible]"

పద్మ—అమ్మా! కాత్యాయనమ్మ వ్రాసినదేకదా?

సర్వ—ఔను. (చదువును) నీకటాక్షమున నిప్పటివఱకు బ్రదికియుంటిమి. సర్వదా యనుగ్రహముంచవలెను. మరల మనము కలిసికొనుభాగ్యము సర్వేశ్వరుఁడు శీఘ్రముగా లభింపఁజేయుఁగాక! నాకొడుకిచ్చట గొప్పకోట కట్టించుచున్నాఁడు. గొప్పసైన్యమును సిద్ధపఱచినాఁడు. లెక్కలేనిధనమున కధికారియై యున్నాడు. ఈ పర్వతదుర్గములందు నిరంకుశప్రభుఁడై యున్నాఁడు. కాని యాతని శరీరము మాత్రమే యిచ్చటనున్నది. ప్రాణములన్నియు నీపైనున్నవి. నేనిచటికి వచ్చినతరువాత శకునము లెన్నియైన నడిగియుంటిని. ఎంతసేపు చెప్పినను నెవ్వరుచెప్పినను ఆవెనుకటిదేకాని క్రొత్తదిఁ బనికిరాదని చెప్పినారు. ఆగిగాక క్రొత్తది చూరుకొన్నయెడల నైదునెలలము దక్కదని యొక లంబాడిస్త్రీ చెప్పినది. ఆదియే మఱియొక సంగతి చెప్పినది. నీతండ్రివలన నీకు గొప్పహాని శీఘ్రముగా రానైయున్నదని చెప్పినది. ఆమాట వినినప్పటినుండియు మతిలేక యున్నాము. నీవు మనుమాట చెప్పక రావలయును. రావలయును. ఈ యవకాశము దాఁటిపోనియకుము. పోనియకుము. నిన్ను విడిచి యుండుట మాతరముకాదు. కాదు. భర్తపంపిన ముత్యాలహారము నంగీకరింప వలయును. బయలుదేరుటకు నీ యంగీకారమును దెలిపినవెంటనే నిన్నిటకుఁ దెచ్చుటకు నేనే వచ్చెదను. నా కోడలిని నాయింటికిఁ దెచ్చుకొనుట నాకుఁ దప్పుకాదు. గ్రహింపవలెను.

పద్మిని! తెలిసినదా!

పద్మ—తెలియకేమమ్మా!

సర్వ—తెలిసిన నింటివికదా! చంద్రశేఖరంగారివలన నాకు రాఁదగిన గొప్పహాని యేమైయుండునో?

పద్మ—అదే తెలియదమ్మా! కాని నాకిప్పుడు చంద్రశేఖరంగారిచేతిచావు తప్పినట్లు సంతోషింపవలసి వచ్చినది.

సర్వ—ఆ! ఆ! అదేమి?

పద్మ—నల్వురుదొంగలని చెప్పితినే, వారిలో నొక్కనిచేతి కీ యుత్తరమిచ్చి కాత్యాయనమ్మ పంపినది. అతఁడొక కోరికకై యొక చిత్రమైన పద్ధతిగా సంభాషణ మారంభించినాఁడు.

సర్వ—నా కేమియుఁ దెలియలేదు.

పద్మ—నేనుఁ బైకిఁ జెప్పఁజాలను. చెవిలోఁ జెప్పెదను. (అట్లుచేయును)

సర్వ—అప్పుడు నీగుండె నీవువిడిచినది కాఁబోలు నేమి?

పద్మ—అమ్మా! చచ్చిరయే పోయితిని.

సర్వ—మాడు. పురోహిత దంపతులను గోతఁబెట్టిన రాత్రి ప్రక్కను గావున్న ఖాజానాను బాదంపతులను విడిపించుట చూడలేదని స్పష్టముగా నెట్లుచెప్పఁగలము?

పద్మి—చెప్పలేము. మొదట నేను చూచినప్పుడు వారు నిద్రించుచునే యున్నారు. దొంగలువచ్చినపిదపవారు రాత్రి మేలుకొనినవలన నేలాగునున్నారో తెలియదు.

సర్వ—మన మీమన్త్రము చేసితిమని వారివలననే నాగేంద్రిగారి కెప్పటికైన నేల తెలియకపోఁగలదు ?

పద్మి—సరిగా ఆలోచింప నాశ్చర్యమగును.

సర్వ—నాగేంద్రిగారు మనలఁజంపుదురు. ఇప్పు డుపద్రవ మేదో తెలిసినది. ఉత్తరములో నుపద్రవము వ్రాసి యున్నదని యున్నదా ? శీఘ్రముగా ననికూడ నున్నదా !

పద్మి—(చూచి) ఇదిగో శీఘ్రముగా వ్రాసియున్నది.

సర్వ—ఇంత క్రోధముతో నున్న నాగేంద్రిగారు మనలఁ జంపక మానుదురా ?

పద్మి—చంపుటకంటె నెక్కువదైనను నవమానపఁజేయును.

సర్వ—ఇఁక ప్రయాణసన్నాహమున నుండవలసినదే ?

పద్మి—అవునమ్మ ! యింకను సందేహమా ?

సర్వ—నీవు నాతోకూడ వచ్చెదవా ?

పద్మి—మీ యిష్ట మమ్మా !

సర్వ—నా యిష్టము నీమొదల ?

పద్మి—ఇక్కడనున్నయెడల నాగేంద్రిగారు నన్ను వధింపరా ? మఱియొక యాస్థానమునకుఁ బోవలయునుగాని దలప్పత్తిచేత మాత్రము మీయానతులలోఁ గడుపవలెను!

సర్వ—నే నొక్క యడిగితినిగాని, నీవు రాకుండ నేను బోవుదునా ?

పద్మి—నేను మఱియొకచోటికి మాత్రము మిమ్ము విడిచిపోఁగలనా ?

సర్వ—ప్రయాణప్రయత్నమున నుందము.

పద్మి—నా కేమియుఁ బ్రయత్నమక్కఱలేదు.

సర్వ—సరే ! నిగుకవేళయైనది పోవుదము. మనలఁ దీసికొని పోవుటకుఁ గానే వచ్చునట ! ఎట్లువచ్చునో, యెట్లు దీసికొనిపోవునో, తెలియదు.

పద్మి—మీకే తెలియనప్పుడు నా కెట్లు తెలియునమ్మ !

సర్వ—నీవు కాత్యాయనమ్మకు లేఖ వ్రాయుము. మీ రెప్పుడు వచ్చిన సరే! అప్పుడే బయలుదేరుటకు సిద్ధముగా నున్నాము.

పద్మి—అట్లే వ్రాసి యామెకిచ్చి పంపింతును. రెండుముక్కలెంత సేపమ్మా (వ్రాయుట నభినయించును.)

సర్వ—సరే ! యెవ్వరో దొంగలు శీఘ్రముగా దేవరాజువద్దనుండి వత్తురుకదా! అప్పుడేమిజరుగునో చూచుకొందము; నాకు నిద్దురవచ్చుచున్నది. పండుకొనెదను.

పద్మి—అవునమ్మ ! యీలేఖ నతనికిచ్చి నేనుకూడ నిప్పుడే వత్తును.

(ఇద్దఱు నిష్క్రమింతురు)

ఇది పంచమాంకము.

శ్రీ

పూర్ణిమ.

షష్ఠాంకము.

ప్రదేశము—వరాహపురి రాజసభ.

ప్రవేశము—సోమనాథరావుఁడు, భీమసింగు, సుబ్బారెడ్డి.

సోమ—ఆహాహా! ఎట్లు భీమసింగూ? మఱియొకసారి మీ దొరగారి లేఖను చదువుము.

భీమ—శ్రీమన్మహామండలాధీశ్వర—

సోమ—ఆబిరుదావళినంతయు నెందులకులే. లోనియంశములను చదువుము.

భీమ—(చదువును) మీవరాహపురరాజ్యమువారు, మీ శత్రువులగు భట్టిరాజ్యమువారు, నన్యోన్యవిజిగీషాతత్పరులగుటచేత, మాకు మీవలనఁగాని మీశత్రువులవలనఁగాని యిదివఱకు కొఱఁతులేకుండెను. మీరు భట్టిరాజవధమొనర్చి వారిరాజ్యము నవలీలగ స్వాధీనముఁ జేసికొనుటఁబట్టి మాకిప్పుడు పూర్వశాంతియుండుట కవకాశము లేకపోయినది. మేము సామాన్యులఁ గొండదొరలము. మీరు మూర్ధాభిషిక్తులు. మాతో స్నేహభావము నెఱపుదునని మిమ్ముఁ గోరుట మాకు గర్వోక్తిగా నుండునని భయపడుచున్నాము. ఇంతటినుండి మీకు విధేయులమై మీపోషణలో నుండుటకు నిశ్చయించుకొనినాము వినయపూర్వకముగా నేమొసఁగు కప్పములను గ్రహించి మన్నించుచుండవలయును. మీకొఱకై మీకు సంతోషకరములగు రెండు పనులను మేము చేసియుంటిమి. వానిని వ్రాయుట స్వప్రశంసగానుండును. కావున మాసేనాధిపతివలన మీరు విందురుగాక.

చిత్తగించవలయును.
విధేయుఁడు శంకరదాసుఁడు.

సోమ—ఆ చెప్పవలసిన రెండుపనులేవి?

భీమ—కప్పము దాఖలుచేసుకొనినపిమ్మట మనవిచేసెదము.

సోమ—భీమసింగు! సుబ్బారెడ్డి! అలాగే తొందరలేదు. మీదొరగారి యోగ్యతను విధేయతను మిగుల సంతసించితిమి. మేము భట్టిరాజ్యమున బట్టాభిషేకము

నను బోవునప్పుడు [illegible] నీ మీదొ నుగలసికొని యా[illegible]నినిగూడ నాపట్టాభిషేకమునకు దీసికొనిపోవుదమని యా[illegible] [illegible]లయెను. [illegible]! [illegible] లక్ష్మణుని దెప్పించితిరా?

భ్రమ—[illegible] లక్ష్మణున్న [illegible] [illegible]గించినా[illegible].

సో—[illegible]! [illegible]—లక్ష్మణా?

(నేపథ్యమున)—చిత్తము.

సో—అడుగుపెట్టున[illegible] [illegible] [illegible].

(నేపథ్యమున) చిత్తము.

(ఆడువేషము [illegible] [illegible] [illegible] ధరించుకొని

ప్రవేశించును.)

సుబాహు—ప్రభూ! [illegible] [illegible]. దీని [illegible] మీకర్పించినాను. [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] వస్తువులున్నవి.

సో—(దాసిని [illegible]) ప్రభూ సుబాహుబుద్ధీ!

గీ. కాకమును గయావాలకు । గానుకేల?
కపిని గిష్కింధవానికి । గప్పమేల?
దాసితండాలతలమార్పు । తంత్రములను
దల్లడించెడు మాకేల । దాసి మరల!

ఇచ్చిన [illegible] దీసికొని [illegible]—[illegible]! లక్ష్మణా?

(నేపథ్యమున) ఏమి సెలవు?

సో—[illegible] నిటు [illegible].

(నేపథ్యమున) చిత్తము.

భ్రమ—ప్రభూ! [illegible] [illegible].

సో—[illegible] సుబాహుబుద్ధిని బాగుగా [illegible] యాయుధములు మీయొద్ద [illegible] వలదు. [illegible] [illegible] దీసికొనుచున్నాను [illegible] తెలియకపోవుచున్నను. ఎందులకైన మంచిదని మాత్ర జాగరూకతతో నుంటిమి. [illegible].

సుబాహు—మహాప్రభూ! [illegible]. ఎన్నికోట్లుల ప్రాణము లక్ష్మణ మీ ప్రాణములో నిమిడియున్నవి! [illegible] [illegible] సేనా[illegible] [illegible]. వేయిసేనాధిపతులు లక్ష్మ[illegible] [illegible]. కాని, [illegible] [illegible] మాకింతజాగ్రత్తలేదు.

మాలో మాయలేకపోవుటయే నిశ్చయపడు గాఢము. మాకెంత సేపు నడవిజంతువుల బాధకాని మఱియొక్క బాధలేదు.

(పద్మిని ప్రవేశించును.)

పద్మి—మహారాజా! ఏమి సెలవు.

సోమ—ఆరిగో దానికేసి చూడు. దానిని గొండనొకగా ఇక్కడ మాకుఁ గానుకగా సమర్పించినారు. దానిని తీసికొనిపోయి స్వయముగ విప్పి చూపుము. అడవి కోఁతిని పెంచినట్లు వినోదముగా నుండును. (ఆప) నీవు దానిని బాగుగా నొడలంతయు పరీక్షించి లోనికిఁ దీసికొనిపొమ్ము. ఎవ్వరిని నమ్మవీలులేదు. ఏమియిట్లులికి పడెదవేల?

పద్మి—(ఆప) బాబూ! ఒడలు సలసలగానున్నది.

సోమ—(ఆప) ఆపానకలోనివి పండ్లు అవిమాడు బాగుగాఁ గిరుగవేయించి మఱి యమ్మాయికిప్పించవుము.

పద్మి—చిత్తము. (భార్గవున్నయొదకుఁబోయి) ఇటురా. ఈ పానక నెత్తిపై నెత్తుకొనగలవా?

అబ్బి నీవు వెలుపలకుఁ బోవచ్చును. (వాఁడు పోవును)

భార్గవ—ఆఁడుదాననుగదా, ఇంతబరువెత్తఁగలనా?

పద్మి—సరే! నేనుగూడ సాయముచేసెదను. (తనలో) ఒడలు తడిమి దీనిని బాగుగా శోధింపవలెను. (ఇద్దఱు పానకనుబట్టి కొంత ముందునకు పత్తురు పానక యచ్చటఁబెట్టి పద్మిని అతనియొడలు తడుమును) (అపవారించి) ఏమే నీయొడలు మాయొడలివలె మెత్తగాలేదే అడవివారగుటచేఁ గాఁబోలు.

భార్గ—(ఆప) కోటలో ముద్దుపెట్టుకొనుట తప్పని మునుపంటివే. రాజుగారట నుండగాఁ గౌఁగిలించుకొనవచ్చునుగాఁబోలు.

పద్మి—ఆ—ఆ—భార్గవున్నవే?

భైర—కాదామణి.

పద్మి—ఆనవాలు దెలియకుండఁగ నెంత క్రమ్మఱదలగ వేషము వేసినావురా.

భైర—మొదలేదొంగ—దానిమీఁదఁగవి. అటుపైన దాసిదాని మగఁడు. గనపుష్టికి లోపమేమి?

పద్మి—కాని నీ విప్పుడు లోనికెందులకు?

భైర—ఈసందెబుట్టలోఁ బ్రశస్తమైన త్రాటినిచ్చెన యున్నది. చప్పున నూడి రానంత పానకబుగ్గలలో గట్టిగ దాని నల్లి బిగించితిని. అది పెండ్లికూఁతురుగారి మేడ మీఁద నెక్కుడగట్టినయెడల దిగుటకు వీలుగానుండునో యక్కడచూచి కట్టెదను. దాని వెంట రాత్రి మీరు దిగవలెను. మీకొఱకుఁ గ్రింద నేను కనిపెట్టియుందును.

పద్మి—పాపము. స్వయంగళి యట్లు దిగఁగలదా?

భీమ—కాత్యాయనమ్మ నిచ్చెననేంట యంతఃపురములోనికి యామెను దింపును—పిమ్మట ప్రక్కప్రక్కలను గనిపెట్టియున్న భీమసింగు, సుబ్బారెడ్డి మొదలగు వారితోఁ గలసి బహిరంగముగా వీధిలోనికిఁ బోవచ్చును. నిచ్చెననుకట్టి నేనుబోయి యావెలపల నున్న కాత్యాయనమ్మను దీసికొనిరావలెను. నడు—నడులోనికి.

(వారిద్దఱు పొంకనుసాయపడి లోనికి దీసికొని పోవుదురు.)

సోమ—భీమసింగూ! ఇంతసేపును మీరు మాటలాడకుండ నేమియాలోచించుచున్నారు?

భీమ—నిశ్చయముగా తమకుఁ జూపవలసిన బంగారువస్తువులు మొదలగునవి యున్నవి. అవితీయుచున్నాము.

సోమ—బంగారువస్తువులైన మాకక్కఱలేదు. కప్పమిచ్చినారు కావునఁ జెప్పఁదగిన దొండుసనులేనో చెప్పుఁడు.

భీమ—అవి యున్నవియే మాపితును. అసలవే యన్నిటికంటెఁ ముఖ్యములు గావున శ్రద్ధతో నిడుకొనుచున్నను.

సోమ—ఇప్పుడు నాకేమియుఁ బనిలేదు. సావకాశముగనే యున్నాను. సాయంకాలమగువఱకుఁ గావలసినంత తెలిపి. అటుపైని నేటకుఁబోవలెను. ఇరుగ మూడు దినములవఱకు రాను. ఈసమయమున మారువచ్చుటవలన మిమ్ముఁ జూడఁగంటిని. లేనియెడల మీరీయూర నేనువచ్చువఱకుఁ గనిపెట్టుకొని యుండవలసివచ్చియుండును.

సుబ్బా—మహాప్రభూ! అటులైన మేము కృతార్థులము. మేముగూడ నీసాయంకాలమునందే సెలవుదీసికొనిపోయెదము.

సోమ—అలాగుననే.

భీమ—అటెంతమాత్రము తేవలెనుగా—మొట్టమొదట—భట్టిగారుగారి భార్యను బట్టుకొని యామెయొద్దనున్న వస్తువులను దీసికొని మీకుఁ బంపుట.

సోమ—ఆ-ఆ. మీరలో మాయొందెంత విశ్వాసమును గనఁబఱచినాఁడు. ఏవి యావస్తువులు?

భీమ—ఇవిగో చూడుఁడు.

సోమ—(చూచి) ఇదుగో! ప్రతివస్తువుమీఁదను శాంత యని పేరున్నది. చాల సంతోషించితిని.

భీమ—(తనలో) ఇవి నిజముగా దేవరాజు తల్లిగారి వస్తువులు కావు. అవియే యగునెడల వాని నీతనియొద్ద కాఁడేల పంపియుండును? (ప్రకాశముగా) ఇంతకంటె సంతోషకార్యమేమిగా మాదొరగారు దేవరాజునుబట్టుకొని చెఱసాలలోనుంచినారు.

సోమ—ఇంత నాలస్యముగా నేలఁజెప్పితివి?

భీమ—ఐక్యమలలో మాచినాని గడపటింటి సంతుము కాదా.

సోమ—వానిరాజ్యము నాకు స్వాధీనమైనట్లే. ఇఁక వాఁడున్నసరే, యూడినసరే. కాని, అతఁడు మీయొద్దనేల? మీవారు మాయొద్దకే పంపలేకపోయినారఁటా? ఈ దొంగ మొగము దాసిదానిని బంపుటకంటె వానినే నాకుఁ గానుకగాఁ బంపినయెడల మిగుల బాగుగనుండునే!

భీమ—అతఁడు దేవరాజేయని నిశ్చయముగాఁ దెలియకపోవుటచేతఁ బంపలేదు. అనిదర్శనము కలుగఁగానే బంపించెదము.

సోమ—అనిదర్శన మెట్లు కలుగును?

భీమ—ఇదిగో ఏయుమ... [illegible] (పత్రికయొకటి యిచ్చుచు) మహాప్రభూ! యీ... [illegible]?

సోమ—ఏదీ? (చూచి) ఇది దేవరాజునియే నామముద్రికము.

భీమ—ఇట్టి బాహుబల ముద్రయొక [illegible]దా?

సోమ—ఉండదనుకుంటే. [illegible] చేయుము [illegible]!

భీమ—ఏయుమ [illegible] ఇదిగో! [illegible] పండితుఁడు [illegible]. ఇది తనకుఁ బురోహితుఁ డిచ్చినాఁడని [illegible] చెప్పినాఁడు.

సోమ—నాకు [illegible] తెలిసినది. ఎవఁడు [illegible]?

(నేపథ్యమున) [illegible].

సోమ—[illegible] నేనాతని [illegible] పుత్రుని [illegible] నాకు పుత్రునిగాఁ జెప్పుము.

(నేపథ్యమున) చిత్తము.

సుబ్బా—అదిఁ డెందుకు?

సోమ—అతఁడా [illegible] గాలిగాఁ [illegible] సిద్ధపఱచితిని. కాని మీదొరలు నాయు [illegible] మిగుల [illegible] నీవు చెప్పవలెను.

సుబ్బా—ఇది యూరాత్మ నీక్కగాని యసాధ్యము కాదు. [illegible] సంపాదించుకొనవలసిన మాయోపాయము నిల్పుమార్గములేదు. అందుచేత—

సోమ—అసందేహము తనకిక లేదని చెప్పుము.

(శ్రీకాంతదాసుఁడు ప్రవేశించును.)

సోమ—శ్రీకాంతదాసా! ఈ [illegible] నీవెచ్చటనైనఁ జూచితివా?

శ్రీకాం—(చూచి) ఇది పురోహితుని [illegible] దేవరాజునంటివాని బ్రేలినిఁజూచితిని. అతఁడు బ్రాహ్మణుఁడని నేఁ [illegible] కిది ప్రబల హేతువు.

సోమ—అసన్నివిడియుంగ మే యుంగరము నీవు స్పష్టముగఁ జెప్పఁగలవా?

శ్రీకాం—ఆ—[illegible] ముద్రను జవాబ్ తాయి సగమునాప్రమేయము [illegible].

సోమ—సరే! నీవు పొమ్ము.

శ్రీకం—(నిష్క్రమించును.)

సోము—సుబ్బారెడ్డీ! ... పురోహితుడును, సతని భార్యయుఁగూడ మాయమైనారు. వారెచ్చటి కేమైనది మీకుఁ దెలిసినదా?

భ్రామ—ఇప్పటివఱకు నేమియుఁ దెలియలేదు.

సోమ—... కనిపెట్టవలయునని మీ దాసితోఁ జెప్పుము.

సుబ్బా—చిత్తము. చిత్తము.

సోమ—కాని, యదేమి; దాసులికను తిరుగవచ్చుచున్నారేల?

(పద్మిని, నెత్తిపై ... పెట్టుకొని యామెవేసముతో ... (ప్రవేశింతురు)

సోము—పద్మినీ! ఎవరదీ! దాని నేల యడ్డమాపుకొనలేమ.?

పద్మి—ఇచ్చినది. ... , నాయుడు టిమ్మెక్క స్నానము చేయించి మాచిట్టాలు కట్టించి ... తీసికొని పొమ్మని చెప్పెను.

సోమ—బుద్ధిమంతురాలు! పట్టి తీసికొనినదా?

పద్మి—ఆ.

సోమ—అట్లయిన ... పట్టుకొని ... వదిలిపోవలెనకదా, నెత్తిమీద నేల పెట్టుకొనెను?

పద్మి—పెద్దగుటచేతఁ జేతితోఁ బట్టుకొనిన మోసలఁ గాలికడ్డము వచ్చునని నెత్తిపైఁబెట్టుకొన్నది.

సోమ—దానిమీఁద బంగారు నెంబడుచున్నదేమి?

పద్మి—స్నానానంతరము ధరించుటకు సమ్ముఖమునఁ గళ్లెమ్మగారు క్రొత్తదాని కిచ్చినారు.

సోమ—సరే! (తనలో) మనసున నేదో హెచ్చుచున్నదేమి చెప్పవలె. ఏదీ. ఏదీ. అదియొకసారి తీసికొని రమ్ము. (పద్మిని దానిని సోమునిచే బెట్టును.)

సోమ—(తనలో) ... (ప్రకాశముగా) పద్మినీ క్రొత్తదానికి మీయమ్మ మంచిగాగరా యిచ్చినదే!

పద్మి—చిత్తము.

సోమ—సరే! అమ్మాయి యేమిచేయుచున్నది?

పద్మి—ఇప్పుడే యక్కగారు ... భుజించినది.

సోమ—అబ్బో! ... దేవులను కాంబోలు నేమి? నేను వేఁటకుఁబోవుచుండఁ బల ... లేదు నేను వేఁటకుఁబోయితిననియు మూఁడుదినములలో వత్తుననియు నీవామెతోఁ జెప్పుము.

పద్మి—చిత్తము. నేను పోవుదునా?

సోమ—(...) ఆదాసి ... గాఁ గనిపెట్టియుండవలెనుసుమా.

పద్మి—(అప) చిత్తము.

సోమ—సరే! నీవు పొమ్ము.

భీమ—సాయంకాలము కావచ్చినది మేముకూడ సెలవు తీసికొందుమా?

సోమ—ఈదినము నాకు నూతన మిత్రలాభము కలిగినది.

సుబ్బా—సామంతలాభమని సెలవిచ్చెదరుగాక.

సోమ—ఫారామీఁదనుంచిన మీ యాయుధములను దీసికొనుఁడు. అట్లు శోధించినందులకు మీ రన్యథా యెంచకుండవలెను.

భీమ—ఆసందేహ మెంతమాత్రము వలదు.

సోమ—సరే! సంతోషము. నేనిప్పుడే పోవలసియున్నది. కాని క్షమింపుడు. కాని కోట యావరణములోనున్న మీ బసలో నీరాత్రి నేనుజేయించిన విందారగించి కొంచెము సేపు శయనించి మఱి పోవలెను.

సుబ్బా—చిత్తము. ఇంతటినుండి మేము తినునది మీయన్నమే. ఇద్దఱు ముగ్గురు స్త్రీలతోడను నల్గురైదుగురు సేవకులతోడను వచ్చియుంటిమి. మేము వెడలి పోవువఱకు మావారి రాకపోకల కభ్యంతరపెట్టకుండునట్లు మీభటుల కాజ్ఞాపించినఁ జాలును.

సోమ—మాబసలోనికి రాకపోకల కభ్యంతరములు కూడనా! మా సేవకులు కొందఱు మీయొద్దనుండి మీకుఁ దగిన సేవ చేయుచుందురు.

భీమ—అక్కఱలేదు. మాకుఁగావలసిన సేవకులు మాయొద్దనున్నారు. మీ సేవకులకు శ్రమమియ్యము. ఒక్కదినమును గానిచ్చుకొని యేరాత్రియో వెడలిపోవుదుము. ఇదిగో! మేము కొండదొరగారి సేవకులముని చెప్పుటకు మాకుఁ గోటగుమ్మమునుండి వెలుపలికి దారినిచ్చినఁ జాలు.

సోమ—నే నిప్పుడే యాజ్ఞాపించి పోయెదను. రామ్. రామ్.

సుబ్బా & భీమ—రామ్. రామ్. (అందఱు నిష్క్రమింతురు.)

ఇది షష్ఠాంకము.

శ్రీ

పూర్ణిమ.

సప్తమాంకము.

ప్రదేశము—దేవరాజు దుర్గమున అమ్మవారి (కాళికేశ్వరి గుడిముందు)

ప్రవేశము—కేశవన్న.

కేశ—జయా! కాళికేశ్వరికి జయ! జయా! కాళికేశ్వరికి జయ! శత్రుంజయా! శత్రుంజయా!

శత్రుం—(ప్రవేశించి) జయా! కాళికేశ్వరికి జయ! ఓహో! కేశవ! యుద్ధమైన లేమండ నెంతజనము చచ్చినదిరా?

కేశ—ఆదేరా మనదొంగ తెలివి! "మేమీదుర్గమును గాపాడుకొనలేము. మాకింత భుక్తికేమైన నేర్పఱచి దుర్గమును స్వాధీనపఱచుకొనుచు"ని మనరాజు శత్రురాజులకు వార్తనంపఁగా నాతఁడంత తెలివితక్కువపని చేయుచున్నాఁడేమిరా యనుకొంటిని. సోమనాథుఁ డిద్దఱుముగ్గురు సేనాధిపతులతోఁ గొంత పరివారముతో లోనికిరాఁగానే ఇఁకనంతే—మిగిలిన సేనయంతయు నేమయ్యెనోకాని మాయమయ్యెను.

శత్రుం—ఏమగుట కేమున్నది? పాతాళలోకమంత గోతిలోఁ బడి చచ్చినది. పైనున్నఁ బొడుగున చందురు వంకగా మనరాజు పెద్దగోతి త్రవ్వించెనో యనుకొంటిమి. అది యిందులకు.

కేశ—రాజు కొలది పరివారముతో లోనికిరాఁగానే యాగోతిపైఁ గప్పినకప్పు లన్నియుఁ గ్రిందికిఁ బడిపోయినవా?

శత్రు—అవి యూడిపోవునట్లుగా నేమాటలెక్కడ మనరాజు పెట్టినాడో యెవ్వరికిని దెలియదు. ముందుపక్క వారందఱు సరిగ్గ కిటిని గోతిలోఁబడఁగా నాసంగతి దెలియక వెనుక వఱుసవారు పడిరి. ఇట్లొకే వేలకొలఁది యుద్ధభటులు దిబుదు-దిబుదు-మంచితమాషా జరిగినదిరా? ఆ విరోధుల నెక్కడనుంటివి?

కేశ—ఆపెద్దబురుజుక్రిందఁ గొందఱు యుద్ధభటులుచేరి తుపాకిమందుతోఁ గాఁ బోలు దానిఁ బగులఁగొట్టఁ బ్రయత్నింపఁగా ప్రధమ్ సింగు కెలవు ననుసరించి యటవు నూర్గురు జనులతోఁ బోయి క్రిందివారిపై శాలవర్షము గురిపించితిమి.

శత్రుం—మంచిపని చేసితివి. ఇదిగాక తొత్తుకొడుకులు మన్నెపుజ్వాగముల చేత నెందఱు కడతేరిరిరా?

కేశ—చావరా ? ఇదిసేంనాడుఁ బదమూడు వాసములనుండి యొక్కటే ముట్టడి. మన కేకొండ కాకొండయే దుర్గము. ఏమెట్టుకామెట్టయే కోట. ఎండలుచావనిదే ఏమైనది! బయటి యుద్ధాలనుకొన్నారు కాంబోలు ముండకొడుకులు; తోలుజోళ్ళు దొడిగికొని టక్కుటిక్కుమని వెనుకను ముందునను నడచుచు గిల్లునదిరుగుచు గులుకుటకు. మనకెక్కడి కెక్కడికే గోయి; ఎక్కడికెక్కడికే గుట్ట. ఎక్కడి కెక్కడికే దొంగయూబి. అడుగడుగున కొక్క కొండపాయి. నాభిలోతుపురుగుల లాగున మనమున్నాము కాని యీ పెద్దమ్మల తోడనా ! ఇంతేసుహత్తుకూడ మనకాళికమ్మతల్లిది. ఆచల్లనితల్లి కటాక్షము.

(నేపథ్యమున) జయా! కాళికేశ్వరికిజయ! జయా! కాళికేశ్వరికిజయ !

శత్రుం—ఆది భైరవన్న గొంతువలెనున్నది. అచ్చట నెవ్వరో మూగియున్నట్లున్నారు. మనమక్కడకుఁ బోవుదమురా !

(ఇద్దఱు నిష్క్రమింతురు.)

ఇది విష్కంభము.

సప్తమాంకము

ప్రదేశము—దేవరాజు దుర్గములోపలిభాగము.

ప్రవేశము—భైరవన్న.

భైర—సోదరులారా ? యుద్ధగీతులను గొట్టుఁడు. పాఠముగాఁజేయుఁడు. కల్లకంటెం గవిత్వముఁగట్టిది. కత్తితో నొక్కసారి యొక్కనినే చంపవచ్చునుగాని కవిత్వముతో వందవందలను జంపవచ్చును. కొట్టుఁడు కొట్టుడు. ఏదీ యుద్ధగీతమును బాడెదను వినుఁడు. ఆవేశము చెప్పుకొనుఁడు; వీరోత్సాహమును బూరించుకొనుఁడు (పాడును)

బేహాగ్—ఏకతాళము.

పగవారి—లిరాన—జంపుమోరీ—(పగవారి—)
లేరా—చేపాటికత్తిఁదేరా—నెత్తురుకాల్వబారన్—నెత్తిని వేయవేర—
లేలేరా—జాగేర—రా—రార—(పగవారి—)
(నేపథ్యమున) రా—వెనుకచూడకరా—రా—వెనుకచూడకరా

భైర—సెబాస్—సెబాస్ మాయోధులుత్సాహమున శత్రువులమీఁదికిఁ బోవుచున్నారు.

జుట్టు—క్రిందికివంచిపట్టు—గట్టిగ తలంపపెట్టు—నెత్తిని నేలగొట్టు
పెంజెట్టు—పడట్టు—పడగొట్టు — (పగవారి)
(నేపథ్యమున) కొట్టు—ఊ—ఊ—కొట్టు (పెద్దధ్వనులు)

భైర—వహ్వా! సోత్సాహులై మావారు శత్రువులను గొట్టుచున్నారు.

వేయి-తట్టులు దేర వేయి-వేలను బెట్టిరాయి - కత్తిని నఱకివేయి
కొఱికేయి బఱికేయి నలిపేయి ॥పగవారి॥

(నేపథ్యమున) వేయి-వేయి-వేయి.

భైర—భైరవేశస్వకవిదార-సూర్చిన దేనెఘోర-జల్లున చెంగ
లూర-నాకార-తాగార-గ్రమింగారా॥పగ॥

(నేపథ్యమున) జయా-కాళీకీజై-జయా కాళీ కీజై.

భైర—జయా కాళీకీజై! నాహా-నాహా. మావాండ్రే దవాకే వరాహపుర భటులను గెలిచినారు.

(నేపథ్యమున) అయ్యయ్యో-మొఱ్ఱో-బాబో-మొఱ్ఱో-చచ్చితిమిరో. మోట గాడిదెకొడుకులు.

భైర—వహ్వా! వహ్వా! శత్రుభటులు పరుగెత్తుచున్నారు. అన్నలారా! గాలిని దెల్లపుదిచెట్లవలెను తఱుముడు తఱుముడు.

(నేపథ్యమున) ఓవరాహపుర భటులారా! ఆగుడు. ఆగుడు. అమద్దిచెట్లయొద్ద గెంగబోతు లున్నవి. వానిలోఁ బడిపోవుదురు. జాగ్రత్త. జాగ్రత్త.

గీ. తిరుగుడీ, తిరుగుడీ యుద్ధ ♦ ధీరులార
కొండదారనిప్పుడే యొడ్డి ♦ కొట్టుచుంటి
సోమనాథు ప్రాభవమైన ♦ జూడవలదె
హరహరా మీరు కొజ్జాలా! ♦ ఆఁడువారొ!

భైర—వరాహపురసేనాక్షులుఁ గు, మావారిని నొక్కి నొక్కి కొట్టుకొనుచు నిక్కడికే వచ్చుచున్నట్లున్నారు. ఈప్రక్కనుండి మఱియొక్క యుద్ధగీతము పాడెదను.

(అని ప్రక్కను నిలుచును)

(దేవరాజు, కుమారసింగు ప్రవేశింతురు.)

కుమా—ఛీ! దేవరాజా! ఏపౌరుషము!

గీ. కొండచరియలనుండి రాల్ ♦ గుప్పరించి
కొఱవిదయ్యంపు వెలుతురుల్ ♦ కూర్పఁజేసి

కోటిపాతాళగుహలైనఁ । గుస్తరించి
కొలఁకులంతటఁ దొంగయో । ధుల రచించి
సేననంతను బ్రమింగితి । ఛీ! దురాత్మ!
గోఁతియుద్ధంబు నీనాఁడు । జాతమందె
యూబియుద్ధంబు నీనాఁడె । యుద్భవించె
పృథివి వీరాధివీరుఁడ । వీవెకావె
శస్త్రశాస్త్రీయసాహితీ । శక్తిలేక
పాఱతోఁ దొంగతో గడ్డ । పాఱతోడఁ
గూలి దౌర్భాగ్యముగుదిరు । మాలినట్టి
పోకడలుగల్గు రణముల । బూనితహాహా!

దేవ—సేనాధిపతీ! మే మాటవిడలము. బీదవారము కావున మాకు యుద్ధసాధనములు పాఱలు, గునపములకంటె నెక్కువయుండుట కవకాశము లేదు. కాని, పౌరుషము మాకు లేదనుట తప్పు. మాకును పౌరుషమున్నది కాని, నీమాటవలన నీకుఁ బూర్వస్మృతియే లేనట్లు స్పష్టమగుచున్నదేల?

గీ. నవ్యనారికేళంపు బొం । డ్లములతోడ
మామిడాకుల తోరణ । మాలతోడ
బుగబుగలఁజిమ్ము పన్నీటి । బుడ్లతోడఁ
దాపురాణివాసపుఘటా । టోపుతోడ
కంకణపుఁబోరొనర్చిరి । గాదె మీరు
గడ్డపాఱల రణములఁ । గలదె తప్పు
మీదు పౌరుష మెంతయో । మాది యంతె
స్థితిగతులభేదమే భేద । గతికిఁగతము.

ఇప్పుడు మీకు బ్రహ్మరంధ్రి ముట్టినది. కావున, నట్లనుచున్నారు. ఫిరంగికత్తు లిండ్లలోపలఁ బెట్టి ఊఁదుపత్తులు చేతఁబట్టిన మాయోధులను—ఇనుపకవచము లూడఁదీసి బంగారుజలతారు బట్టల ధరించిన యోధులను—నెనిమిదివందలను గిక్కురుమనని యుండ, నీవైన నడుగనీయకుండ మీరు చంపలేదా! భీష్మసన్నిభుఁడగు తండ్రిగారిని—హరహరా—అప్పుడు నేను విచారించితిని. ఇప్పుడు మీరు విచారింపవలసినదే కాని, మాది తప్పని యధిక్షేపింపనేల ? మీరు చేసినపని మంచిదా ? అదియు మేముచేసిన దప్పా. ఇది యేటిన్యాయము ? గుణదోషగణనమునకు మీరాధారమేనా కొలపాత్రము. మీదియుఁ దప్పే. మాదియుఁ దప్పే. శస్త్రసాహిత్యము నాకు లేదనికదా యధిక్షేపించితివి?

సుమా—ఔను. ఆధిక్షేపించితిని. నాతియొక్క మాట తప్పు డధిక్షేపించుచుంటిని.

దేవ—సరే ! నాకిది లేదనియే యనుకొనుము. నీకది యున్నదని చెప్పఁగలవా? కత్తులు, కటారులు, తుపాకులు, ఫిరంగు లుపయోగపఱచి యుద్ధము చేయుటమాత్ర మేమంత గొప్పపని! నీవట్టి జయించుచే నీ జయము నీ కత్తిగుణమా! నీగుణమా? కత్తి మొండి దైన నీ ప్రాణము కూడ నంతటితో సరి. గ్రుడ్డియాఁడు దైనను నీ దాయుధమునందు ఫిరంగికి నిప్పంటింప లేదా ! దానికి నీ యాయుధము నీ మాయవచ్చునా? శత్రుమారకత నీ బలమా? ఫిరంగి బలమా? నీ భుజబలమే నీది. నీ బుద్ధియే నీది. నీ పౌరుషమే నీది. ఇతర సాధనములన్నియు మాయలే. మగవాఁడవైన నొంటిగఁ గత్తి బాఱవేయుము; రమ్ము. నీ సహసము నీ కొక్కరు లేకుండ నిదిగో నేను బాఱవైచితిని. (పాఱవైచును.)

గీ. కత్తివిడనివాని ఘనుఁడంచు గడితాగ
కత్తివిడుచువాఁడె ఘనుఁడు సుమ్ము
కత్తి యోధవరుని ఖ్యాతి నిమాటియించు
కలియుఁబగ టలోనె కలదు సుమ్ము.
ప్రబలజీవన్మహాశక్తి బాహువులకె
తగుయశము చచ్చుకత్తికిఁ దాల్పఁదగునె
దేవుఁడు మహాత్ముఁ డొసఁగిన దేహములనె
భండనమునందు సార్థక పటుతమింక.

సుమా—నీవు మఱియున్నట్లు గానఁబడెదో

దేవ—వెఱ్ఱివానికి లోకమంతయు వెఱ్ఱే.

సుమా—అయినను కత్తిపాఱవైచినావు? చేతులున్న గాయపడే యనుచున్నావు. కలము నా ఖ్యాతి మాటఁడు నున్నదని కనిపెట్టి బాఱవైచినా ! పాఱవైచి దేవుఁ డిచ్చిన చేతితో వ్రాయుదునా ?

దేవ—నీ యనంతరోత్ప్రశ్నములు సత్త్వహీనముగ నుండినను నీవు చిన్నబుచ్చుకొందువని చెప్పుచున్నాను. కలముతోఁ గాక వ్రాయుట లోక సంగ్రహార్థమే కాని తనకేల ? అట్టి యావేశము కలిగినప్పుడు గాలి స్తంభించి నినుపట్టికొని గానమొనర్చును. వేదము లెవరు వ్రాసిరి? అవి నిల్చినవా, లేదా ! యక్షారకపత్ర కాకాశమే పుస్తకము. కన్నున్నవారికిఁ జుక్కలవలెఁ దేజోమయాక్షరము లందునాఁ గనుపించును. కత్తుల ప్రసంగమునాఁ గినిస్నేవు గొడవయేల ? నీవు కత్తిని బాఱవేయవలసిన దున్నావు. కత్తిని వదలిన మొదల గాఁప్రయ నిలువపడిన నీ మనస్సున్నవాఁడవు కావున, నీవు వదలవలదు. నేను రక్తహస్తుఁడనై నీతోఁ బోరెదను. రమ్ము.

సుమా—నీ యంతటి మూర్ఖుఁడను నేను గాను—కాచికో. (మనకత్తి మొత్తును.)

దేవ—(లాఘవమున వెనుకవైపునను వచ్చి యాతని చేయిబట్టుకొని కత్తి నవతల బారవైచి) గుర్రి నేనుగునైనఁ జంపఁగల యీ ముష్టితోఁ గ్రుద్దుచున్నాను కాచికో.
(ఊ-ఊ అని గ్రుద్దును.)

సమా—హా-హా. (నేల వ్రాలును.)

భైర—(ప్రవేశించి) భళిర-భళిరా దేవరాజా! భళిర-భళిరా-దేవరాజా.

దేవ—భైరవకవీ!

భైర— ఒక్క గ్రుద్దుతోడ వీని నుక్కడంచినావు నీవు ॥భళి॥
మీదుకొన్న యసురఁ గాలిమెచ్చి తాండవించుచుండె.
భళిర-భళిర-భళిర దేవరాజ!॥

దేవ—భైరవకవీ! స్తోత్రములు చాలును. కాని, యాతఁ డెట్లున్నాడో చూడు—

భైర—(చూచి పాడును)

గుండెమీఁద గ్రుద్దు దగుల గుండెలవిసి పోయెనయ్యా-భళిర-భళిర-

దేవ—వాని నటుల నిష్క్రమముగాఁ దొలఁగింపుము—

భైర—(వానిని లోనికిఁ దీసికొనిపోవును.)

(నేపథ్యమున) హా! దేవరాజా! దేవరాజా-సేనాధిపతి నవలీలఁ జంపించితివటరా!

దేవ—చావని సేనాధిపతివి నీ వొక్కఁడ వున్నావా—కాని—కాని. నేనే లోపలికి వచ్చెదను. నీ విచ్చటి కేల?

(నేపథ్యమున) ఏమీ! నే నొక్కఁడనే చావక మిగిలితినా!

దేవ—తప్పాడితివని క్షమింపుము.

(నేపథ్యమున) నా చావో నీ చావో యిప్పుడే తేలనైయున్నది. ఇదిగో వచ్చుచున్నాను.

దేవ—నీవు రావలదు. నీ సోదరుని రక్తముతో నీసల మపవిత్రమైనది. నేనే వచ్చుచున్నాను—నేనే వచ్చుచున్నాను. (దేవరాజు నిష్క్రమించును.)

పద్మ—(తొందరతోఁ బ్రవేశించి) అమ్మయ్యో-అమ్మయ్యో నేను రాను-రాజా! నాతోఁగూడ రాకుము. (పరుగెత్తుకొని పోవును.)

సోమనాథుఁడు—(ప్రవేశించి) పోకు-పోకు. (పరుగెత్తి పట్టుకొనును.) భయమేల పద్మినీ! తొందరపడకుము. నిన్ను నేను పృథగఁ జంపువాఁడను గాను. నాకుఁ దెలియవలసిన యంశము లన్నియుఁ దెలిసినవి. నీవు దాఁచిన వినియోగము లేదు. నిజమేదో చెప్పు. నిన్ను వదిలి వైచెదను. ఏమియు దాఁపకుము.

పద్మ—దాఁచుటకుఁగాని, చెల్లడించుటకుఁగాని, నాకు రహస్యము లేమియు లేవు. నావలనఁ దప్పేమియు లేదు.

సోమ—తప్పులేనియెడలఁ బిలుచుచున్నప్పటికిని నేను రాను రానని యిట్లు మొగము చాటువేసికొని యేల పరుగెత్తుచుంటివి? మీకు యథార్థముగ బలాత్కారము

నానే దొంగలచే దేవరాజు ప్రోత్సాహమున హరింపబడి యిట నుంపబడినవారైనయెడల నీవు నన్నుఁ జూచుటతోడనే మహాప్రభూ! మాగతి యిట్లాయెనది. అంతఃపురములలో నుండవలసినవార మడవులలో నున్నాము. మేము మీాకొఱకు బెంగపెట్టుకొని యున్నామని యేడువవలసినదికాదా- అటుచేసితివా-చేయలేదు. పిలిచినఁగూడ రాకుండఁ బరుగెత్తుచుండఁగా నీయందు దోషము లేదని బుద్ధిహీనుఁడైన నన్నునా-నీవేల పరుగెత్తితివి?

పద్మి—నీతో మాటలాడుచుండఁగా దేవరాజు చూచినయెడల నాతలఁ బగులఁ గొట్టునేమో యని పరుగెత్తితిని.

సోమ—(లోనలో) సత్యమేమై యుండవచ్చును. దీనివలనగాని నాబిడ్డవలనఁగాని దోషమేమియు లేకయుండవచ్చును. అయినను మఱిగొంత చూచెదను. (ప్రకాశముగా) దేవరాజు చూచినయెడల నీతలఁ బగులగొట్టునేమో యని భయపడుచుంటివా? దేవరాజిప్పుడు నీకు నాకంటె నెక్కుడువాఁ డయ్యెనా? అతనియెడల భయమా? నాయందు నిర్లక్ష్యమా? లాఁడితెడుముండవై నప్పుడు కోటలోఁ బ్రవేశించితివే నాసొమ్ములు మూలమున నింతదానవైతివే- ఇప్పుడు నన్ను గడ్డిపరకకంటె నీచముగఁ జూచెదవా- నీసిగ కలుగ- నీగొంతుకోయ్య. (వీపుపైఁ గొట్టును.)

పద్మిని—అమ్మయ్యో. అమ్మయ్యో-నన్నుఁ జంపుచున్నారు. బాబూ-బాబూ. (ఏడ్చును)

సోమ—గట్టిగ నేడువకు ధ్వనియైనయెడల దౌడ విఱుగఁగొట్టెదను. (దౌడపైఁ గొట్టును)

పద్మి—బాబూ! రక్షించు-రక్షించు.

సోమ—రక్షింతును. ఏల పరుగెత్తితివో చెప్పు.

పద్మి—చెప్పలేదా.

సోమ—దేవరాజు కొట్టుననియేనా-అది పట్టి అసత్యము-మరి యొకకారణ మేదైనఁ జెప్పుము.

పద్మి—అంతకంటె మంచికారణము మఱియేదియు లేదు.

సోమ—లేకపోవుట యేల? అది యేలాగు స్ఫురించినది? ఆలోచించి మఱి యొకటి చెప్పుము.

పద్మి—ఆలోచించుటకు బుద్ధియెక్కడనున్నది బాబూ!

సోమ—(తన్నుచు) బుద్ధిలేనిపనిఁ జేసితివనుట స్పష్టము. అది యేదో చెప్పెదవా లేదా? (రెండుచెవులు పట్టుకొనును.)

పద్మి—తప్పుజరిగినమాట నిజమే-బాబూ-రక్షించు-రక్షించు. కాని నావలన మాత్రము జరుగలేదు.

సోమ—అలాగునన్నా-దారిలోనికిరా- నిన్నేమియు నే ననను. నీవు దాసివి. నీ చిన్నరాణి యెట్లాననిచ్చునో యట్లు చేయవలసినదానవు. నీది తప్పనిచెప్పవానిది తప్పు కాని నీదికాదు.

పద్మి—బాబూ ! నేను మంచియుఁ జెప్పలేను-చెడ్డయుఁ జెప్పలేను- పురోహితుని భార్య యొకయుత్తరము వ్రాసి దొంగలలో నొకనిచే చిన్నమ్మను నాద్వారమునఁ బంపినది. ఆయుత్తరముఁ జూచుకొని చిన్నమ్మ యిచ్చటను వచ్చుటను అంగీకరించి కాత్యాయనమ్మను జాబువ్రాసినది. ఆమె వ్రాఁతనిచ్చినమీఁద నంతఃపురములోనికిక్క చిన్నమ్మను క్రిందికి దింపి యంచెగుఱ్ఱములమీఁద నిటకుఁ దెచ్చినది.

సోమ—(తనలో) హా-హా- ఎంతమాటవినుటను బ్రతికియుంటిని! ఓపర్జన్యుఁడా నోరులేని యెన్నిచెట్లను బగులఁగొట్టిన వినియోగమేమి? ఒక్కపిడుగురాల్చి నాతలను సహస్రధా భిన్నమగునట్లు చేయరాదా- బ్రదుకీవార్తతో సంపూర్తియైనది. కాని. యొకటిరెండు పనులు తరువాయిగ నున్నవి. అవి వేగ తీర్చెదను. (ప్రకాశముగ) పద్మినీ! నేను వినినదే చెప్పితివి కాని క్రొత్తగి కాదుసుమా. గోఁత పెట్టఁబడిన పురోహితుని నతనిభార్యను నిటకుఁ దీసికొనివచ్చుట ఎట్లు జరిగినదో చెప్పలేదేమి?

పద్మి—వారినెట్లైన విడుపింపుమని సర్వమంగళమ్మ నన్నటకుఁ బంపినది. వారు గోఁతఁబెట్టఁబడిన ట్లామెయు నెఱుఁగదు. చెట్టునకుఁ గట్టఁబడినట్లుమాత్రము వినియుంటిమి. నే నటకుఁ బోయి వారికి సాహాయ్యము చేయలేక యల్లాడుచుండఁగా నిద్దఱు దొంగ లటకు వచ్చిరి. వారినిఁ బైకిఁ దీసి యిటకుఁ దీసికొనివచ్చిరి. సర్వమంగళమ్మ సెలవును మీఱలేక—క్షమించు బాబూ !

సోమ—(తనలో) సర్వమంగళమ్మకాదు—మాకొంపను శుద్ధమోతమ్మ దాపురించినది. ఇట్టిదగునని యే తెలిసినయెడల నొక్క వడ్లగింజతో నన్నియుఁ దీరియుండును నే. ఓభగవంతుఁడా! క్షత్రియుల కెట్టియాపదలైనఁ గటాక్షింపుము గాని, ఆడుపిల్లలను మాత్రము కటాక్షింపకుము. ఒక్కపిల్లతోఁ గొండనెక్కవలయునని యుబ్బులాటలాడితిని. అది యిట్లు చేసినది. ఇంకఁ జచ్చుటతప్ప వేఱుగతిలేదు. ఇప్పుడు తిరిగి చచ్చుటయేల? దానికి శిష్టోదయ మెప్పుడైననో యప్పుడే నాశిరచ్ఛేదనమైనది. (ప్రకాశము) పద్మినీ! ఇదియు సరిగనే చెప్పినావు. సంతసించితిని. నీవును నదియు నిచ్చటకు వచ్చి యెన్ని మాసము లైనదో జ్ఞప్తియున్నదా?

పద్మి—పదునైదు మాసములు కావచ్చినవి. ఏదీ, వచ్చిన మూఁడుమాసముల లోపుననే యామె నీరు మోసికొనినది. నిండుగాఁ దొమ్మిదినెలలుమోసి యిద్దఱుపిల్లలఁ గనినది. ఇద్దఱును మగపిల్లలే.

సోమ—(తనలో) ఆ నిర్భాగ్యురాలి చావుతోనైన నీయమంగళత తెగటాఱునుకాదా! ఇది నొక్కతరమువఱకు సాగనున్నదా! (ప్రకాశముగా) చూడు పద్మినీ! ఇటురా నసయనిచెప్పి గవంతే వత్సనాభిదెచ్చి యరగఁదీసి యాపిల్లల గొంతులలోఁ బోయఁగలవా?

పద్మి—బాబూ! నోరెఱుఁగని శిశువులు మీకేమి యపకారమొనర్చినారు?

సోమ—పద్మినీ! నిజమేసుమా! కోపముఁ బట్టలేక యట్లంటిని. క్షమింపుము. కాని పురోహితుఁడు గనఁబడఁడేమి?

పద్మి—అతఁడెప్పుడో పశ్చిమపుగని విడచి యీవలకు రాఁడు.

సోమ—పోనీ! బ్రాహ్మణుఁడు. వానితోఁటి పనియేల? చూడు పద్మినీ! మఱి యొక్కమాట; నీవుగుప్తపాలనుండియుఁ గోటలో చెరుగుటచేత నిన్ను నేను గన్నప్పటి వలెఁ జూడకపోఁటినిగదా; ఆమునపటనేఁగదా నిన్ను నాపిల్లనోవ నుంచితిని. ఇట్టి నీవే యిట్లు చేసితివా? నేనెప్పటివలె నమ్మక నిన్నొక్కదానినే నమ్మియుంటినే! చూడు! పురోహితదంపతులను విడిపింపుటకు ఆ దినమున జెప్పుచున్నను నీవు చెప్పినట్లు నా చేతిని నైచిం యొడల నింత యుపద్రవము వచ్చియుండదుసుమా! దగుటని స్వామికార్యమునకు ద్రోహము చేసియుందుము. దేవరాజకొండ ప్రపాతమందు పురోహితుఁడిక్కడకు వచ్చియుండఁడు. ఈ తంత్రమే జరిగియుండదు. కావున సర్వానర్థములకును నీవు కారణముగాఁ గనఁబడుచున్నావు. నావంకఁ జూడు. నిన్నేల చంపఁగూడదు? ధనికనాధులను నీవంటి దాసీలన రాణిమున్నెమైన నున్నదా! ఆరాగాక నాతోడనే యీరహస్యము చెప్పినదానవు మఱియొకనితోఁ జెప్పకుండునా? కావున నిన్నుఁ జంపక తప్పదు. సర్వత్ర గమున నొక్కదానిని గొంతు నులిమి చంపినయెడలఁ జైనుల్లోకపాపము నాకు నిట్టి మియుఁ దొందరగియుండదు. అటుపైన వీలు చెందబడిరి మఱియొకదానిని ప్రభువులందఱు నాచరింపవలసినపద్ధతి యనుగా నన్ను ఎంచుచున్నారు. ఈ నూతనాచారమునకు నేను మార్గదర్శిగా నుండవలసివచ్చినందులకు విచారించుచున్నాను. కావున—(వెనుకనుండి వచ్చి గొంతు గట్టిగఁ బట్టుకొనును.)

పద్మి—ఊ. ఊ. (క్రిందపడి కొట్టుకొని చచ్చును)

సోమ—చచ్చినట్లేకద-చచ్చినట్లేకద!

(నేపథ్యమున) ఆ! చాపకేమి! చాపకేమి!

సోమ—(ఆకరిపడుచు) వారెవ్వరు? వారెవ్వరు?

(నేపథ్యమున)

బిళహరి—ఆది.

సేనాధిపతి చచ్చినాఁడు-మన-దేవరాజుని చేతిలోను

సోమ—(అటునిటుబరుగెత్తుచు) మిగిలిన యొకసేనాధిపతికూడచచ్చెనా? హా! హా!

భైరవన్న—(ప్రవేశించి) ఏనాఁడు వినకట్టి యిట్టి ప్రతాపము మానా ధునకుఁ గల్గె మాపుణ్యమహిమను ॥సేనా॥ (పాడును.)

హా సోమనాథవర్మా-సోమనాథవర్మా-ఇగిగో వచ్చుచుంటిని. (పరుగెత్తును)

సోమ—(నిష్క్రమించును)

భైర—(పరుగెత్తుచుఁగాలికిఁబగ్మినితగుల బోరగిలఁబడిపోవును.) హాహారా-యిదియేమి_కాలి కేదో యడ్డుతగులుటచేఁ బడిపోయితిని. దేవరాజా! దేవరాజా! సోమనాథవర్మ యటుఁ బరుగెత్తుచున్నాఁడు. పట్టుకో! పట్టుకో. హా! హా! ఇదియేమి?

పద్మిని చచ్చిబ్రతికియున్నదే! అయ్యయ్యో! ఎవనిచేతఁ యెక్కుడను దెబ్బతగిలి పట్టఁబడెనో ?

దేవరాజు—(ప్రవేశించి) ఏడీ! ఏడీ!

స్త్రీ—రాజేంద్రా! పద్మిని యెక్కడ నున్నదో కానరాదు.

సేన—ఏదీ-ఏదీ.

స్త్రీ—ఇదిగో నా కౌఁగిట. దెబ్బ యెక్కడను తగులదు.

దేవ—ఆతఁడెవఁడో పద్మినికి నష్టము చేయదలఁచెను. అయ్యో! దానినిటనుండి ఏని జేసి వెంటనే నా సన్నిధికిఁ దెచ్చుటకు సిద్ధముగ నుండుఁడు. నేనింటికి పోయెదను. భటులారా, సుబ్బసెట్టి, మొదలగువారు పరుగెత్తి ఆ దుష్టుని పట్టుకొని తెండు.

స్త్రీ—పద్మినీ! కదలకుండ నిట్టు పరుండియుంటివా? నీవు మాటాడలేవా. నిన్ను నెత్తుకొని కదలు సుఖపడలేదు. (ఎత్తుకొని నిష్క్రమించును)

(వెంటనే తెరయెత్తఁబడును. చంద్రశేఖరుఁడు జపము సేయుచుండును ప్రవేశించును.)

(నేపథ్యమున) సోమనాథస్వామి యెచట నున్నారో! (మాలియొక్క కంఠస్వరముతో) లేఁడు లేఁడు. ఆలయమునకే వెదకుచున్నాను.

(అంతట ముసుఁగుతో సోమనాథస్వామి తొందరగాఁ బ్రవేశించును.)

సోమ—దాహము; దాహము. ఇంత మంచినీరు పుట్టుము కట్టుకొనవా? మహాత్మా! రక్షించుము. రక్షించుము. (చంద్రశేఖరస్వామి కాళ్లపైఁ బడును.)

చంద్ర—నీ మొగము నాకగపడుటలేదు. ఎవరవు నీవు ?

సోమ—ఎవఁడనైననేమి? నీ పాదములమీఁదఁ బడితిని. దాహమిమ్ము. రక్షింపుము.

చంద్ర—సోమనాథస్వామా! నీవేనా ?

సోమ—అట్లు చెప్పుకొనుటకు సిగ్గగుచున్నది. రక్షించుము. రక్షించుము.

చంద్ర—రక్షించుటకే యున్నాను. ఇదిగో! తీర్థమును దీసికొనుము.

సోమ—(పుచ్చుకొని) నేను మీకకృతజ్ఞుఁడనేకాక ఘాతకుఁడను కూడను. మీరు నన్నెట్లు క్షమింతురో! నేను కొంచమైనను పశ్చాత్తాపము లేనియు మదిలోనుంచక రక్షించితిరని యభయమిచ్చితిరి యదియే చాలును. కృతార్థుఁడనగుదును నా హృదయములో నుండి పలికినదే కాని తీవ్రప్రయాసమునకైన దేవరాజు నన్నుఁ జంపుటకై తలుపుకొనివచ్చుటచేతఁ బ్రాణము తప్పించుకొని పారిపోవుచున్నాను. ఈ తలుపునకు లోన గొళ్లెము వేయనా?

చంద్ర—మఠమునకుఁ గొళ్లెమక్కరలేదు. శాంతచిత్తుఁడవై కూర్చుండుము.

సోమ—తనకు విరోధమైననాఁడు మీ రభయమిచ్చినందులకు మిమ్ము దేవరాజు శిక్షించునేమో.

చంద్ర—అతని కభయమిచ్చినందులకు నీవు నన్ను గోతిలోఁ బూడ్చింపలేదా. ఆశ్లే యీ పనియును చేయునుగాక! అయినను పరిపూర్ణమైనది మీరెంత చేసినను మృతినొందనుగదా.

దేవరాజు—(ప్రవేశించి) మహాత్మా! నమస్కారము. స్వామిగారూ! మీ రిటు రండు.

చంద్ర—అతనికి నేనభయ మిచ్చితిని. కాన క్షమించి యాతని విడిచిపెట్టుము.

దేవ—ఇచ్చితిరా మహాత్మా!

చంద్ర—అవునయ్యా మహాత్మా; నాకు [illegible]. [illegible] నిబద్ధుడై యున్నాఁడు. రక్షింపుమని వేడఁగ శరణిచ్చితిని.

దేవ—అయ్యో! నేనాతని నీ పురమున [illegible] యడిగితిరా మహాత్మా!

చంద్ర—నేనాతని కారాగారమున సంకెళ్లు వేసికొని యుంచితివా నాయనా!

దేవ—స్వామీ! అట్లైన నన్నేమి చేయుమందురు?

చంద్ర—అతనిని విడిపింపుమంటిని.

దేవ—ఇట్లు జరుగుట [illegible] మొదల—

చంద్ర—నిన్ను మహారాజుగాఁ జేసిన [illegible] నా మాటను మన్నింపుము.

దేవ—ఇట్లుచేయుట న్యాయమా మహాత్మా!

చంద్ర—ఈ సోమనాథస్వామి ప్రబలశత్రుఁడవైన నీవు నే [illegible] నిన్నుఁ జంపుటకై వచ్చిన సేనాధిపతితో సఖ్యము [illegible]! ఏమూలమున గులద్యుతినిఁ బొందలేవా. అవియున్నియు నెంతో న్యాయమో నీవియు [illegible]. పూర్వము ప్రభుకటాక్షమునఁ బ్రాహ్మణుఁడనైనవాఁడనుగాని యిప్పు డనేకకారణములచే విరాగినై యున్నాను. నాయనా! నాకు నీవనియు నక్కరలేదు. అతనియందును నక్కరలేదు. ఎప్పుడు సదాశివుని వేచియున్న శంకరదేవుని [illegible] యుండవలెను.

(నేపథ్యమున) శత్రుయోధులు దొడ్డిగుమ్మమున గొందఱు ప్రవేశించి పశువుల పాకలను తగులఁ బెట్టుచున్నారు. [illegible]డు. [illegible]డు.

దేవ—భైరవన్నా!

భైరవుఁడు—(ప్రవేశించి) ఏమి సెలవు?

దేవ—(అప) మానుషా భైరవా! చంద్రశేఖరస్వామిగుహలో సోమనాథవర్మ యున్నాఁడు. అతని నిప్పుడు చంపుటకు వీలులేకున్నది. నీవు గుహయొక్క వెలుపల నేను జట్టులోని వారందఱితోఁ గనిపెట్టుకొని యుండుము. వెలుపలికి రాఁగనే యాతనిని బట్టుకొనుము. గోప్యముగాఁ గాళికాలయమున నుంచుము. అతనిని మీరెవ్వరు చంపఁదగదు. దుర్భాషలైన నాడఁదగదు. తెలిసినదా!

భైర—(అప) చిత్తము.

దేవ—(తనలో) చంద్రశేఖరస్వామి బుద్ధిపూర్వకముగా నతనికి శరణమేల యొసఁగెనో! కాత్యాయనమ్మ సన్నె తెలిసియుండి నాకభయమిచ్చియులేదే. ఆమె యిచ్చిన యభ

యమును స్థిరపఱచుట కీతఁ డెంత ప్రోత్సాహలాటమోపడినాఁడు; వెనుకఁ గొలఁది దూర
మున సోమనాథుని దఱుముచునే యుంటిమి. ఆతఁడీగుహ నెప్పుడు ప్రవేశించెనో,
యెప్పుడు రక్షింపుమని కోరెనో, యెప్పుడాతఁ డంగీకరించెనో — ఏదీ — ఱెప్పపాటులోననే
కదా నేనుగూడ గుహలోనికి వచ్చితిని. అప్పటికే శరణాగతత్వము, నభయప్రదానము
కూడ నైపోయినవా. నాకేమోగాని సందేహముగా నున్నది. అంతె ద్రోహము చేసి
నను బ్రాహ్మప్రభునియందే యభిమాన మీతని కెక్కువగా నున్నగా. ఈతఁ డాతనిని
వదలకుండిన నేనేమి చేయవలసినది. ఈతఁడు నాకు మహోపకారమొనర్చినాఁడు.
పోయినప్రాణమును దిరుగ నిచ్చినాఁడు. అందువలనఁ గృతజ్ఞుఁడనై యుండవలయును.
అట్టుంటిననియే నాసమ్మకము. ఆతని, నాతనిభార్యను గోతినుండి తీయించి వారి ప్రాణ
ముల రక్షించితినిగాదా! ఆగి నాభటులపనికాని నాపని కాదందురేమో! ఆట్టియాపద
నుండి తొలఁగింపుఁడని నేను నాభటుల కాజ్ఞయిచ్చియుండలేను. నిజమే. ఏసికొని
రండని మాత్రమే చెప్పియుంటిని. ఈతఁడిక్కడకు వచ్చినప్పటినుండియు నాయెడల
నభిమాన మున్నవాఁడువలెనే గనఁబడలేదు. కాశికో, శ్రీశైలమునకో పోవుదును
సెలవిమ్మని యెన్నిమాఱులో కోరినాఁడు. నేను వలదనలేక యంగీకరింపలేదను కోపము
యూతనికున్నదేమో అంతేకాని నాపై శత్రుత్వమున్నదని నేను చెప్పలేను. పోని భార్య
యందైన నభిమానముతోఁ బ్రవర్తించుచున్నాఁడేమో యనఁగ నదియు లేదని కాత్యాయ
నమ్మవలన వినికాఁబోలు నారాణి చెప్పుచున్నది. కాత్యాయనమ్మ మాత్రము నాయందు
దల్లివలె నిశ్చలకరుణాన్వితమై యున్నది. నాప్రాణముల రక్షించినందుల కాతఁడిగియో
యెఱుఁగకయో వారిప్రాణములు నేను రక్షించితిని. అంతటితో బదులు తీరిపోవదా?
కాని, యాతఁడు నాకొఱ కస్పృత మాడితినని మతభ్రష్టత నొందితినని చెప్పినాఁడు. వీనికేమి
ప్రత్యుపకృతియున్నది! లేదని యూరకుండవలసినదేనా — శాశ్వతముగా నతనిఋణమునఁ
బడియుండవలసినదేనా — సోమనాథవర్మను గుహలోఁ బెట్టుకొని యట్టె యెన్నినాళ్లైన
గూర్చుండినయెడల నోరుమూసికొని యుండవలసినదేనా — నాశత్రువునకుఁ దానా శరణ
ప్రదాతయగుట! మంచిమాటలతోఁ జెప్పిన వినకుండనున్నాఁడు. ఈతనిని బట్టినయెడలఁ
దనప్రాణము దక్కదని మామామ యిచ్చుటకుఁ జేరినాఁడు. ఇప్పుడేమి చేయవలయును?
నాశపథము మాటయేమి ?

(నేపథ్యమున) దేవరాజా ! దేవరాజా ! పశువులపాక యంటుకొన్నది. ఎవ్వరు
రాకుండనున్నారు.

దేవ — (తనలో) అంతకంటెఁ బెద్దపశువులపాక (హృదయము జూపి) యిచ్చటఁ
దగులఁబడుచున్నది. (ప్రకాశముగా — అప) భైరవా ! జాగ్రత్త. (నిష్క్రమించును)

సోమ — బ్రాహ్మణోత్తమా ! నాప్రాణములు రక్షించితివి. మిక్కిలి సంతసించి
తిని. నీవు నీభార్యతోఁ గుట్రచేసి యామెచేత నుత్తరము వ్రాయించి యామెను మాయూ
రికిఁ బంపి నాకూఁతు నిచ్చుటకై మోసమునఁ దేకుండునెడల మఱియెంత సంతసించి
యుందును. నాపుత్రిక యిక్కడకు నీతంత్రమున వచ్చుటచేతనే నేనిక్కడకు రావలసి
వచ్చినది. ఈ సైన్యమునంతయుఁ జంపుకొనవలసివచ్చినది. నేనింత భ్రష్టత నొందవలసి

వచ్చినది. నిన్నిట్లు లాశ్రయింపవలసివచ్చినది. ఇప్పటికైనఁ బ్రాణమునుగూర్చి సందేహ పడవలసివచ్చినది. నీవుఁబోయిన దొక్కకాగితము; నాకుఁ బోయినవి రెండురాజ్యములు. మానము—పుత్రుఁడు—సైన్యము—ధనము—ఇఁకఁ బోవనున్నది ప్రాణము. అగ్నిపర్వతము, భూకంపము, మహామారియుఁ జేయఁజాలని యపకృతిని మనుష్యమాత్రుఁడవు, బ్రాహ్మణ మాత్రుఁడవు. అందులో భటమాత్రుఁడవు ప్రభుని నెటులఁ జేయఁజాలితివి. నీ కుత్తరలోక మందుఁ దగినశిక్ష యుండవలయునేమోకాని మనుష్యాదిచేఁ గల్పింపఁబడినశిక్ష యేదియు నీకుఁ జాలియుండదు. నీవిందుల కేమి చెప్పెదవు? మాటలాడవేమి? మాట లాడవేమి ? ఆహా ! యోగసమాధియందున్నాఁడు. తన్నుఁదాఁ జూచుకొనుచున్నాఁడు శెబాస !

గీ. గొంతుకోఁత ప్రాణి । కోటి కొసంగుచు
ముక్తి మాతచేత । బొదలినావు
మనుజపతిని భ్రష్ట । మానరాష్ట్రునిఁ జేసి
బ్రహ్మరాజ్యపదవిఁ । బడసినావు.

సోమ—(లేచుచున్నాఁడు) అదియేమి! వీఁడిట్లు లాగవైచుకొను నాలుత్రాడా! ఇది విప్పెదను. (విప్పును.) ఒకకొస యూస్తంభమునకుఁ గట్టెదను. (కట్టును.) నడుము నుచ్చువేసెదను (వేయును.) ఈ యుచ్చు వీని మెడకుఁ దగిల్చెదను (తగిల్చును) ఇఁక లాగుటయే తరువాయి ఊఁ. ఊఁ. (లాగును.)

చంద్ర—ఊఁ. (అని గట్టిగ మూల్గి గిజగిజఁ గొట్టుకొని చచ్చును)

సోమ—హా! హా!

గీ. రజ్జువందున సర్ప వి । భ్రాంతి కలుగు
ప్రాకృతికునకు మోక్షసం । పత్తి లేదు
నిశ్చలసమాధిఁ జేరిన । నీదుమోక్ష
సంపదకు రజ్జువే సత్య । సర్పమయ్యె
పాపబుద్ధిని రాజును । బాధసేయు
బ్రాహ్మణాధము నిట్లు చం । పంగవలయు
దీనికంటెను సుందర । మైనమార్గ
మేదొ భావిభూనాథు । లీక్షింత్రుగాక.

ఇఁక సైనికగణా! ఒక సేనిక్కడ నెందులకు! అంతఃపురమైపునకుఁ బోవుదును. (తొంగిచూచి) ఎవ్వరులేరు. (పైకిఁ బోవును)

భైర—పట్టుకో పట్టుకో. ఆఁగు ఆఁగు. అదిగో పట్టుకో. దేవరాజా! దేవ రాజా! ఇటురా.

సోమ—(పరుగెత్తుచు నిష్క్రమించును)

భైర—(నిష్క్రమించును)

దేవ—(ప్రవేశించును) పశువులన్నియుఁ బరశురాము ప్రీతినొందినవి. చంద్రశేఖరస్వామియో చనిలో సమయమునకుఁ బోలేకపోయితిని.

(నేపథ్యమున) అయ్యయ్యో! చంద్రశేఖరస్వామి చచ్చి పడియున్నాఁడు.

దేవ—హరహరా! హాహారా! ఎంత దుర్వార్త వింటిని. సోమనాథశర్మయే చంపి పారిపోయియుండును. ఇట్లు జరుగునని సందేహలేశమైన మనస్సునకుఁ దగుల లేదుకద! అట్లైనయెడల గురువును గని పెట్టుకొనియే యుందునే! హాహారా! చంద్రశేఖరస్వామిగారి నిశ్చలయోగ్యతను గూర్చి భ్రమపడితిని. (తలపలు వైచుకొనును) ఆయనను జంపిన సోమనాథుని వెంటనే చంపుటకంటె నిప్పుడు కర్తవ్యమేమియు లేదు. మాతండ్రిగారిని జంపించినాఁడు. గురువుని జంపునని యప్పుడే శపథ మొనర్చితిని. ఇప్పుడు గురువుగారిని జంపినాఁడు. అతని పాపమే హెచ్చినదికాని అతని కిందులకు నేను జేయఁబోవునదిక హెచ్చుకాలేదు! నేను పాపములకు నిందుపర్యాయములు జనుఁ గలిగినయెడల గురుఋణము దీర్చుకొనఁగలను గాని లేనియెడల నెట్లు? అందువలన నీ మహానుభావుని ఋణము నాకుఁ దీరునదికాదు.

(నేపథ్యమున) మహారాజా! సోమనాథశర్మ పట్టుపడినాఁడు.

దేవ—అతని నేమియు హానిచేయకుఁడు. పట్టు తీసికొనిరండు.

(భైరవన్న, భీమన్న పట్టుకొనఁగా సోమనాథుఁడు ప్రవేశించును)

దేవ—ఈతఁ డెక్కడ దొరికినాఁడు?

భైర—అంతిపురి సమీపమున—

దేవ—అయ్యయ్యో! అక్కడనే? సోమనాథశర్మా! నిహంతును జంపుటకే యక్కడకుఁ బోయితివా?

సోమ—కాదు. దాని పిల్లలను జంపుటకు—

దేవ—హరహరా! ఎంతపాపాత్ముఁడవు? పిల్లలయెడల నంత క్రూరవృత్తియేల?

సోమ—నీకింకఁ దెలియదు. పిల్లలనే చంపవలయును. పిల్లలు పెద్దవారైన పిమ్మటఁ దల్లిదండ్రులను మోసపెట్టుదురు. పరాభవింతురు. వంశమర్యాదను వల్లకాడు చేయుదురు. నాకొక్కగానొక్క యాఁడుపిల్లగి. దానిమూలముననే నేను మొండునై నా ప్రబలశత్రుఁడవైన నీయెదుట నిలువఁబెట్టబడితిని. దానినిఁ జిన్నతనములోనే మెత్తని బ్రహ్మరంధ్రస్థానమున రవంత నొక్కి చంపినయెడల నింతరాకయుండును.

దేవ—ఛీ! ఛీ! ఇఁక నట్టి సంభాషణము వలదు. భైరవా! కత్తి తేరా.

భైర—చిత్తము. ఇదిగో! (ఇచ్చును)

దేవ—(తీసికొని) భైరవా ॥ వానిని వదలివేయుము.

భైర—(వదలును)

సోమ—(అటునిటు పరుగెత్తుచుపోవుచు)

దేవ—(సోమనాథునిఁ బట్టుకొని) ప్రియమిత్రుఁడవు. పాఱిపోయెదవేల ?

సోమ—నీవు మహారాజుఁడవా ! ఏమి! సంఘసంస్కరణోద్యమములో చచ్చుచున్న దంష్ట్రికోటి, ఎంతటి వీరులైనఁ గాయమునొందించి పాఱిపోయిన మహారాజుఁడవు నీవేకావా ? సమయము వచ్చినప్పుడు వీరులు పాఱిపోవుచున్నారే ! వారికి ఫలించిన నీకును మహారాజుఁడవని మంత్రిమాత్రము శోకముచేత. వైద్యులు చెప్పినట్లు గాను పాఱిపోవుటయు సహజగుణము.

దేవ—శ్రీ. శ్రీ. తుమ్మప్రస్తావనకు సెట్టులు. ఇదివరకు నీ పొరలైన పాపముల పరిహారమునకై నీ ప్రయత్నము ప్రారంభింపుము.

సోమ—నేను స్వర్గకేతనలను చూచుచుండలేదు. పరులు నాకొసంగిన పాపములను ... చేసితిని. అది పాపమని నేనెట్లు చెప్పఁగలను ?

దేవ—సరే. ఇదిగో ! నాలుకకోయుచున్నాను. ... రా. (నాలుకకోయుచు)

సర్వమంగళ—(ప్రాణభయముచే పరుగిడి, దేవకాంతుని చేతులు పట్టుకొని) ప్రాణనాథా ! రక్షింపుము. రక్షింపుము.

దేవ—ఏమి! ఏమి! పిల్లలుసుఖముగా నున్నారుగదా?

సర్వ—ఉన్నారు—ఉన్నారు. నన్ను రక్షింపుము. రక్షింపుము.

సోమ—(మిక్కిలి భయముతో) దేవకాంతా ! నన్ను క్షమించి రక్షింపుము. చంపు. అయ్యయ్యో ! అయ్యయ్యో ! నా శిరస్సు నాకన్నులఁ గనఁబడుచున్నది. నేను దానివలన జాలను. అయ్యయ్యో ! నా మీద నది నిల్చినది. భయంకరమైన నాపల్లము. కన్నులు మూసికొన్నను ... కనఁబడుచున్నది. నేను చూడలేను—చూడలేను—చంపు-చంపు—నీకు పుణ్యముగానుండును. నాయనా! చంపవా? (అని గట్టిగ నేడ్చును.)

దేవ—సర్వమంగళా! ఎవరిని రక్షింపుమంటివి !

సర్వ—నాతండ్రిని నాతండ్రిని.

సోమ—వలదు-వలదు. నాయనా ! నీకాళ్లపైఁబడెదను. పుణ్యముగట్టుకొనుము. అయ్యయ్యో ! తిరుగ ... నిమాటలు వినఁబడుచున్నది.

సర్వ—(అపహాసించి) ప్రాణనాథా ! నేను నీతో మాటలాడవలసియున్నది. నాతండ్రిచేసినదే యాపాతకములకే శిక్షవిధింపుము.

దేవ—(ఆప) అంతతొందరయేల ?

సర్వ—ఉన్నది. రక్షింపుము.

దేవ—(ఆప) భటులారా ! వీనిని వీరభద్రులుఁ గొనిపోయి కారాగారములో నుంచుఁడు.

(వీరపన్న, భీమన్న, సోమనాథునితో నిష్క్రమించుదురు)

దేవ—ప్రాణకాంతా ! ఏమిసెలవు ?

సర్వ—నాతండ్రిని రక్షింపుమని ప్రార్థింతును.

దేవ—ఏల ?

సర్వ—ఏలయని యడిగెదవేమి ? సంధ్యావందనము చేయవలెనని యెవ్వఁడైన జెప్పినయెడల నేల యని ప్రశ్నింపవచ్చును. అసత్య మాడవలయునని యెవ్వఁడైనఁ జెప్పిన యెడల నేల యని ప్రశ్నింపవచ్చును. నాతండ్రిని జంపవలయునని నేను గోరినయెడల నట్లు పలికెదవేలయని నీవు ప్రశ్నింపవచ్చును. అంతేకాని వేదశాస్త్రసమ్మతమైనదియు మనుష్యవిధియైనదియు—

దేవ—అయ్యయ్యో! బ్రహ్మహత్య చేసినవానిని, స్త్రీహత్య చేసినవానిని—

సర్వ—అతని కపకృతిగావించినప్పు డాతఁ డూరకుండునా?

దేవ—అయ్యయ్యో మన పిల్లలను జంపవలయునని యంతఃపురములోనికిఁ బోయి తినని యిప్పుడే కంఠోక్తిగా నాతోఁ బలికిన మీతండ్రిని రక్షింపుచుట న్యాయమా? నీకొడుకులను జంపఁదలఁచిన యాతని నీతండ్రియని యింక ననఁదగునా?

సర్వ—ఎట్టిదైనను నాకాతఁడు పూజ్యుఁడు. అతనిని మీరేమియుఁ జేయఁగూడదు. ప్రాణనాథా! మిమ్ము గడ్డము బట్టుకొని బ్రతిమాలుకొనుచున్నాను. నాప్రార్థన నంగీకరింపుఁడు.

దేవ—ప్రాణప్రియా! నీమాటకెదురుదాఁటినవాఁడనుగాను. నిన్ను ప్రాణమునకంటె నెక్కువగాఁ జూచుకొనుచున్నాను. నీవే నాగృహలక్ష్మివి. నాబ్రతుకునకంతయు నీసౌభాగ్యమే యాధారము. నిన్నుఁ జూచుకొనుచు మహానందమునఁ నున్నాను. ప్రాణము లఱచేతిలోఁ బెట్టికొని బ్రాహ్మణి పాదములపైఁబడి యడవులపాలై దొంగలచేఁ జిక్కి తుదకుఁ గాళికి వేఁటపోతుగాఁ జేయబడిన నావంటి మందభాగ్యుని సర్వమంగళస్వరూపవు—సర్వమంగళగుణవు—నైన నీవు ప్రేమించి వరించి తండ్రిని గణింపక రాజ్యమును వదలి సర్వసౌఖ్యములవదలి యయ్యయ్యో! దొంగల కధిపతినై యుద్ధమునకై నాయొద్దకు వచ్చి నన్ను సుఖపెట్టి చంద్రబింబములవంటి పిల్లలను నాకుఁ గటాక్షించి నావంశమును నిలువఁబెట్టితివి. నీవు చేసిన మహోపకార మెన్నఁడైన మఱువఁగలనా! నన్ను క్షమింపుము. రక్షింపుము—ఇవి చేతులుకావు. నీవడిగిన కోరికను 'లేదు' అని పలుకవలసిన పాపము, కృతఘ్నతయు నాకు రానీయకుండ రక్షింపుము. సర్వమంగళా! నీకు విధేయుఁడను, నాకు మఱియేదైన నాజ్ఞాపింపుము.

సర్వ—ప్రాణనాథా! సంతోషము. మన పిల్లల నిక్కడకుఁ దెచ్చెదను. ఉండుఁడు.
(అని వెడలఁబోవును)

దేవ—ఇక్కడికిఁ బిల్ల లెందుకు?

సర్వ—నాథా! చంటిపిల్లల నొకసారి చూడవలయునను కోరిక మెండుగఁ గలిగినది. మఱియేదైనఁ గోరినయెడల నిచ్చెదనని యంటివి కావున నన్నుఁ జంపుము.

దేవ—హాహా! (చెవులు మూసికొనును.)

సర్వ—సందేహింపకు—సందేహింపకు. తండ్రిని భంగపఱచిన పాపము నీయమాలు భర్తను బహుమానించునా? నేను పరమ మర్యాదస్థురాలను. వంశమర్యాదను విడిచితిని.

నేను బ్రదుకఁదగదు. నన్నుఁ జంపినతరువాత యీ దిక్కుమాలిన యడవి విడిచిపెట్టి పొమ్ము. ఇవలుపిల్లలను భద్రముగఁ బెంచుకొనుము. అయ్యయ్యో! పిల్లలనుదేవలదని యుంటివి ఒక్కసారి చూడవలయునని యున్నది. ప్రాణప్రియా! ఒక్కమాట-పిల్లలను నీచ స్త్రీలచేమాత్రము పాలింపఁపకుము. వీరవాఁడైన క్షత్రియకాంతలచే నిప్పింపుము. నేను గుడిచినట్టి దాని స్తన్యమే నాకీ పంకిలబుద్ధి పుట్టించినదని నాసందేహము. హే! నాథా! హే! నమస్కారము. ఊఁ-కత్తియెత్తుము. (త్రిసి యతనిచేతఁ బెట్టును.) మామగారు వేరవాఁడు. నేను నీదానను. స్వంతవస్తువుపాడగాఁ బైవస్తునేల? ప్రాణప్రియా! కానీ!

దేవ—వలదు. అయ్యయ్యో! నాకట్టి మహాపాపమువలదు. నేనంత దుర్మార్గుఁడను గాను. నీతండ్రియైన నేల వద్దనవలసివచ్చినను నాలఁడు మాయెడ మహాపకారము సల్పినాఁడు. మాయమ్మఁ బ్రబలజ్వరముఁడు. నీకొఱకవ్వలమున విరోధోటను సంహారించి మాతండ్రిగారిని-హరహరా! ప్రాణప్రియా! కాలమున నాతనితో నేనట్టి శపథమును జేసియుంటిని. శపథమును దీర్చుకొనలేని క్షత్రియుని బ్రతుకేమిటికి? నేను మాతండ్రిగారి కీ ఋణమును దీర్పకుండినయెడల నాకు ఉత్తమలోకము లుండవు. నా ధర్మపత్నివైన నీవు నాయూర్ధ్వగతి చూడకపోయెదవా!

సర్వ—ప్రాణప్రియా! నీవింత [illegible] పరలోకమునకుఁ బోయిన తండ్రిగారి యాత్మశాంతికై యింతగాఁ బరితపించుచున్నావే; నీవంటి ప్రాణమే [illegible]! నీతండ్రి నీకెట్టివాఁడో నాతండ్రి నాకట్టివాఁడు కాఁడా? అతని ప్రేమమునకై నీ వెట్లు తొందరపడుచుంటివో యట్లే నా తండ్రి ప్రేమమునకై నేనట్లు తొందరపడరాదా? ఎటు వచ్చినను నావాఁడు దాని [illegible] చేయవచ్చునా? ఆఁడుదాననై పుట్టుట నాలోపమా! నేను మగవాఁడనైనచో నిన్నింత ప్రతిమాలుకొందునా! ఎందులకుఁ గాని యాఁడుబ్రతుకువచ్చెను. అస్వతంత్రురాలను గదా! నాకోరిక [illegible] నాభర్తకంటె మఱియెవ్వఁడు? తండ్రివిధించిన [illegible] నీవు ధర్మపత్ని యెట్లగును? ధర్మపత్నియన్నమాట [illegible] నగులఁబెట్టనేల? నాప్రార్థన మేమనఁగా నాప్రాణములుండఁగా మాత్రము నా తండ్రిని చంపకుము. నీకాళ్లపైఁ బడుచున్నాను. రక్షించు. (కాళ్లపైఁ బడును.)

దేవ—అయ్యయ్యో! నా కాళ్లు వదలుము. వదలుము.

సర్వ—నాకభయమిచ్చినఁగాని నేను వదలను

దేవ—అట్లే చూచుకొనవచ్చునులే-ముందువదలుము.

సర్వ—ఇదిగో వదలితిని. ఏమిచూచుకొనవచ్చునో చెప్పుము.

దేవ—సర్వమంగళా! నావంకఁ జూడుము. నీవింత పట్టుపట్టకు. నీతండ్రి పెద్దవాఁడైనాఁడు. దౌహిత్రజననవార్తవినినాఁడు. సర్వైశ్వర్యము చాలఁగఁ జూచినాఁడు. కష్టములచే మిగులఁ గాసినొందియున్నాఁడు. అట్టి క్షత్రియవర్యున కింతట మరణము మంచిది కాని, బ్రదుకు మంచిదికాదు. అతనికేమి-సమస్తభోగముల ననుభవించినవాఁడు. అతని కొఱకు నీ వింత పట్టు పట్టవలదు. నామాట వినుము.

సర్వ—అట్లైన నాథా ! నేను జెప్పెదను. మీతండ్రి మరణించినాఁడు. రాగ ద్వేషశూన్యమైనస్థితిలో నున్నాఁడు. బ్రతికియుండఁగా శత్రుత్వముగాని, మరణించిన తరువాత నేమిశత్రుత్వము? మా తండ్రిని జంపినయెడల మీతండ్రియాత్మ శాంతించునని నీవు చెప్పినమాట సమంజసముకాదు. అట్లు శాంతించునని నేను నమ్మను.

దేవ—శాంతింపకపోవచ్చునుగాక, నాశపథమో ! నాశపథమో !

సర్వ—పతి మాతండ్రియో. మాతండ్రియో.

దేవ—మీతండ్రిని నేనుగావఁజాలనందులకు లజ్జపడుచున్నాను.

సర్వ—గోవిమ్ము ! సంతోషమే. (కత్తిని దీసికొనును)

దేవ—అయ్యయ్యో ! ప్రేయసీ ! కత్తినిదీసికొంటివేమి? ఆత్మహత్య జేసికొందువా ! వలదు. వలదు. (చేతులు పట్టుకొనును)

సర్వ—ఆత్మహత్య చేసికొనను. ప్రాణనాథా ! ఒక్కసారి నిన్నుఁ గౌఁగిలించుకొందును. (గట్టిగా కౌఁగిలించుకొని) ఇఁకఁ జాలు. నామనసు మిగుల సంతుష్టిఁజెందినది. ఈ జన్మమునకీ సౌభాగ్యము చాలు. కాని నాథా! పెల్లలు వచ్చితివి కాఁబోలదా. ప్రాణము పోవుచున్నది. పోనిమ్ము. పోనిమ్ము. ఇఁక నీవు సుఖముగాఁ బొమ్ము.

దేవ—ఏం ? కత్తినేలదీసికొంటివి ?

సర్వ—నీవు మాతండ్రిని గాపాడెదనని పలికితివి. నేనే కాచుకొందును.

దేవ—అకటా ! అకటా !

సర్వ—నాతండ్రికి నేనొక్కతెనే బిడ్డను. అతని యాపద్గతులను బాపవలసిన దానను నేనే. అంతకన్న నేమి? మగవారందఱు మగటిమితో నున్నారా ! అంతరాత్మ కాఁడాతనమేమి? మగతనమేమి? దేవా! ఇఁక నీవు నన్ను భావగా భావింపుము. భాగ్యగా నెంచుము ఇదిగో కత్తి—రా—రా—మాతండ్రి నెట్లు చంపెదవో చూచెదను. నీవు కారాగృహమునొద్దను. అతని పాలింపనెదను. చేతనైనయెడల నన్నడ్డుకొనుము.

దేవ—సెబాస్—సెబాస్—వీరకాంతా! ఏమి దివ్యదర్శనమిచ్చుచున్నావు! కేవలము కళంకహీనమైన నిన్ను భార్యగాఁ బడసిన నాకంటె మహాభాగ్యశాలి ప్రపంచమున నెవ్వఁడు? నీకౌఁగిటికంటెఁ ద్రిలోకరాజ్యాధిపత్యమైన నాకక్కఱలేదు. కత్తిచేతిలో నుండఁగానే యొక్కసారి కౌఁగిలించుకొననిమ్ము. (అట్లు కౌఁగిలించుకొనును) (గట్టిగ తన తలఁబట్టుకొని) అయ్యయ్యో—అయ్యయ్యో — బ్రహ్మరంధ్రస్థానమునఁ గొట్టినావు. (గడగడ వణఁకుచు గద్గదికతో) అదిగో! నాతండ్రి అదిగో! నాతండ్రి — నాతండ్రి — పెండ్లికొడుకు దుస్తులతోఁ బ్రత్యక్షమైనాఁడు. నోరు తెఱచుకొని యున్నాఁడు. దాహమగుచున్నది కాఁబోలు. ఇదిగో తెంపలు గొట్టుకొనుచున్నాను. ఆలస్యమైనది తండ్రీ! ఇదుగో పోవుచున్నాను. (నిష్క్రమించును)

సర్వ—(కత్తిని బాఱవైచి) అయ్యయ్యో! అదియేమి? అదియేమి? పతిపోయి నదాయేమి? (కూడఁ బరుగెత్తబోవును)

నేపథ్యమున) అకేమి—ఆ—ఆరేమి—ఆ—మిత నాకో—ఏకో—పోయినది.

కాత్యాయని—(తొందరతోఁ బ్రవేశించి సర్వమంగళను బట్టుకొనును)

కాత్యా—అయ్యొ అయ్యొ—నాథుఁడు చెప్పిన కిరాతుని వృత్తాంతమైన నేను [illegible] పోవుచు ఏఁగా [illegible] యాత్మను [illegible]? నాథుఁడు [illegible] పుట నికళీనుతే నా? నాథుఁడు నీకేమి [illegible] మొల్లిచ్చినాఁడు? నీ భర్త ప్రాణమిచ్చిన [illegible] మహోపకారి కాఁడా? ఇదియునా నీ విశ్వాసము? నీ భర్తతో నిన్నుఁ [illegible]? ఇదియునా నీ విశ్వాసము?

సర్వ—నాథుఁడు తొందరతో [illegible] బసిగొన్నాఁడు. అవనిమాఁగనే [illegible] యున్నవి. నీతో నిప్పుడు నేను మాటలాడఁజాలను. నన్ను క్షమింపుము. వదలుము. లే పొమ్ము.

కాత్యా—నిన్నిటను [illegible] నా. నన్నుఁ బ్రోచికొనిపోవుటకు నాకు బలము [illegible] నీ [illegible]? నాయన్న మన [illegible] నీకేల? కలిగిన [illegible] నన్నులు [illegible] ను. జాగ్రత్త.

కాత్యా—[illegible] వచ్చితివి? అతని నాపును [illegible] నేనిక్కడ [illegible]. [illegible] చాపుకొని నిన్నిటకుఁ దెచ్చితిని. [illegible] వా?

సర్వ—నాతండ్రి [illegible] నీ భర్తయే [illegible] యిచ్చి [illegible] నాఁడు [illegible]. నీ [illegible] యుట్టియూచి [illegible] నాను [illegible] పోవు నా?

కాత్యా—నాభర్త [illegible] నాభర్త [illegible] ప్రాణమిచ్చె? [illegible] యాతని [illegible] నాఁడు. అయితే [illegible] కను [illegible] యున్న. [illegible] ను. [illegible] ప్రాణములను. [illegible] రా.

([illegible] గళ [illegible] పట్టుకొనును)

సర్వ—(ఆమె [illegible] తులను వదల్చుకొని) నీ భర్త [illegible] వలన [illegible] కాత్యాయనీ [illegible] [illegible] నట్టున్నది. [illegible].

కాత్యా—[illegible] నాభర్త [illegible] వేడిగ [illegible] నన్ను [illegible] బడు [illegible]? ఇద్ద [illegible] మెుక్క [illegible] శాంతింతము [illegible] రా.

(సర్వమంగళ [illegible] పట్టుకొనపోవును.)

సర్వ—హా! దేవరాజా!

(ఒకరినొకరు [illegible] తుకలు పట్టుకొని లాగుకొనుచు నిష్క్రమింతురు)

దేవరాజు—(ప్రవేశించి, రక్తము [illegible] డిసిన వస్త్రములతో రక్తపాత్రముతో) [illegible] డ్డి!

గీ. "గయను నీవిచ్చు తర్పణ । కమలఘోర
నాకుముట్టదంచును నీవు । నమ్మవలయు
నితనిహృద్రక్త తర్పణ । మిచ్చినపుడె
సుతుడ్డపినని నా యాత్మ । కుతుకమందు."

అనియంటివి. ఇదిగో ! అతని హృదయ రక్తము.

"అస్మత్ పితరం వాసిష్ఠగోత్రం విజయరాజేంద్రవర్మాణం
వసురూపం స్వధానమః తర్పయామి—తర్పయామి.
అస్మత్ పితామహం వాసిష్ఠగోత్రం దేవరాజేంద్రవర్మాణం
రుద్రరూపం స్వధానమః తర్పయామి—తర్పయామి.
అస్మత్ ప్రపితామహం వాసిష్ఠగోత్రంవిజయరాజేంద్రవర్మాణం
ఆదిత్యరూపం స్వధానమః తర్పయామి-తర్పయామి.

తల్లీ! పూర్ణిమనాడే నీవు మరణించితివి. ఈనాటికి పూర్ణిమయే. తల్లిగారు గూడ పూర్ణిమనాడే స్వర్గమున కేగినారు. పూర్ణిమకు మాకును సంబంధమాయెను! తల్లీ! ఇక నీవు సంతుష్టినొందితివా? ఉత్తరక్షణమున నేను జీవించినను నాకు బాధలేదు.

(నేపథ్యమున) హా! హా! సర్వభూపాలకులును మంత్రులును నేడు పాతాళకూపములోబడి మునిగిపోయినారు.

దేవ—అయినదా ? ఇక చెప్పవలసిన పనిలేదు. కాలభైరవ! ఇదిగో పెండ్లిబాకు. ఇదిగో చావు. (పొడుచుకొని క్రిందపడును.)

భైరవన్న—(ప్రవేశించి) ఈ క్షత్రియులను మాయోపాయమున చంపుటచే వీరి పాపములు జన్మాంతరమునందుకూడ నాకంటనున్న శ్రీకంఠదాసుని విడిపించి పిల్లలను సంరక్షించువానిగా నియమింపవలయునని యుక్తము చెప్పి దేవరాజాజ్ఞ యిచ్చినది. గంగుచే దేవరాజు సెలవుదీసికొనిపోవలయును. (అటుచూచి) హా—హా! ఇదియేమి దేవరాజే? దేవరాజా! అయ్యయ్యో ప్రాణములు విడిచితివా. (అతనికి ప్రదక్షిణము సాష్టాంగనమస్కార మొనరించును) ఆహా! పాత్రములన్నియు జచ్చిన యీవిరుద్ధములో నిపుడు మాత్రమేల మిగిలితినో, నాకు జావులేదు. కావున నేను మిగిలియుంటి

గీ. ధరణి యీతిబాధలు లేక । తనరుగాక
ప్రజలయన్యోన్యవైరముల్ । పాయుగాక
కవిత రాజపోషణమున । బ్రోవుగాక
నీతిపాలనమున రాజు । నెగడుగాక.

అనెడు భరతవాక్యముతో తెర పడుచున్నది.

సప్తమాంకము—సర్వము సంపూర్ణము.